
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
40 పైసలు
20-3-70

చూడండి, మీకే తెలుస్తుంది...

సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్!





ఫలితములను చూడండి. బట్టలను ఆఖరు సారి జాడించునప్పుడు కొంచెము టినోపాల్ వేయండి. అప్పుడు చూడండి. బట్టలు ఎంత తెల్లగా, కళ్ళు మిరుమిట్లుగొలిపేలా ఉన్నాయో! టినోపాల్ ఎంత తెల్లగా చేస్తుంది! మీ చొక్కాలు, చీరలు, దుప్పట్లు, తువ్వాళ్లు మొదలైనవి మెరుస్తూ ఉంటాయి!

దానికయే ఖర్చు? బట్టకు ఒక పైసా కూడ కాదు! టినోపాల్‌ను కొనండి. రెగ్యులర్ ప్యాక్, మితవ్యయ ప్యాక్ మరియు బాల్చీకి సరిపోయే పొట్లము—మూడు ప్యాకింగులలో లభిస్తోంది.

® టినోపాల్ జె.ఆర్. గైగి ఎస్.ఎ. బాల్
స్విట్జర్లెండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

సుహృద్ గైగి లిమిటెడ్, పి.ఒ. బాక్స్ 11050, బొంబాయి 20 బి.ఆర్.


Shilpi SGT-1A/69 Tel




వేయి
గులాబుల
సారం...
NEW KING-SIZE
No.1
BEAUTY SOAP
బంది గోద్రెజ్
నం.1లో
చేయబడింది
గోద్రెజ్ నం.1 యొక్క మృదు మధురమైన గులాబీ పరిమళం, స్నానంచేసిన తరువాత, చాలా సేపు మీ వెనువెంట తారాడుతూ ఉంటుంది. మీగడ వంటిదాని పుష్కలమైన నురుగు మీచర్మాన్ని లాలిస్తుంది; దానిని అధిక సౌందర్యవంతం చేస్తుంది.
గోద్రెజ్ నం. 1 విస్తారమైన మన్నిక గల సౌందర్యపు సబ్బు.

CIBA Cosmetics

బినాకా షార్ట్ హెడ్




మరీ చిన్న కొసలతో



శుభ్రపరుస్తుంది
...మరే విధంగానూ
దొరబడలేని
పగుళ్ళలోకి దొరబడి


చొచ్చుకుపోతుంది
...మరి ఏ టూత్ బ్రష్
చొచ్చుకుపోలేని మూలల్లోకి

బినాకా షార్ట్ హెడ్ కొనలు గుండ్రంగా ఉంటాయి
చిగుళ్ళను ఏమాత్రం గాయపరచవు



బినాకా టూత్‌బ్రష్ వట్టి టూత్‌బ్రష్ మాత్రమే కాదు, అంతకన్న కొంత అధికం.

Binaca®



Which other medium fulfils so many needs and requirements of millions like him at so little cost?

The first place to look for a job is in the columns of a Newspaper. Even if he is saving on other purchases, his daily paper for him is a must.

Men and women of the 26-35 age group today form the largest body of newspaper readers in this country*. And 68% of men, 67% of women who are undermatriculates form the highest reading group*.

In their 'growth' years—with rising incomes, whilst raising families—young men and women are busy building a better life for themselves. The goods and services they read about in the Newspapers and Magazines form the substratum of that brighter future. They read their paper—situations vacant columns, cars and homes-for-sale ads—and they hope and plan.

There is a newspaper or magazine to reach every reader in his language at the lowest cost per thousand.

*(A.S P. Readership Survey.)

Address through the Press —it costs far less

IENS

Inserted in the interest of providing information for better advertising value by

THE INDIAN & EASTERN NEWSPAPER SOCIETY

everest/758a/IENS

ఉత్తరాలు

కథలు

"తుఫాన్" (పెద్దిభొట్ల సుబ్బరామయ్య రచన) చదివిన తరువాత పత్రికలకు ఎప్పుడూ ఏమీ వ్రాయటం అలవాటు లేని నాకు ఈ లేఖ వ్రాయాలనిపించింది. గత సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్‌లో జరిగిన హృదయ విదారక సంఘటనలను రచయిత కళ్ళకు కట్టినట్లు చిత్రించారు. వాస్తవానికంటే కొంచెము తక్కువ మోతాదులోనే వ్రాశారంటే అతిశయోక్తి కాదేమో! రచయితకు ధన్యవాదాలు. కథ చివర రచయిత వేసిన ప్రశ్నలకు, జవాబివ్వవలసిన బాధ్యత సంపూర్ణంగా ఆ చర్యలకు, పాల్పడ్డ వ్యక్తులదే. కనీసం ఈ కథ చదివిన తరువాతనైనా అలాటి సంఘటనలకు బాధ్యులైన వారు (కొంతమందైనా) తమ అజ్ఞానానికి పశ్చాత్తాప పడతారని ఆశిస్తాను. ఆడమగ విచక్షణ లేకుండ సోదర మానవుల ప్రాణాలతో చెరలాటలాడిన వారిని ఆ భగవంతుడు కూడ క్షమించ వేడుకుంటాము.

యం. శ్రీమన్నారాయణ, (అద్దంకి)

* * *

(6—3—70) సంచికలో ప్రచురితమైన శ్రీ ఫణిగారి "జ్ఞానోదయము" చాలా బాగుంది. కథ చదివిన తరువాత స్వామిని అభినందించక తప్పదు. మనుషులు—మమతలు సీరియల్ అప్పుడే అయిపోయిందా అని అనిపించింది. "అపరాజిత" ఆదిలోనే నన్ను ఆకర్షించింది. ఏది ఏమైనా "మ్యాడ్‌లీ లేఖ" వారం వారం చాలా బాగుంటుంది. శ్రీకృష్ణగారిని మరువ లేకున్నాను.

మరబాటి రామకిషన్ (వరంగల్)

* * *

మీరు ది 20—2—70 పత్రికలో ప్రచురించిన బి. వి. రమణమూర్తి గారు వ్రాసిన "పాపం సుబ్బులు" కథ చాలా బాగుంది. కథ చదివినంత సేపు సంతోష డోలికలో మునిగితేలామని చెప్తే అంటే అతిశయోక్తి కాదు.

లొళ్ళ వీరభద్రరావు (భగేశ్వరం)

* * *

మీ పత్రిక ద్వారా ప్రచురించిన "బ్రెయిన్ డ్రెయిన్" అను "అమెరికా మజిలీ కథలు" యొక్క నాలుగు భాగాలను చదివాను. ఇంత చక్కగా నిజాలను ధైర్యంగాను, అతిశయోక్తులు లేకుండా (కాని శ్రీ శర్మగారు మొదట ఉపోద్ఘాతంలో వ్రాసినట్లుగా కాకుండా) వ్రాసినందుకు శ్రీ శర్మగారికి ప్రచురించినందుకు మీకు మా మిత్రబృందం తరపున చాలా చాలా అభినందనలు.

వ్రాతకి అనుగుణంగా "బొమ్మలు" వేసిన జయదేవ్ గారికి కూడా మా అభినందనలు.

ఇకపోతే ప్రొ. చ[illegible]ర్, ప్రొ. మేఘనాథ్‌ల మాత్రం ఎంతమాత్రం అతిశయోక్తి గాదు. అటువంటి వారు ప్రతి విశ్వవిద్యాలయంలోను, ప్రతి పరిశోధనా సంస్థలలోను పెద్దలుగా చెలామణి అవుతున్న విషయం పోకపడితమే (కనీసం వారి క్రింద పని చేస్తున్న వారికైనా.)

ఈ ఉత్తరాన్ని ప్రచురించినా, లేకున్నా శ్రీ శర్మగారి గురించి మాత్రం ఒకటో, రెండో వాక్యాలను మాత్రం "ఉత్తరాల శీర్షిక" పేజీలోనే మాకోసం (మాలాంటి వాళ్ళ కోసం) ప్రచురించ ప్రార్థన.

మా పేర్లు విడివిడిగా వ్రాయలేని అసహాయులమైన, నిజాన్ని వ్రాసిన మెచ్చుకొనే,

పరిశోధకుల సంఘం (హైదరాబాదు)

* * *

"27—2—70 ఆంధ్ర సచిత్రవారపత్రిక చదివాను. 'బ్రెయిన్ డ్రెయిన్' అనబడు అమెరికా మజిలీ కథ'లలో శ్రీ కె. వి. యస్. శర్మగారు ఆంగ్ల పదాలని ఇంకా తక్కువగా వాడి ఇంటే చలా బాగుండేది. 'మనుషులూ మమతలూ' మరియు 'మేఘమాల' సీరియల్ నవలలు నన్నెంతో ఆకర్షిస్తున్నాయి. రచయిత లందరూ (రచయిత్రులు గూడా) తమ రచనలలో 'ఆంగ్ల' పదాల వాడకం తగ్గిస్తే, పాఠకులు సంతోషిస్తారని ఒక పాఠకుడిగా నేను భావిస్తున్నాను."

వెంగర్వం చంద్రశేఖర్‌రావు (బరోడా)

* * *

మీ పత్రిక తెలుగువారి జీవితాలను ప్రతిబింబించే చక్కని కథలు ప్రచురిస్తూ యున్నందుకు చాల సంతోషము. "పాపం సుబ్బులు" అనే కథ అమాయకుల, సుకుమార వ్యక్తుల మనోభావాలను ప్రస్ఫుటం చేసింది. రచయిత శ్రీ రమణమూర్తి గారికి మా అభినందనలు.

ఎం. సుశీల, టి. ఎ. ఎన్. ఆర్. కుమారి, (కర్నూలు)

* * *

నాకు ఈవారం (6—3—70) సంచికలో ప్రచురించిన యామిని గారి "చివరి అంచున", కథ బాగుంది. క్రొత్త సీరియల్ "అపరాజిత" మొదటి భాగంలోని భాష, శైలి, రచనా విధానం చాలా బాగున్నాయి. రంగుల రాట్నంలో "మానసపోరు పుష్పాలు" ప్రచురించిన మీకు నా ధన్యవాదాలు.

యస్. జి. కె. మూర్తి (మచిలీపట్నం)

సీరియల్

6—3—70 సంచికలో ప్రచురించిన "చివరి అంచున" అన్న కథ చాల బాగుంది. "మనుషులు—మమతలు" అన్న సీరియల్ ఈ వారంలో ముగిసి పోవడం చాల బాధను కలిగించింది. అయితే, ఆ లోటును "అపరాజిత" పూర్తి చేసింది.

మురబాటి నారాయణరావు (పెద్దపల్లి)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 20—3—'70

శ్రీసాధారణనామ సం॥ చైత్ర శుద్ధ॥ చతుర్దశి

సంపుటము : 63 సంచిక : 27

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
'సంపూర్ణ రామాయణం'లో శారద


ఇంటిజమాఖర్చుల బడ్జెట్
నెలజీతంపై జీవిస్తూ పన్నుకట్టే పౌరుడు
ధరల పెరుగుదల
నాగతి నీకు పట్టకుండా చూసుకో
నంబూద్రిపాద్
జ్యోతిబసు
దౌర్జన్యానికి తావులేదు
దేశీయాంగ మంత్రి
పటేల్
బెంగాలులో అల్లర్లు. హతవిధీ!
దేశీయాంగమంత్రి చవాన్
అప్పుడు
ఇప్పుడు
కేంద్ర మంత్రి వర్గంలో రెండవ స్థానం
అనేకమంది పోటీదారులు

మధ్య తరగతిపై దెబ్బ తీసిన మేడమ్ గాంధీ బడ్జెట్

మేడమ్ గాంధిగారి మొదటి బడ్జెట్ మధ్య తరగతి ప్రజానీకంపై గట్టి దెబ్బ తీసింది. అసలు మధ్య తరగతికి నిర్వచనం యింతవరకూ ఎవ్వరూ చెప్పలేదు. మధ్యతరగతి అన్నది దాదాపు ప్రతి దేశంలోనూ ఉంటుంది. ఇది ఒక అనిశ్చితమైన వర్గం. తక్కువలో తక్కువవర్గం కూడా ఈమధ్య తరగతిలో చేరడానికి సర్వీరామంగా తంటాలు పడుతున్నది.

ఇండియాలో ముఖ్యంగా ఢిల్లీలో క్రిందివర్గం వారు యిప్పుడిప్పుడే పైకి రావడం ప్రారంభించారు. వారి పిల్లలు స్కూళ్ళకి వెళ్తున్నారు. తక్కువలో తక్కువ వర్గంవారు కూడా కాఫీ, టీలు తాగటం ప్రారంభించారు. అప్పుడప్పుడు వారి పిల్లలు ఐస్క్రీమ్‌లు, చాకలెట్లు కూడా కొనుక్కుంటున్నారు. వారికన్నా ఇంకాస్త మెరుగ్గా వున్నవారు డబ్బాలలో లభించే పళ్ళరసాలు, కాయగూరలు కొంగలుగుతున్నారు.

ప్రధానమంత్రి తన 'స్టీమ్ రోలర్' ద్వారా వారిని అణచి వేశారు.

మానేయడమా? తగ్గించుకోడమా?

కలిగినవారికీ లేనివారికీ మధ్యగల దూరాన్ని అధిగమించడానికి సోషలిజం ప్రయత్నిస్తుంది. ఇదివరకటికంటె కాస్త పెరిగినా ఫరవాలేదనుకున్నవారే టీ, కాఫీలు తాగటం కొనసాగిస్తారు. కానీ అటూయిటూ కానివారు వాటిని తగ్గించుకోడమో లేక పూర్తిగా మానివేయడమో చేయాల్సి ఉంటుంది. లేనివాళ్ల పిల్లలు చాక్లెట్లు లేకుండా గడపాల్సి ఉంటుంది. ఇంకో విధంగా చెప్పాలంటే కలవాళ్ళకి లేనివాళ్ళకి మధ్యగల అంతరం వాస్తవ దృష్టితో చూస్తే యింకా విశాలం అవుతుంది.

పశ్చిమ బెంగాల్ పరిస్థితి

రాష్ట్ర ప్రభుత్వాలని ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లో శ్రీ గుప్తా మంత్రివర్గాన్ని కూలద్రోయడంలో తమకు ఎలాంటి ప్రమేయం లేదని, కేవలం ఆ రాష్ట్రంలోని పరిస్థితులని అవగాహన చేసుకోడానికే తాము ఉత్తరప్రదేశ్ పర్యటించామని ఒక సందర్భంలో మాట్లాడుతూ శ్రీమతి గాంధి అన్నారు. అలాగే ఆమె రాజస్థాన్ కూడా పర్యటించి ఉండాలి. అక్కడ గంగానగర్‌లో కిసాన్ ఆందోళన మొన్న సోమవారంనాడే విరమించడం జరిగింది. ప్రస్తుతం పశ్చిమ బెంగాలులోని పరిస్థితి తమకి ఎంతో ఆందోళనకరంగా ఉందని ఆమెగారి దేశీయాంగమంత్రి యిప్పుడు ఒప్పుకున్నారు. కానీ ప్రధాని అలాంటి ఆందోళనేమీ ప్రదర్శించడం లేదు.

గ్రామాల్లో విప్లవం

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్, ఆయన బి. కె. డి. బృందం త్వరలో ప్రధాని కాంగ్రెస్ ద్వారా బలాన్ని పుంజుకుంటారు. పండిత కమలాపతి త్రిపాఠీతోసహా మరికొంతమందికి మంచి పదవులు లభిస్తాయి. శ్రీ చరణ్ సింగ్ కష్టసాధ్యమైన వ్యక్తి. కానీ ఆయన పాత, కొత్త అనుయాయులంతా మరింత కష్టసాధ్యమైన వ్యక్తులు. గ్రామాలలో విప్లవాన్ని తీసుకురావడానికి యిప్పుడాయన కొత్త సీలింగ్ నొకదానిని ప్రకటించారు. 40 ఎకరాలని 30 ఎకరాలకి తగ్గించారు. మేడమ్ గాంధిగారి లెఫ్టినెంట్ పండిత త్రిపాఠీ సూచన వల్లనేమో ఆయన తమ నిర్ణయాన్ని 24 గంటలలోగా మార్చుకోవాల్సివచ్చింది.


భూమిపై తీసుకున్న ఆ నిర్ణయం కేవలం ఒక విధానానికి సంబంధించినదేనని అది ఫిబ్రవరి 24న ప్రకటించడం జరుగుతుందని శ్రీ చరణ్ సింగ్ అన్నారు. బిల్లు తయారైన తర్వాత రెండు పార్టీలసభ్యులూ ఉన్నటువంటి సంఘంముందుదాన్ని పెట్టాల్సి ఉంటుంది. అందులో కాంగ్రెస్ పార్టీకి నాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠీ.

అనంతరం రెండు పార్టీలు కలిసిన సంయుక్త

డాక్టర్ శలహ

ఊహాగానం వద్దు - పరిశోధన కావాలి!

ఒక వ్యక్తి మూత్రంలో ఆల్బుమిన్ ఉందని డాక్టరు తెలుసుకుంటాడు. కాని, ఆ వ్యక్తికి మూత్రపిండాల రోగం



ఉండి తీరాలని లేదు. ఇతర పరిశోధనలు లేక పరీక్షలు జరిపి కారణాలు తెలుసుకోవాలి. చాలా సేపు నుంచుని ఉండేవారి రక్తంలో, ఆల్బుమిన్ రావచ్చు.

ఎందుకంటే మూత్రపిండం కొంచెం వాలినట్లయి అందులోని రక్తనాళాలలో పీడన ఎక్కువ కావచ్చు. ఎక్కువ ఆల్బుమిన్ ఏర్పడవచ్చు.

బాగా వ్యాయామం చేసిన వారి మూత్రంలో కూడా ఆల్బుమిన్ అధికం అవుతుంది. ఇంకా చెప్పాలంటే, చన్నీటిలో ఈత, ఎక్కువ మాంసకృత్తులు తినటం, రక్తం తగ్గటం, జ్వరం, గర్భధారణ — ఇవన్నీ ఆల్బుమిన్‌ని అధికం చెయ్యవచ్చు. కారణం తెలిస్తే భయం తగ్గుతుంది!

(కపీరయితు)

సమావేశంలో దాన్ని చర్చకి తీసుకువస్తారు. సభ్యులు తమ సూచనలని, విమర్శలని చేయవచ్చు. ఆ సమావేశంలో ఆమోదించిన తర్వాతనే, బహుశ జూలైలో, దానిని విధాన సభలో ప్రవేశపెట్టడానికి వీలవుతుంది.

3.125 ఎకరాలవరకూ భూమి శిస్తుని రద్దు చేయాలన్న సూచనకి మంచి ఆదరణ లభించింది. కానీ 12.5 ఎకరాలవరకూ ఉన్న భూకామందులకి ఆ మేరకి మినహాయింపు యివ్వాలన్నది వామపక్షం వారి తీవ్ర విమర్శకి గురయింది. దాన్ని ధనవంతులైన భూకామందులకి యిచ్చే మినహాయింపుగా అభివర్ణించారు. ఈ భూమి శిస్తు రద్దు చర్చల్లో లాభనష్టాల విషయం ఎలా ఉన్నా రెవెన్యూమంత్రి శ్రీ శ్రీహరి మిశ్రాగానీ, ఆ శాఖ కార్యదర్శికానీ యింతవరకూ ఆర్థిక సంబంధమైన వివరాలు తయారు చేయలేదని తెలుస్తోంది.

ఇది ఒత్తిడిని తీసుకువచ్చే ముఠాలు బలహీనమైన, అస్థిరమైన ప్రభుత్వాలకి ఎలాంటి సహాయాన్ని అందించగలవో సూచిస్తుంది.

మధ్యతరగతికి హాని

కేంద్రం విషయంలో కూడా యిది వాస్తవంగానే కనిపిస్తుంది. రైల్వేమంత్రి శ్రీ నందా రైల్వే బడ్జెట్ 'తమ బడ్జెట్ కాదని వారి పార్టీకి చెప్పారు. ఆ బడ్జెట్‌లో మార్పులు తీసుకురావాలన్న సూచనలు ఏమీ రాలేదంటే కారణం కాంగ్రెస్ ప్రతిపక్షం కాదు. ముఖ్యంగా కమ్యూనిస్టులే. సాధారణ బడ్జెట్‌పై కమ్యూనిస్టులు యింతవరకు ఎలాంటి వ్యాఖ్యానం చేయలేదు. కారణం ఆ బడ్జెట్ మధ్యతరగతివారికి హానికరంగా ఉండటమే. దేశంలో స్థిరత్వాన్ని నెలకొల్పే శక్తి మధ్య తరగతే కాబట్టి అది వారికి సంతోషాన్ని కలిగించింది. కమ్యూనిస్టులు బహిరంగంగా మేడమ్ గాంధీగారిని బలపరుస్తున్నారు. కారణం ఏమంటే వారు ఇండియాలో వర్గ యుద్ధాన్ని పురికొల్పుతున్నారు. ఆమె కూడా అదే పని చేస్తున్నది. ప్రధాని రష్యా వైపుకి బాగా మొగ్గటం వారికి ఆనందదాయకంగా ఉంది.

సాంస్కృతిక కేంద్రాలు

తిరువనంతపురంలో సాంస్కృతిక కేంద్రం లాంటిది నెలకొల్పడానికి రష్యా చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి. ప్రభుత్వం అనుమతితో కమ్యూనిస్టేతర ప్రభుత్వాలు ముఖ్యంగా అమెరికా నడుపుతున్న సాంస్కృతికకేంద్రాలన్నిటినీ మూసివేయాల్సిందిగా మేడమ్ గాంధీ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. అనుకున్నట్లుగానే న్యూఢిల్లీనించి వెలువడే పేట్రియాట్ పత్రిక ఈ నిర్ణయానికి హర్షాన్ని వెలిబుచ్చింది. అమెరికా సాంస్కృతిక కేంద్రాలు అమెరికా రహస్య పోలీసు శాఖ సి. ఐ. ఎ. చే నడపబడుతున్నాయని ఆ పత్రిక అభిప్రాయం. అయితే రష్యావారి సాంస్కృతికకేంద్రాలు రష్యా రహస్య పోలీసు నడుపుతున్నదా

ఒకానొక కేంద్రమంత్రి రష్యాహిం ఎలహులు, లేక 'డిక్టేషన్‌'ని తు.చ. తప్పకుండా అంగీకరించిలేదని మేడమ్ గాంధీగారు తమ విచారాన్ని ప్రదర్శించారు.

వాగన్‌ల వ్యాపారం


ఎంతగానో చెప్పుకున్న రష్యాతో వాగన్‌ల వ్యాపారం యింకా సాగుతూనే ఉంది. కారణం రష్యా వారు తమ ధర ప్రకారం వాగన్లని అమ్మమంటున్నారు. అంతేకాక వారి ప్రమాణాలమేరకి రష్యన్ డిజైన్ ననుసరించి ఉండాలని అంటున్నారు. ఇది సాధ్యపడాలంటే ప్రత్యేకరకమైన ఉక్కుని, ప్రత్యేక యంత్రాలని ఇండియా రష్యానుంచి దిగుమతి చేసుకోవాలి. రష్యావారి చెల్లింపుకి అనుకూలంగా ఇండియా దిగుమతులని చేసుకోవాల్సి ఉంటుంది. రష్యా విమానాల వ్యాపారం కుదరని ఈ సందర్భంలో యింకేదైనా దిగుమతి చేసుకోవాల్సిన ఒత్తిడి ఏర్పడవచ్చు.


బొకారో మొదటి దశతోపాటు రెండవదశకి కారణం రష్యావత్తిడి. నాలుగవ ప్రణాళికలో ఎక్కువ ఉక్కు ఫ్యాక్టరీల స్థాపనకి కారణం కూడా రష్యా వత్తిడే. ఇండియా రష్యాకి ఉపగ్రహంగా రూపొందటానికి ఈ విధానం దారితీస్తుంది. మేడమ్ గాంధీ తాము అధికారంలో సురక్షితంగా ఉన్నంతవరకూ యిలాంటివేమీ పట్టించుకోరు.

ఇక బడ్జెట్ సంగతి చూస్తే ధనికవర్గంవారి జోలికి పోలేదామె. అందరు పెట్టుబడిదారులూ సంతోషంగా ఉన్నారు. షేరుమార్కెటు జోరుగా ఉంది. అందరూ ఆనందంగా ఉన్నారు.

ఇదంతా మేడమ్ గాంధీ ఎన్నికల తంత్రం అన్న అభిప్రాయం ఒకటి ఇక్కడఉంది. పెట్టుబడిదారులందరూ అధిక లాభాలని పొందిన అనంతరం ఆమెను అధికారంలోకి తిరిగి తీసుకురావడానికి ఇందిరా కాంగ్రెసుకి విరాళాలు యివ్వమని వారిని అడగ

(10వ పేజీ చూడండి)





రాజు భుజంమీది బేతాళుడు మళ్లీ ఇలా అన్నాడు: 'రాజా, ఎంత ఓపికయ్యా నీకు. ఎంతగా పనిచేస్తున్నావు? ఒకకథ చెబుతాను విను.'

పూర్వం ఉజ్జయినిని ధర్మధ్వజుడనే రాజు పాలించేవాడు. ఆయనకు ముగ్గురు భార్యలుండేవారు. వారు ముగ్గురూ కాంతితో వెలిగిపోయేవారు. వారిలో ఒకామె పేరు ఇందులేఖ, రెండవరాణి పేరు తారావళి. మూడవ రాణి మృగాంకవతి. అందరూ సత్కుల ప్రసూతలు, సుకోలలు, ఎత్తయిన పాలిండ్లతో మరింత అందంగా వున్నారు.

ఒకమారు రాజు వసంత ఋతువులో తన రాణులతోపాటు క్రీడోద్యానంలో విహరించాడు. వసంతుని ప్రభావంతో మామిళ్లు, చెంపకాలూ కేసరాలు విరగబూచాయి. వావిలిపొదలు తెల్లని పూవులతో అట్టహాసం చేస్తూండగా, కేసరాలనే కేసరులు (సింహాలు) పూవుమొగ్గలనే గోళ్లతో మానినుల మదమాతంగాలను చీల్చివేస్తుండగా, రాత్రిదేవి నల్లని కేశపాశంతో స్పర్శించే తుమ్మెదపిండ్లు దిక్కులకు కాలాగరువు పూత పూస్తున్నట్టు తిరుగుతుండగా, కోకిలలు 'ఈ వసంతం అనంతం. ఇష్టం వచ్చినట్టు స్త్రీలను అనుభవించండి, ఎర్రని మద్యం సేవించండి.' అంటున్నట్టు పలికాయి. వనమంతా మలయ మారుతం తాకిడికి వంపులు సొంపులు పోతూ తరంగిత మయింది. మామిడి పూత పుప్పొడికి వనమంతా విచిత్రవర్ణం పొందింది. ఇలాటి వసంత సమయంలో రాజు తన ప్రియులతో, వసంతోత్సవానికి అందం చేకూరుస్తూ విహరించాడు. ఆ సమయంలో ఇందులేఖ విలాసంగా వినోదంగా ఎటు చూస్తే, అటు కలువరేకులు పరచినట్టయి, ఉద్యానవనం నందనవన శోభను పొందింది.

ఇందులేఖ ఇలా విహరిస్తుండగా, చెవి నుంచి కర్ణోత్పలం జారి తొడమీద పడింది. తొడ విరిగింది. రాజు ఆమెను వెంటనే ఎలాగో దాపీజనంతో అంతఃపురం చేర్చాడు: ఆమెను - స్ఫటిక మంచంపై పడుకో బెట్టారు. ఆమె మూర్ఛ పోయింది.

చీకటి పడింది. చీకటి అనే నెమలిపురి విసనకర్రతో ఆర్పివేసినట్టు జగత్ప్రదీపమయిన గ్రహపతి అస్తమించాడు. కమలాలు ముకుళిస్తుండగా, వాటిలో చిక్కుకున్న తుమ్మెదల ఝుంకారాలు, హరిణనేత్రలకు రాత్రి సీత్కారాలు నేర్పుతున్నట్టు అనిపించింది.

ఇంతలో 'ఆకాశమనే సరోవరంలో తేలాడే హంసలాగ చంద్రుడు ఉదయించాడు. రజని అనే రాకుమారి చేతి బంతిలాగ చంద్రుడు పైకి ఎగిరాడు. కాంతాస్మితామృతం కోసం అంగలార్చేవాడిలాగ, యామిని కామిని' ముత్యాల దండలవంటి కరాలతో (కిరణాలతో, చేతులతో) ఆకాశమంతా తడుముతూ పైకి తొంగిచూస్తున్నట్టుగా శశి పైకి వచ్చాడు. అప్పుడు విలాసానికి ఉత్సవమయినట్టు, మదలక్ష్మికి విభ్రమమయినట్టు, మన్మథునికి జీవితమయిన శశి ఆ మధుమాసానికి అందం చేకూ

ర్పడు. ఇంద్రుని ఏనుగయిన ఐరావతం దీర్ఘదంతాల బిరుదుతో స్పర్థించే చంద్రుని కాంతి ఖండాలతో క్షితిమండలం అలంకృత మయింది—ఎక్కడ చూసినా ఐరావతం దంతాలు ముక్కలు ముక్కలుగా కోసి పడవేశారా అన్నట్టుంది.

కర్పూరం వంటి దేహకాంతిగల ఆ ధర్మ ధ్వజుడు ఆ మధు సమయంలో విరాళికి ఆగలేక తారావళితోపాటు సౌధోపరితలం మీద అలసి సొలసి రెండవ చంద్రునిలాగ నిద్రించాడు. మధుమత్త అయిన తారా వళి అలసిపోయింది. చెమట బిందు వులతో నొసటి తిలకం చెదిరిపోయింది. ఆమెకు నిద్రపట్టింది.

తారావళి చల్లగా వుండాలని గుడ్డలు వదలి, వెన్నెలలో పడుకుంది. చంద్ర కిరణాలు ఆమె దేహంమీద పడి, బొబ్బలు లేచాయి. ఆమె ఆ బొబ్బలకు సెగ కాలు వేసినట్టు, నిప్పు మంటలు అంటు కున్నట్టు దిగ్గున లేచింది. రాజు ఆమెను ఊరడించి, బొబ్బలు తగ్గడానికి అర టాకు పక్కపై శయనింప జేశాడు.

ధర్మధ్వజునికి మూడవరాణి మృగాంక వతిపై మనసుపోయింది. ఆమెను పిలి పించాడు. విభ్రమ విలాసాలకు కాణాచి అయిన మృగాంకవతి మేఖల, అందెలు రవళిస్తుండగా, రాజున్న సౌధానికి బయలు దేరింది. ఆమెకు ఆ నిశ్శబ్ద జనసంచార మయిన రాత్రి ఎక్కడినుంచో వడ్లు దంచిన రోకళ్ల శబ్దం వినిపించింది. వెంటనే ఆమెచేయి చిగురుటాకులు బొబ్బ లెక్కాయి. 'అయ్యో కమల పుష్కరిణి కమలాల తుమ్మెదలు కుట్టాయి. చచ్చాను' అంటూ ఆమె చేతులు విదిలిస్తూ హాహా కారాలతో వచ్చింది.

రాజు ఆమె చేతులకు చందనం పూయించి ఊరడించి పరుండ జేశాడు. ఇంతలో తెల్లవారింది. లేచి తన భవనానికి బయలుదేరారు.

బేతాళుడు ఈ కథ చెప్పి 'రాజా ఈ ముగ్గురిలో ఎవరు సుకుమార తమ?' అని ప్రశ్నించాడు.

రాజు మౌనభంగమనే ధ్యాసే లేకుండా ఇలా అన్నాడు:—'రోకలిపోట్ల ధ్వనికే చేతులు బొబ్బలెక్కిన రాణే అత్యంత సుకుమారి.'

బేతాళుడు రాజుమాటలు వినగానే, వెంటనే మాయమయ్యాడు. రాజు మళ్ళీ అతనిని చెట్టుమీదనుంచి దింపి, వడక సాగించాడు.

(ఇంకా ఉంది)

PDSAM1138TEA

తల్లి ప్రేమవలె చల్లనిదీ-
అంత శక్తి కలదీ
అనోలియమ్
కోల్డ్ రబ్



జలుబులను
దగ్గులను
నివారించే మరొక
అమోఘమైన శక్తి

అనోలియమ్ పెద్దవారికి కావలసినంత ఘాటుకలదీ.
చిన్న పిల్లలకి తగినంత మృదువైనదీ.
జలుబు, దగ్గు, రొంపభారం తగ్గాలంటే ముక్కూ,
గొంతుక, రొమ్ము వీటిమీదా, వీటి చుట్టూ కొంచెం
అనోలియమ్ మర్దనా చెయ్యండి. అనోలియమ్‌లోని
6 ఔషధాలు చప్పున, చల్లగా గుణం ఇస్తాయి.
అనోలియమ్ శక్తి ప్రగాఢమైనది.
వెల సరసమైనది.

ఇది
అమృతాంజన్ లిమిటెడ్ వారి
తయారింపే అని గుర్తుంచుకోండి.

లిట్ క్విజ్ నెం. 63 – 18 క్లూలు

1. జనులు తమ పూర్వులు పూర్వచరిత్ర సందర్భంలో జాతి సూచకంగా తెలిసినవారై మరియు అత్యంత హెచ్చుగా సంవేదన శీలురై యుందురు.

2. మానవ అస్తిత్వంయొక్క సంపూర్ణ నేత, సర్వదా ఒకటితో నొకటి పోరాడుచుండే స్వతంత్రతా మరియు అధికారం/బాధ్యత అనే ద్వంద్వ దారములతో నేయబడింది.

3. పరివర్తన/సంఘర్షణ అస్తిత్వ జీవం.

4. దుఃఖయుత సంవేదన దయ/మానవత యొక్క నికర చిహ్నమై యున్నది.

5. సభ్యత/రాష్ట్రం తన క్షమతను పూర్తిగా ఎప్పటికీ వ్యయ పరచదు లేక తన శక్తిని సమగ్ర రూపంలో ప్రాప్తి నొందదు.

6. సంయమ / ధైర్యపూరిత జీవనం వల్ల లభించే స్వాతంత్ర్యమే ఉత్తమ స్వాతంత్ర్యం.

7. వ్యక్తివలె సంస్కృతి/రివాజు ఇంచుమించు యోచన మరియు కర్మ యొక్క సంగత పద్ధతియై యున్నది.

8. ప్రతి రక్షణ / తిరస్కృతి ఒక క్రోధ ప్రేరక స్థితియై యున్నది.

9. గుణవత్తా / బుద్ధిమంతత వివితముయొక్క ముందు యోచించే విధానంవల్ల కాదు, కాని కర్మాచరణ బుద్ధిపూర్ణంగా జరిపే విధానం వల్లనే.

10. మనకు తెలిసియున్నట్లు జీవనంయొక్క అత్యుచ్చ అనుభవం / అభివ్యక్తి చైతన్య పూర్ణ జాగృతిని మరియు ఆత్మజ్ఞానమును సాధించినదే.

11. ఏదిన్ని కృప / సఫలత వల్ల నైనంత బాల శక్తివంతంగా హతమొనర్చదు. మరియు ఈ ఉదారహంతకి సాహిత్యక జగత్తునందు ఉన్నంత ఎక్కువగా మరే రంగమందును గోచరించదు.

12. ఆధునికత / సాధారణతయొక్క సంప్రదాయం ఇంతకు ముందెప్పుడూ ఇంత ఎక్కువగా విధించబడి ప్రాబల్యతగలిగి యుండలేదు. మరియు ప్రస్తుత కాలంలోవలె ఇంతకు ముందెన్నడూ దూషింప బడలేదు.

13. సంగఠిత సమాజంయొక్క అన్నిటికంటె ఎక్కువ ప్రకట విశేషత రాజనీతి/అధికారం అయివున్నది. కాని అది అన్నిటికంటె అస్పష్టమైనదికూడ.

14. సంపత్తి / సంపన్నత సభ్యతకు షరతు అయివున్నది.

15. అహో! పదం తరచుగా మన అంతరాత్మను పెచ్చరిల్లనీయక అణచివేయుదుము దాంతో పాటు మన యదార్థతా/బాధ్యతా బోధముమకూడ.

16. జీవనం జూదరియొక్క ఒక పాచిక మరియు వివేకం/మతం ఒక ధూమదివటి.

17. నిజంగా నిపుణబుద్ధి జరుపగలుగు వంత అధిక శక్తివంతంగా ఏదిన్ని తెలివిని / సహజబుద్ధిని నిర్మూలించజాలదు. అది తన యజమానుని, చాలా మంది ఇతరజనులను దీర్ఘవ్యాధి పాలుబడజేస్తుంది.

18. మనుష్యుడు నిర్మాణమునకు శిఖరం, అసమానం అద్వితీయ/ఇప్పటివరకు మరియు శాశ్వత కాలమున్ను.

No. 63 - 18 CLUES

(1) Peoples are typically conscious of, and overly sensitive about, their **Ancestry / History.**

(2) The entire fabric of human existence is woven of the double threads of freedom and **Authority / Responsibility**, which are for ever wrestling one against the other.

(3) **Change / Conflict** is the essence of existence.

(4) Sensitivity to suffering is the hallmark of **Charity / Humanity.**

(5) No **Civilisation / Nation** ever exhausts its capacity or realises its potential in entirety.

(6) The best freedom is the freedom which emerges from a life of **Control / Courage.**

(7) A **Culture / Custom,** like an individual, is a more or less consistent pattern of thought and action.

(8) **Defence / Defiance** is a provocative stance.

(9) **Excellence / Intelligence** is shown not by a prior process of thinking but by the way the act is done—intelligently.

(10) The highest **Experience Expression** of life as we know it is that which attains conscious awareness and self—realisation.

(11) Nothing kills so effectually as **Kindness / Success** and nowhere is this humane killer so much in evidence as in the literary world.

(12) The cult of **Modernity / Simplicity** has never before been so pronounced and dominant, and never before has it been abused as it is at the present time.

(13) Politics / **Power** is the most obvious characteristic of organized society but it is also the most ambiguous.

(14) Property / **Prosperity** is the condition of civilization.

(15) Too often, alas! we manage to stifle our conscience, and with it our sense of **Reality / Responsibility.**

(16) Life is a dicer's throw; and **Reason / Religion,** a smoky torch.

(17) Nothing can so efficiently exclude **Sanity / Sense** as a really able intellect; it can hypnotise both its owner and many others into lasting unhealth.

(18) Man is the summit of creation, **Unique / Until** now and for all eternity.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. ఒక్కొక్క క్లూ యందలి పదములు అక్షర వరుస క్రమములో వ్రాయబడినవి. క్లూలయందు మొదటి పదములు అక్షర వరుసక్రమములో నున్నవి. ఈ కొటేషనులు యే పుస్తకము నుండి తీసుకొన్నది అఫిషియల్ సొల్యూషన్‌తోపాటు లిట్‌క్విజ్ వీక్లీలో ప్రచురించబడును.

నెం. 60లో రు40000 గెలుపొందిరి

శ్రీ పి. కె. కుమరన్, ఓదుర్‌కార్టన్ హౌస్, ఠాకూర్‌పల్లి రోడ్, అగర్తాలా పోస్ట్ (త్రిపుర)

సర్వాధికారి లేఖ

(7వ పేజీ తరువాయి)

వచ్చు. అయితే దీని తర్వాతి బడ్జెట్ ఎలా ఉంటుందన్నది వేచి చూడాల్సిందే.

పేదవారికే ఎక్కువ నష్టం

దీనిని అభివృద్ధి నిరోధక బడ్జెట్ అనవచ్చు. ఎందుకంటే ఇన్వెస్టు పెట్టుబడికి అవకాశంలేదు. అంతేకాకుండా దీని ద్రవ్యోల్బణ నిరోధక బడ్జెట్ అని కూడా అనవచ్చు. మొట్ట మొదటిది ప్రధాని తలుపు పడకొట్టారు. రెండవది ప్రజల అప్పు, దాని ఇంకోవిధంగా లోటు ఆర్థిక విధానం అని చెప్పవచ్చు. లోటు ఆర్థిక విధానం పేదవారికి, ధనవంతులకి కూడా హాని కలిగిస్తుంది. ముఖ్యంగా ధనికులకంటె బీదవారేదానివల్ల ఎక్కువనష్టపోతారు.

బాంకుల జాతీయకరణ చెల్లదంటూ తీర్పు ఇచ్చిన సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తులని కమ్యూనిస్టులు, మేడమ్ గాంధి మంత్రివర్గం, వారి అనుయాయులు దుయ్యబట్టారు. ప్రధాని రాజ్యసభలో మాట్లాడుతూ తాము దానిపై ఎలాంటి వ్యాఖ్యానం చేయలేదన్నారు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయస్థానం ఇండియా ప్రజాస్వామానికి ఒక స్తంభంలాంటిదని కూడా అన్నారామె.

రాజ్యసభలోని ఒక చర్చలో సమాధానం చెప్తూ సుప్రీంకోర్టు తీర్పుని క్షుణ్ణంగా పరిశీలించనిదే ఏవిధమైన వ్యాఖ్యానం చేయకూడదన్న విషయాన్ని ఆమె నొక్కి చెప్పారు. ఆ తర్వాత ఆ విషయం ఆమె ఎత్తనేలేదు.

దానిదే సాక్ష్యం

అభివృద్ధిపథంలో ఎదురయ్యే చిక్కులని గురించి ఆమె చెప్పారు. ఇది దానికదే సాక్ష్యం అనదగ్గ వ్యాఖ్యానం. అభివృద్ధికోసం చేసినఎన్నో సంస్కరణలకి అడ్డంకులు ఎదురైనాయి. ఎన్నో భూసంస్కరణలు న్యాయస్థానాలకివెళ్లి పూర్తిగానో లేక పాక్షికంగానో చెల్లకుండాపోయినవి. అయితే ప్రభుత్వం శాసనాన్ని, రాజ్యాంగాన్ని పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకున్నది.

శ్రీ మొరార్జీ దేశాయి తమ లేఖలో ప్రధాని సుప్రీమ్‌కోర్టుపై చేసిన వ్యాఖ్యానాలని ఆమె అంగీకరించలేదని అన్నారు. అయితే సుప్రీమ్‌కోర్టు తీర్పుతర్వాత మార్పుకి ఆటంకాలు ఏర్పడునని అన్నారట. ఆ తీర్పుని ఆమె ఆటంకంగా భావిస్తే ఇక సుప్రీంకోర్టుకి యిచ్చిన విలువ ఏమిటి అన్నారు శ్రీ మొరార్జీ.

స్టేట్‌మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్‌కర్‌కియిచ్చిన నోటీసు విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని తాము సుప్రీమ్‌కోర్టు తీర్పుపై ఎలాంటవ్యాఖ్యానం చేయకుండా ఉండటమే కాకుండా తమ పార్టీలోని యితరులు కూడా ఆ విషయం గురించి మాట్లాడకుండా చూడాలని కూడా శ్రీ మొరార్జీ అన్నారు. 1967 తీర్పు నొకదానిని ఉదహరిస్తూ 'వ్యాపారంలో స్వాతంత్ర్యం అంటే రాజ్యాంగంలోని ఏర్పాటులనితమకి అనుకూలంగా మార్చుకొని దానికి స్వాతంత్ర్యం కాదని ఆయన అన్నారు.

నెం. 61 నందు రు. 30,000 ఒక్కరే గెల్చుకొనిరి!

శ్రీ వి. వెంకట నాగేశ్వర ప్రసాద్, S/o వి. పి. రామన్న, హెడ్ టీచర్,

చిన్నరంగాపురం పోస్టు, పులివెందల తాలూకా, కడప జిల్లా, ఏ. పి.

LITQUIZ NO. 63

Rs. 50,000

1ST PRIZE Rs. 30,000

UP TO 3 ERRORS Rs. 20,000

5TH COUPON FREE

లిట్ క్విజ్ నెం. 63 అధికార ఎంట్రీ ఫారము

బహుమతుల మొత్తం రు. 50.000. ఆఖరు ముగింపు తేదీ 25-3-70 బుధవారం

ADDRESS LITQUIZ No. 63, ALANKAR, BALARAM STREET, BOMBAY-7. (W B)

గమనిక 1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయండి. (2) ఒక కూపన్ మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టి వేయండి. (3) ఎంట్రీరుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండిపొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P. O. క్రాస్ చేయవద్దు. అది లిట్ క్విజ్ నెం. 63 బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

	Re. 1	1	Re. 1	2	Re. 1	3	Re. 1	4		FREE
1	ANCESTRY	HISTORY	ANCESTRY	HISTORY	ANCESTRY	HISTORY	ANCESTRY	HISTORY	ANCESTRY	HISTORY
2	AUTHORITY	RESPONSIBILITY	AUTHORITY	RESPONSIBILITY	AUTHORITY	RESPONSIBILITY	AUTHORITY	RESPONSIBILITY	AUTHORITY	RESPONSIBILITY
3	CHANGE	CONFLICT	CHANGE	CONFLICT	CHANGE	CONFLICT	CHANGE	CONFLICT	CHANGE	CONFLICT
4	CHARITY	HUMANITY	CHARITY	HUMANITY	CHARITY	HUMANITY	CHARITY	HUMANITY	CHARITY	HUMANITY
5	CIVILISATION	NATION	CIVILISATION	NATION	CIVILISATION	NATION	CIVILISATION	NATION	CIVILISATION	NATION
6	CONTROL	COURAGE	CONTROL	COURAGE	CONTROL	COURAGE	CONTROL	COURAGE	CONTROL	COURAGE
7	CULTURE	CUSTOM	CULTURE	CUSTOM	CULTURE	CUSTOM	CULTURE	CUSTOM	CULTURE	CUSTOM
8	DEFENCE	DEFIANCE	DEFENCE	DEFIANCE	DEFENCE	DEFIANCE	DEFENCE	DEFIANCE	DEFENCE	DEFIANCE
9	EXCELLENCE	INTELLIGENCE	EXCELLENCE	INTELLIGENCE	EXCELLENCE	INTELLIGENCE	EXCELLENCE	INTELLIGENCE	EXCELLENCE	INTELLIGENCE
10	EXPERIENCE	EXPRESSION	EXPERIENCE	EXPRESSION	EXPERIENCE	EXPRESSION	EXPERIENCE	EXPRESSION	EXPERIENCE	EXPRESSION
11	KINDNESS	SUCCESS	KINDNESS	SUCCESS	KINDNESS	SUCCESS	KINDNESS	SUCCESS	KINDNESS	SUCCESS
12	MODERNITY	SIMPLICITY	MODERNITY	SIMPLICITY	MODERNITY	SIMPLICITY	MODERNITY	SIMPLICITY	MODERNITY	SIMPLICITY
13	POLITICS	POWER	POLITICS	POWER	POLITICS	POWER	POLITICS	POWER	POLITICS	POWER
14	PROPERTY	PROSPERITY	PROPERTY	PROSPERITY	PROPERTY	PROSPERITY	PROPERTY	PROSPERITY	PROPERTY	PROSPERITY
15	REALITY	RESPONSIBILITY	REALITY	RESPONSIBILITY	REALITY	RESPONSIBILITY	REALITY	RESPONSIBILITY	REALITY	RESPONSIBILITY
16	REASON	RELIGION	REASON	RELIGION	REASON	RELIGION	REASON	RELIGION	REASON	RELIGION
17	SANITY	SENSE	SANITY	SENSE	SANITY	SENSE	SANITY	SENSE	SANITY	SENSE
18	UNIQUE	UNTIL	UNIQUE	UNTIL	UNIQUE	UNTIL	UNIQUE	UNTIL	UNIQUE	UNTIL

ఈ క్విజ్ ప్రవేశమునకుచెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాము. మరియు కాంపిటీషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాము. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/— ఈ పూర్తి ఎంట్రీఫారము (5 కూపనులకు) ఫీజు రు 4/—M. O. రసీదు/I.P.O./లిట్ క్విజ్ క్యాష్ రశీదు/ప్రైజ్ కార్డు జతపరుస్తున్నాము. వాటి నెం...........

63 (ASVP)

CAPITAL LETTERS

NAME..

....

ADDRESS ....

....

....

POST......................DIST...................

ఈ పూర్తి ఫారమును కత్తిరించిపంపవలెను

విజేతలు : ఈ క్రింద తెలిపిన పేర్లును కలుపుకొని రాష్ట్రీయులు, ఎంట్రీ ఫారములు లిట్ క్విజ్ నుండి పొందవచ్చును. అనంతపూరు — టి. చిన్నకేశవులు, 5/383, విస్టేలరోడ్. [2] ఏ. వి. రమణయ్య, 10/292, రాజాజీవీధి, పెతటూరు. [3] వి. ఎస్. లక్ష్మయ్య, బి.వి. (కృష్ణా జనరల్ స్టోర్సు), డి. నెం. 6/189, గుల్జారీపేట. [4] శ్రీ జె. జానకిరాం, శ్రీ భాస్కర్స్ బేకరీ, కుల్కార్జిరావు బిల్డింగ్, రైల్వే స్టేషన్ రోడ్. [5] సి. వెంకటరాముడు, ప్రెసిడెంట్, బస్స్టాండ్, గుత్తి. [6] యు. వెంకన్న, పెన్షనర్, ధర్మవరం. కడప (కెసెంట్ న్యూస్ ఏజెన్సీ), మద్రాసు రోడ్. హైదరాబాదు : [1] ఎస్. కె. ఎంటర్ప్రైజెస్, 40, జి. వి. ఎస్ నైల్ కువార్, 4-1-213, హనుమాన్ తెక్డి, [2] ఎస్. కే ఎంటర్ప్రైజెస్, C/o శ్రీ మల్లికార్జున్, 1-8-104, చిక్కడపల్లి ఎస్. ఏ. ఆచారి, శ్రీనివాస బ్రదర్సు, ట్యాంక్ రోడ్, వెల్లూరు. వి. ఉదేందర్, హెచ్. నెం. 7/981. 1000 స్తంభముల దేవాలయం వద్ద, హనుమకొండ, వరంగల్లు- 1.

ఆఖరు ముగింపు తేది: 25—3—70

పాల్గొనేవాన్ అర్హతప్రకటన 29—3—70

* పాల్గొనేవాన్ వెంటనే పొందుటకు 10 పై॥ స్టాంపు, వ్రాతలు అంటించి కవరు వెంటనే పంపవలెను.

ఒక వారం విపరీతం — ఫాలాక్షుడు

పానీయం - ప్రమాదం

ఆలంగుళం అనే ఊరు మెయిన్‌రోడ్డు మీద వైద్యలింగం అనే అతను కల్లు అంగడి పెట్టుకున్నాడట. 28 రాత్రి (ఫిబ్రవరి)లో ఏడుగురు వచ్చి పానీయాన్ని సేవించారట. ఆరుగురు మాత్రం తూగుకుంటూ యిళ్ళకు చేరారట. రఘునాథన్ అనే అతను అక్కడే పడిపోయాడట. మైకం వచ్చి పడిపోయాడా అని చూస్తే చనిపోయి ఉన్నాడట. ఇళ్ళకు చేరిన ఆరుగురినీ ప్రమాద పరిస్థితిలో ఆసుపత్రిలో చేరుస్తే మధ్యదారిలో సుబ్బయ్య నాదార్ అనే అతను చనిపోయాడట. మిగిలిన ఐదుగురి స్థితి ప్రమాదంగా వుందట.

* * *

పెయ్యూరుకు చెందిన తిరుముక్కూట అనే గ్రామంలో 21 ఏళ్ళ ఎల్లప్పన్ అనే అతను తన నిరుద్యోగితనం భరించలేక, వేరే గత్యంతరం లేక విషం త్రాగి మరణించాడట. టీచరు ట్రెయినింగు అయిన యీ యువకుడు ఉద్యోగం కోసం విశ్వ ప్రయత్నం చేసి, విఫలుడై చివరికీ పని చేశాడట.

ఈ లోకంలో ఉద్యోగం
దొరకలా! కనీసం పై
లోకంలో నన్నా దొరుకు
తుందేమో చూద్దాం!!



విషాహారం పెట్టిన భార్య

నీలగిరి అనే వూళ్ళో గోవిందరాజు అనే అతను భోంచేసి, హమ్మయ్య అనుకోబోయి స్పృహతప్పి పడిపోయాడట. ప్రమాదస్థితిలో అతన్ని ఆసుపత్రిలో చేరుస్తే, అతను తిన్న అన్నంలో విషం కలిపుందని డాక్టర్లు తేల్చారుట. అతను తిన్న అన్నం అతని భార్యే స్వయానా వడ్డించిందట. భర్తకు విషం పెట్టిన ఆమెను (పేరు పుష్ప) పోలీసు అరెస్టు చేసిందట. విషం పెట్టిన కారణమింకా తెలియరాలేదు.

* * *

విషపు తాబేలు తిని ప్రమాదంలో చిక్కుకున్న జాలరులు

తిరుచెందూరుకు సమీపంలో వున్న పెరియ తాళై అనే వూళ్ళో జాలరులు చేపలు పట్టబోయేసరికి ఓ తాబేలు చిక్కిందట. ఏదైతేనేం తే అని, ఆ పెద్ద తాబేలుని 17 కుటుంబాల వారు పంచుకుని హాయిగా తిన్నారుట. తిన్న కాస్సేపటికి ఓ ముగ్గురు చనిపోయారుట. మిగతా 80 మందినీ ఆసుపత్రిలో చేరుస్తే మరో ముగ్గురు చనిపోయారట. మిగిలిన వారిలో చాలామంది పరిస్థితి ప్రమాద స్థితిలోనే వుందట. వారు తిన్న తాబేలు విషపు జాతికి చెందినదట.

జీవితంపై విరక్తి

తిరుపత్తూరులో రామస్వామిచెట్టియార్ అనే అతనికి జీవితంమీద మమకారం చచ్చిపోయి, ఆశ నశించి, చనిపోవాలనిపించి, ఆత్మహత్య చేసుకున్నాడట. ఆయన రాసిపెట్టిన ఉత్తరంలో అదే విషయం వుందట. ఆయన పరిగెత్తి రైలు క్రింద తలపెట్టాడట. కాళ్ళూ, చేతులు, తల మొండెమూ వేరైపోయిన భర్త దేహాన్ని చూసి అతని భార్య గుండెలవిసిపోయేలా ఏడ్చిందట—

* * *

సేలంకి చెందిన పుదూరులో అయ్యనార్ అనే అతనికీ, అతని అన్న పెరియసామి అనే అతనికీ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమందట. దీనితో అయ్యనార్ రెచ్చిపోయి, తన అన్నగారిని సకుటుంబంగా నాశనం చేయాలని రాత్రి వారు నిద్రపోతున్న సమయంలో వాళ్ళింటికివెళ్ళి, తన అన్నను, వదినను, పిల్లలను కొడవలితో నరికేశాడట. మొత్తం ఏడుగురూ రక్తపు మడుగులో విలవిలా తన్నుకుని చనిపోయారట. ఈ అయ్యనార్‌కు చట్టం మరణశిక్ష విధించింది.

* * *

ఒకే కాన్పులో అయిదుగురు పిల్లలు

న్యూయార్క్‌లో కొలంబియా ప్రెసిడెన్సియన్ సెంటరులో 27 ఏళ్ళ మార్గరెట్ అనే ఆమె ఒకే కాన్పులో ఇద్దరు మగపిల్లలను, ముగ్గురు ఆడపిల్లలను కన్నదట. తల్లీ, అయిదుగురు పిల్లలు కులాసాగా వున్నారట.

* * *

రాజకోటకు చెందిన లోహన యువక్ ప్రగతి మండలి పందిరిక్రింద 28 వ తేదీ రాత్రి 33 పెళ్ళిళ్ళు ఒకేసారి జరిగాయట. ఆడపెళ్ళివారికి ఒక్కొక్కరికి 51 రూపాయలు మాత్రమే ఖర్చయిందట. ఇదే పందిరిలో 68 మందికి వడుగు కూడా అయ్యిందట.

* * *

నీకు అబ్బాయి కావాలంటే రెండు వేలు యిచ్చి విడిపించుకోవచ్చు అని ఢిల్లీలో మాజీ యం. పి. లక్ష్మీనారాయణ్‌కి ఫోను వచ్చిందట. ఈ సంగతి పోలీసులకు తెలియజేశాడట. ఆయన రెండువేలు పట్టుకుని రింగ్ రోడ్డు దగ్గర వున్న వ్యక్తి దగ్గరకు ఆయన ఇచ్చి పంపారుట. డబ్బు ఆగంతకుడు తీసుకోబోతుండగా కాపు వేసిన పోలీసులు చుట్టుముట్టి అతన్ని పట్టేశారట. దాంతో అతను నాకేం తెలియదు, నన్ను పంపించినవారు ఇద్దరు ఫిరోజ్‌షా కోటవద్ద ఉన్నారు అన్నాడట వ్యక్తి. పోలీసులు అక్కడకు వెళ్ళిచూస్తే యం. పి. గారి పుత్రరత్నం ఒక్కడే అక్కడున్నాడట. తండ్రిగారివద్దనుంచి డబ్బు లాగటానికి ఆ పుత్రరత్నం వేసిన పన్నుగడేనట యిది—అతన్ని ఎవరూ ఎత్తుకు పోలేదట—అంతా అతని పన్నాగమే నట—ధర్మపాల విదం.....



టాక్సీతో పారిపోయిన భక్తులు!

మైసూరురాష్ట్రంనుంచి ముగ్గురు భక్తులు తిరుపతివెళ్ళి ఓ టాక్సీ మాట్లాడుకుని తిరుపతి కొండకువెళ్ళి స్వామిని దర్శించి, దిగువ తిరుపతి చేరుకున్నారుట. 28 రాత్రి కాళహస్తి కూడా చూడడానికి ఆ టాక్సీలోనే బయలుదేరి మార్గ మధ్యంలో టాక్సీని ఆపించి, డ్రైవరువద్దనున్న ఆరవై రూపాయలూ లాక్కుని, అతన్ని క్రిందికి లాగేసి, టాక్సీలో పారిపోయారట.

*　　　*　　　*

ప్రఖ్యాత బ్రిటిష్ గైనకాలజిస్ట్ డాక్టర్ పాట్రిక్ సిద్ధాంతరీత్యా మరో సంవత్సరకాలంలో టెస్ట్ ట్యూబు పిల్లలు (పరీక్షానాళిక పిల్లలు)



పుట్టడం సంభవమట. ఈ సిద్ధాంతం పరిశోధన, ప్రయోగంద్వారా నిరూపించడానికి ఆయనకు ఒక స్త్రీ తన శరీరాన్ని పరికరంగా యిచ్చిందట.

కుటుంబ కష్టాలు - ఆత్మహత్య

వెంగాయపల్లె (తిరుపత్తూరు ప్రాంతం) అనే గ్రామంలో 18 ఏళ్ల సాలి అనే వివాహిత కుటుంబ కష్టాలను భర్తతో పోట్లాటలను ఆరాయించుకోలేక, ఎదుర్కోనూలేక, మనస్సు విరిగి బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందట. ఈమెకు వివాహమయి ఏడు నెలలే అయ్యింది.

ఓం! తత్! సత్!

సుఖ జీవిత సేవ

"సిద్ధ వైద్య మహిమ"

సిద్ధుల పాటిలేని కీర్తికి ఒక తార్కాణము

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి



'మేల్ మాయిల్ మందు'

(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొట్టు, గజ్జి (చర్మసంబంధము) పొడలు గల చోట్లలో తిమ్మిర్లు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పుపడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, మరి నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వ్రేళ్ళు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధనములు, పాదములందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు సొట్టపడుట మాటలకు విసుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 12/- తపాల ఖర్చు రు. 3.00

8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు. 6/- తపాల ఖర్చు రు. 2/-

సిద్ధ డాక్టర్


కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్ మాయిల్ P.O., (N.A Dt.)

ఇంప్‌కాప్స్‌లో సమస్తమూ యంత్రాలచే నిర్వహించబడుతున్నది

దేశీయ వైద్యులు కొందరుచేరి 1944వ సంవత్సరం లోనే సహకార పద్ధతులపైన ఒక ఫార్మసీని స్థాపించారు. నికార్సయిన ఆయుర్వేద, సిద్ధ, యునానీ మందులను తయారుచేయడం, దేశీయ ఓషధులలో పరిశోధనలు సాగించడం, ప్రాచీన భిషగ్వరుల సూత్రాలను ప్రామాణికం చేయడం ఈ సంస్థ లక్ష్యాలు. భవిష్యత్తుపైన పరిపూర్ణ విశ్వాసంతో పురోగమించి, ఇప్పుడు పూర్తిగా అధునాతన పద్ధతులపై యంత్రాలతోనే మందులను తయారు చేయడం సాధించి, ప్రజలకు సేవ చేయడానికి అర్హత సంపాదించుకున్నాము. ప్రజలను ఆరోగ్యవంతులనుగాను, శక్తిమంతులనుగాను చేసి, దేశాన్ని సౌష్ఠవం చేయడానికి ఇంప్‌కాప్స్ సహాయపడుతున్నది.

కాగా ఇంప్‌కాప్స్ నికార్సయిన ఆయుర్వేద, సిద్ధ, యునానీ మందులకు పెట్టినది పేరు



IMPCOPS

ది ఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్స్ కో-ఆపరేటివ్ ఫార్మసీ & స్టోర్స్ లిమిటెడ్,
లాటిన్ బ్రిడ్జ్ రోడ్, అడయార్, మద్రాసు-20
పెద్ద కెమిస్టులవద్ద, పెద్ద మందుల దుకాణాలలోను లభ్యం కాగలవు.

ఇతర ఆఫీసులు: కాదేపల్లి పోస్టు, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్
20/320-ఏ, పెదిభొట్లవారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-2
19 వైశ్య హాస్టల్ బిల్డింగ్స్, వీర సావర్కర్ రోడ్డు, హైదరాబాదు-27



విశాల కలకత్తా ఆంధ్రసమితివారు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు చలనచిత్ర రజతోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ శ్రీ నాగేశ్వరరావుకి రజిత ఫలకాన్ని బహూకరిస్తున్న దృశ్యం

అవీ-ఇవీ...

చెన్నపురి ఆంధ్ర విద్యార్థి సమితి వార్షికోత్సవం

చెన్నపురి ఆంధ్రవిద్యార్థి సమితివారు మార్చి 1వ తేదీన స్థానిక ఎం. ఓ. సి. ఎల్. శేఖర్ హాలులో తమ వార్షికోత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు. ఆనాటి సమావేశానికి ప్రొఫెసర్ వి. వెం సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. బంగారుస్వామి స్వాగతం చెప్పారు. సహాయకార్యదర్శి శ్రీ ఎస్. రాధాకృష్ణమూర్తి వార్షిక నివేదికను చదివారు.

(ప్రెసిడెన్సి) కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ డి. చిన్నికృష్ణయ్య తమ ఉపన్యాసంలో విద్యార్థులకు ఉత్సాహం, ఉదార స్వభావం చాలా ఎక్కువగా ఉంటాయని, వాటిని క్రమపద్ధతిలో ఉంచడంవల్ల ఎంతో మేలు కలుగుతుందని చెప్పి, విద్యార్థులు తమ సమస్యలని క్రమపద్ధతిలో పరిష్కరించుకోవాలని అన్నారు.

అనంతరం సంగీత, ఏకపాత్రాభినయ, మిమిక్రీ పోటీలు జరిగాయి. వాటికి న్యాయ నిర్ణేతలుగా శ్రీ ఎస్. రాజేశ్వరరావు, శ్రీమతి పి. లీల, వ్యవహరించి కథా రచన, వ్యాసరచన, వక్తృత్వం, సంగీతపోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

సమితి కోశాధికారి శ్రీ కాట్రగడ్డ సర్వేశ్వరరావు వందన సమర్పణతో ఆనాటి కార్యక్రమం జయప్రదంగా ముగిసింది. (ఒ. వి.)



విశాల కలకత్తా ఆంధ్రసమితివారు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావుకు పద్మశ్రీ బిరుదునిచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన సన్మాన సభలో శ్రీ ఘంటసాలకి రజిత ఫలకాన్ని బహూకరిస్తున్న కేంద్ర కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య.

ఆంధ్రలో జనసంఘం

జనసంఘ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయ్ ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చారు. వెళ్ళారు. ఆయన ప్రతిభ, జనసంఘ ప్రతిభ ఏమిటో చాలా తేల్లం చేసి వెళ్ళిపోయారు. మనసులో వున్నది సూటిగా చెలికా, కవిత్వంతో రంగరించి, వ్యంగ్యంతో పలికించి, గాంభీర్యంతో ఉండా, ధాటీగా చెప్పటం ఆయన ప్రతిభ. భారతీయులందరి ఎల్లాయనకు, అర్ధ్యక్షా ఎన్నికల రాజకీయాలందరా, హిందీలో అనర్గళంగానా ప్రభావోత్పాదకంగానూ మాట్లాడారు.

జనసంఘ పక్షానికి ఈ రాష్ట్రంలో భవిష్యత్వం ఎంతవరకూ ఉన్నదో అంకురార్పణచేసారు. ఎప్పటికైతే అఖండభారతం—అంటే పాకిస్తాన్ మనం కలిసిన దేశం—కలలు కనకపోకుండా జనసంఘం ప్రయత్నిస్తుందని అన్నారు. వెంటనే 'అంటే పాకిస్తాన్‌లో చొరబడమని మన సైన్యాన్ని ఆదేశిస్తామని అర్థం కాదని' అన్నారు. తమ పార్టీ అందరికీ స్వాగతం



శ్రీ వాజ్‌పేయి

పలుకుతుందని మత పరమైనది కాదని అన్నారు. ముస్లింలకు ఎడమైన పార్టీ కాదా అని ప్రశ్నించారు.


అయితే ఎవరయినా మహమ్మదీయులు, ఇతర మతస్థులు తమ పార్టీలో చేరారేమో తెలీదు.

రాష్ట్రీయ స్వయంసేవకసంఘానికి తమ పార్టీకి సంబంధం లేదన్నారు. అంతేకాక అది ఖచ్చితం ... అని క్రమిస్తుందని చెప్పటం పొరపాటు అన్నారు. మరి ఈ సౌ ఎలా వచ్చింది ?

అయితే స్వాగతోపన్యాసం చేసే ముందు వేదికకు దగ్గరలో సిటీ కవాతు చేసుకుంటూ రాష్ట్రీయ స్వయంసేవకులు దారిపొడుగునా అందంగా నడిచారు. బహిరంగ సభ తొందర్లలోనూ స్వయంసేవకులు ప్రత్యేకంగా సహకరించారు.

వ్యాపారస్థుల హక్కులు పరిరక్షించాలన్నారు. వారి ప్రతిగా పోస్టర్లు అంటించారు. వారి

(64 వ పేజీ చూడండి)


ఆగ్రహించకండి దేవీ, మిమ్మల్ని కాదు...ఈట్రాన్సిస్టరు అందంగా ఉందన్నాను ...ఎంత మధురంగా ఉంది శబ్దం!
murphy mini boy
రు. 175
మర్ఫీ మినీ బాయ్
● చక్కని రూపం, కమ్మని శబ్దం గల రెండు బాండుల ట్రాన్సిస్టరు
● ఈ సెట్టు యొక్క ప్రత్యేకత.. యాంప్లిఫైడ్ గెయిన్ కంట్రోల్. ఇది అన్ని కార్యక్రమములు సుస్పష్టముగా, సుమధురముగా వినబడునట్లు చేస్తుంది. కొద్ది శక్తిగల కేంద్రములనుండి కూడా పెద్ద శబ్దము వినబడునట్లు చేస్తుంది.
● బ్యాటరీ ఖర్చు తక్కువ అగుటవలన ఇది చాలా పొదుపైనది కూడా. పెద్ద సైజు టార్చి సెల్సు నాలిగింటితో పని చేస్తుంది.
రేడియో పరిశ్రమలో, 21 సంవత్సరాల పరిశోధన, నైపుణ్యము, మరియు సాంకేతిక పరిజ్ఞానముల యొక్క అండదండలతో, భారతదేశములోని అన్నిటికన్న పెద్దదైన అత్యంత అధునాతన కర్మాగారములో మర్ఫీ ట్రాన్సిస్టరు తయారుచేయబడుచున్నది.
మర్ఫీ ఇంటిలో అందరి ఆహ్లాదమునకు!

ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

ఎస్. కె. డి, అనంతపురం

ఆదర్శవంతంగా బ్రతకాలంటే వీలౌనా?

కష్టం సోదరీ, ఆదర్శాలు గట్టిగా వల్లెవేసేవారి ప్రవర్తనలు దగ్గరనుంచి చూశాక ఇవి చాలా కష్టం అని తెలుస్తుంది. నినాదాలు వల్లించకుండా ఆదర్శంగా బ్రతికితే—అది వేరే సంగతి.

సి. ఎస్. వి. పి. ఆర్, భిలాయినగర్

నేడు చాలామంది రచయిత్రులు వరకట్నం విషయంలో పెళ్లికుమారులదే తప్పుగా చిత్రించుచున్నారు. గాని వారి విషయం కొంచెంకూడా ఆలోచించడం లేదు. ఎందుకనగా కని పెంచి పెద్దచేసిన తల్లి తండ్రులను ఎదిరించి, వారి ఇష్ట ప్రకారం ప్రేమించి పెండ్లి చేసుకోవాలా? తల్లి తండ్రులు చూసి కట్నం తీసుకుంటున్న పెండ్లి చేసుకోవాలా? దీనికి మీ సలహా ఏమిటి?

కట్నం విషయంలో ఎవరిపై తప్పుపట్టి ప్రయోజనం లేదు. అమ్మదలుచుకున్న వస్తువుకి విలువ పెంచాలని ట్రిమ్మింగ్స్ ఇవ్వడం వ్యాపారవేత్తల లక్షణం. అమ్మాయికి కట్నం ఎర. అంతే. ఇక అబ్బాయిలూ, కట్నాలూ, ప్రేమలూ పెళ్లిళ్ళూ—వీటిని కొంతకాలం మరిచిపోవడం మంచిది. ఆర్థిక స్వాతంత్ర్యం లేనివాడు పెళ్లిచేసుకుందుకు సిద్ధపడ్డం హాస్యాస్పదం. ఆ సంగతి కొడుకులు తండ్రులకు తెలియచెప్పి పెళ్లిపోన్పోను చేసుకుంటే చాలు. ఆర్థికంగా ఎవరిమీదా ఆధారపడని వాళ్లు తమ మనస్సుకి నచ్చిన నిర్ణయాలు చేసుకోవచ్చు. ఇక సంపాదిస్తూ కూడా తండ్రి 'కట్నంమాట' అంటూ నిలవేసే అబ్బాయిలు—నిజంగా తమ కిష్టమైన అమ్మాయిని పెళ్ళి చేసుకోదలిస్తే—తల్లి తండ్రుల 'అప్పు' తీర్చి తరువాత చేసుకోడం మంచిది. కన్నవారి అప్పు తీరేదా? అని అడగవచ్చు మీరు. తీరేది కాదు. కాని వారబ్బాయిల చదువులకెంతైందని బేరం పాడితే — లెక్క వేయవచ్చుకదా? అందులో తప్పేం ఉంది? ఆలోచించండి.

బి. ఎస్. ఆర్, తిరుపతి

లోకులకు కాకులకు కల పోలిక ఏమిటి?

పొరపాటు. అసలు పోలికేలేదు. ఓ మెతుకు కన్పిస్తే కాకులు అన్నిటినీ పిల్చుకొస్తాయి. ఒక కాకికి దెబ్బ తగిలితే కాకి కమ్యూనిటీ అంతా కాకి గోల పెడతాయి. మనిషి అలా చేస్తాడా? తనకేదైనా లభ్యం అయితే స్వాహా చేస్తాడు! తన పక్కవాడి కిబ్బంది వస్తే ముఖం చాటేస్తాడు...మనకి కాకులకీ పోలికేమిటి? పోల్చకండి.

జె. ఎస్. కె, బరంపురం

జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా చిరునవ్వుతో ఎదుర్కోవాలంటే మానవుడు ఏం చేయాలి? గుండెల్లో అగ్ని పర్వతాలు బద్దలవుతూంటే చిరునవ్వు నవ్వాలంటే సాధ్యమా?

ధైర్యం, ఆశావాద దృక్పథం ఉంటే—జీవితంలోని కష్టాలనీ, నష్టాలనీ సునాయాసంగా ఎదుర్కోవచ్చు. ఇక, మన చిరునవ్వు ఎదుటివాడికి ధైర్యం ఇస్తుందంటే, మన గుండెల్లో అగ్ని పర్వతాలు రగులుతున్నా, చిరునవ్వు నవ్వడమే—మన కర్తవ్యం.

వి. ఆర్. ఎస్, చేబ్రోలు

పూర్వము మాదిరిగా ఈనాటి విద్యార్థి విద్యార్థినులు ఉపాధ్యాయుల యెడ వినయవిధేయతలు చూపక పోవటానికి కారణం?

ఇద్దరి లోసుగులూ ఇద్దరికీ బాగా అర్థం అయిపోవడంవల్ల. పూర్వం ఉపాధ్యాయులు పాఠం చెప్పడం, కుర్రాడికి చదువు వంట పట్టించటం ముఖ్యం అనుకునేవారు. ఇప్పుడు ఆ ధోరణి చాలా తక్కువమందిలో ఉంటూంది. ఇదంతా ట్యూషన్ల వ్యామోహం. ఉపాధ్యాయులపట్ల గౌరవం ఆయా సంస్థలకే తక్కువ ఉండడం కూడా దోహదం చేస్తోంది. ఇందుకు స్థానిక రాజకీయవేత్తలు, బాధ్యులు. ఇలా చెప్పుకుంటూ పోతే ఇదొక విష చక్రభ్రమణం.

కె. ఏ, పుత్తూరు

మిమ్మల్ని రాజకీయంగా ప్రశ్నించవచ్చా?

అంటే ఆడాళ్లకి రాజకీయ మేమిటనా మీ ఉద్దేశ్యం? నేను పూర్తిగా జాతీయవాదిని. స్లోగనులు అలవాటు లేదంతే.

పి. యు. ఆర్, విజయవాడ

అక్కయ్యా బావగారు ఏం ఉద్యోగం చేస్తున్నారు!

నిలకడైన ఉద్యోగం లేదు చెల్లెలా! అవకాశవాదిగా పని చేస్తున్నారంటున్నారందరూ!

ఆర్. ఎస్. ఆర్, శానకోట

(అనంతపురం)


క్రికెట్టు ఆటకు సంబంధించిన పుస్తకము లెక్కడ దొరుకుతాయి?

ఏ మంచి పుస్తకాల షాపులోనైనా 'క్రికెట్టు ఆట' సూత్రాలను చెప్పే పుస్తకం దొరుకుతుంది. మీ ఊళ్లో దొరక్కపోతే మద్రాసు హిగిన్ బాతమ్స్‌వారికి వ్రాయండి.

సి. ఎస్, శ్రీకాకుళం

మీ అభిమాన రచయిత్రి ఎవరు?

రంగనాయకమ్మ దగ్గరనుంచి నిన్న రాయడం మొదలెట్టిన రషీదా దాకా అందరి రచనలూ చదువుతాను. రచయిత్రుల విషయంలో అభిమాన దురభిమానాలు లేవు నాకు.



స్వాధీన మృత్యువు

మురయా



నరసయ్యగారు ఎప్పుడూ మల్లె పూవులా అందంగా ఆకర్షణీయంగా సుకుమారంగా కన్పించేవారు. ఆరోగ్యానికి ఆరోగ్యం ఐశ్వర్యానికి ఐశ్వర్యం అధికాధికంగా కల అదృష్టవంతుడాయన. మనిషి చక్కని నిండైన విగ్రహం. చిన్నప్పుడే కాదు నలభైఏళ్ళు దాటిన తర్వాత కూడా వ్యాయామం చేసిన మనిషి ఆయన. ఆయన చాలా కాలం రాజా నరసింహదేవవర్మగారి దగ్గర కొలువు చేశారు. ఆయన పూర్వులు సంపాదించిన ఆస్తి రెండింతలు అయింది. ఆయన ఎప్పుడూ చిరునవ్వు నవ్వుతూ హాస్యోక్తులాడి అందరినీ నవ్విస్తూ ఉండేవారు. ఆయన మహా విద్వాంసుడని కొద్ది మందికే తెలుసు. ఆయన మంత్ర శాస్త్రవేత్త అని ఆయన సన్నిహితులలో కూడా ఎక్కువ మందికి తెలియదు.

ఆయన మనసు నవనీత సమానమైనది. స్వయంగా కష్టమన్నది ఎరుగరాయన. ఇతరుల కష్టం చూడలేడాయన. ఎవరిదాకానో ఎందుకు ఆయన భార్య ఆరు నెలలు నిండినప్పటినుంచీ కొంచెం ఆపసోపాలు పడుతున్నట్లు కన్పించేసరికి ఆయన క్రిందా మీదా అయిపోయారు. ఆవిడను పుట్టింటికి పంపి, పుట్టే బిడ్డకు ఏడాది నిండేదాకా తిరిగి పంపవద్దని అత్తమామలకు కబురు పెట్టారు. అప్పుడే కాదు ఆ తర్వాత రెండు పురుళ్ళకు కూడా ఆవిడ పుట్టింటికే వెళ్ళింది. ఇద్దరు మొగపిల్లలూ ఒక ఆడపిల్లా కలిగాక ఇక పిల్లలు చాలుననుకొన్నారాయన. భార్య బలహీనంగా కన్పించడమే అందుకు కారణం. అందుకు ఏ విధమైన చికిత్స చేయించుకోలేదు. వైద్యాలయానికి వెళ్ళడం అంటేనే ఆయనకు గిట్టదు. తను వెళ్లరు మరొకర్ని వెళ్ళనీయరు. ఆ అవసరం లేకుండానే ఆయనకు గడచింది. ఒకసారి నిర్ణయం చేసుకొన్నాక ఆయనకు మరి సంతానం కలుగలేదు.

నరసయ్యగారు బహుళంగా దేశాటన చేశారు. దేశంలో ఆయన చూడని అరణ్యం లేదు. అందులోనూ పర్వతాలపై పెరిగిన అరణ్యాలంటే ఆయనకు మక్కువ ఎక్కువ. పర్వతాగ్రాలపైకి వెళ్ళి ప్రకృతి సౌందర్యాన్ని ఎన్నోసార్లు సందర్శించారు. ఆయనకు ఎన్నటికీ తనివి తీరలేదు. రాజా నరసింహదేవ వర్మగారు వేటకు వెళితే ఆయనవెంట వెళ్ళేవారాయన. రాజాగారు మృగయాసక్తులు అయితే ఆయన మృగ సందర్శనాసక్తులని అందరూ చెప్పుకొనేవారు.

ఆయన ఒకసారి రాజాగారితో కలిసి అనంతగిరి వెళ్ళారు. శృంగవరపుకోట దాటినప్పటినుంచీ ఆయన కళ్ళు పెద్దవి చేసుకొని నలుదిక్కులా చూడడం మొదలు పెట్టారు. ఇక ఆ తర్వాత ఆయన రెప్ప వాల్చలేదనుకొన్నారంతా. గాలి పర్వతం

స్వాధీన మృత్యువు

దగ్గర కొండదేవరకు మ్రొక్కడానికి కొంతసేపు ఆగమంటే ఆయన నవ్వుతూ 'ఇక్కడ ఒకచోట ఏమిటి దారి పొడు గూతా అడుగు అడుగునా ఇలా ఆగ మన్నా ఆగుతాను' అన్నారు. అయన్ని మోసుకు తీసుకొనివెళ్ళడం కష్టమై పోయింది. కొండలు ఎక్కి దిగాలి. కొంతదూరం లోయలవెంట నడిచి మళ్ళీ కొండ ఎక్కాలి. దారి పొడుగూతా దట్ట మైన అడవి. అనంతగిరి వెళ్ళేదాకా ప్రతి కొండపైనా ఆగి, నలుగుర్నీ ఆపి 'అదుగో అటు చూడండి ఆ దృశ్యం వింత బాగున్నదో. ఆ చెట్ల మధ్యగా ప్రవహిస్తున్న వాగు వంక చూడండి. ఇటు ఈ విశాలమైన పర్వత సానువు వంక చూడండి. మేఘాలువచ్చి విశ్రాంతి తీసుకొంటున్నాయి అక్కడ' అంటూనే ఉన్నారు.

అనంతగిరి వెళ్ళేలోపల అయిదారు చోట్ల నరసయ్యగారు ఆగి నలువైపులా చూస్తూ ఉండిపోయారు.

నలువైపులనుంచీ గదుముకొని వస్తు న్నట్లున్న ఎత్తయిన, విశాలమైన పర్వతాలు. పర్వతాలను సర్వత్రా ఆక్ర మించిన అరణ్యాలు. కొంతదూరం పైకి వెళ్ళి, వచ్చిన బాట ప్రక్కగా కొసను నిలబడి క్రిందకు చూస్తే అగాధం. లోయలు. లోయలలో రకరకాల వృక్షాలు వరుసలుగావేసి పెంచి నట్లున్న ఎత్తైన టేకుచెట్లు. ఎక్కడ చూచినా మామిళ్ళు, ఏపుగా విశాలంగా పెరిగిన చింతచెట్లు. మధ్య మధ్య పలు రకాల ఫలవృక్షాలు. లోయలకు ఆవల దూరంగా పర్వతాలు. అవి సౌందర్య రాసులు. సన్నగా మంచు పడుతున్నది. ఉన్నట్లుండి దట్టమైన మేఘాలు ఒక వైపునుంచి క్రమ్ముకొని వస్తున్నాయి. విశాలంగా పరచుకొన్న మబ్బులపై కన్పించీ కన్పించని కదలికలు. అటు నుంచి చల్లటిగాలి అలలు అలలుగా మెల్లగా వీచింది. క్రింద లోయలలో చీకట్ల రాసులు. పైన కొండలపైకి దిగి వస్తు న్నట్లున్న సూర్యుడు. చీకట్ల రాసులపై సూర్య కిరణాల జల్లులు. మబ్బులు— కాంతులు. మాయతొలగి జ్ఞానోదయం కలిగినట్లు అనిపిస్తున్నది. పర్వతాలపై నుంచి మహా ఆర్భాటంగా పడిపోయినట్లు ప్రవహిస్తున్న సెలయేర్లు, సెలయేటి హోరు ఏటిహోరుకు మారు పలుకుతూ పక్షుల కలకూజితాలు. ఇంత అందాన్నీ వెక్కిరిస్తున్నట్లు కోతుల ఇకిలింతలు. కిచకిచలు. అంత ఎత్తున చెట్లకొమ్మల నుంచి దభీమని క్రింద పడుతున్నాయి. ఎలుగుబంట్లు పెద్ద నల్లరేగడి మట్టి బెళ్ళలు విరిగిపడ్డట్లు పడుతున్నాయి అవి. అంతలో అవి లేచి దులపరించుకొని పోతున్నాయి. రకరకాల పక్షులు గుంపులు గుంపులుగా వచ్చి బాటలమధ్య కొలువుతీర్చి కొంచెం చప్పుడు అయితే అన్నీ కలిసి లేచి ఎగిరి పోతున్నాయి. ఎటు చూచినా గుబురులు గుబురులుగా పెరిగిన పూల మొక్కలు. లతానికుంజాలు వాటిపై గుత్తులు గుత్తులుగా వికసించిన పూలు. ఎగచిమ్ముతున్న పరిమళం. వెనుతిరిగి చూస్తేఙాలు ఎన్నెన్నో మధురస్మృతులు. ఆ పర్వతాలకు దూరంగా పోయినకొద్దీ అవి మరీ నవనవలు పోతున్నాయి. వాటికి దగ్గరకు వచ్చినకొద్దీ అవి వింత వింత విలాసాలు పోతున్నాయి. ప్రకృతి నవ నవోన్మేషంగా కన్పించింది. ఆయన మనసు మాత్సానందంచే జాగరితం అయింది. ఆయన హృదయం నవనవా నంద భరితం అయింది.

అనంతగిరి వెళ్ళేసరికి సాయంత్రం నాలుగు గంటలు అయింది. వారంతా బంగ్లాలో విడిది చేశారు. ఆరు బయట కూర్చుని సేవకులు అందిస్తున్న చల్లని, తీయని పానీయాలు సేవిస్తూ రాజాగారు నరయ్యగారితో సంభాషణ జరిపారు. నరసయ్యగారు ఆ పర్వత ప్రాంతాల ప్రకృతి రామణీయకతను వేనోళ్ల కొని యాడారు. ఆయన చివరకు 'బ్రతికినా ఇల్లాంటి చోట బ్రతకాలి, మామూలు బ్రతుకుకే కాదు తపస్సు చేసుకోడానికి కూడా ఇది అనువుగా ఉన్నది. అంతే కాదు నాకు తనువు చాలించినా ఇక్కడే చాలించాలని ఉన్నది. ఇంత అందమైన, ఇంత స్వచ్ఛమైన ప్రదేశం మరొకటి లేదు' అన్నారు.

"ఏం అలా అన్నారు?" అని అడిగారు రాజాగారు. అందుకు నరసయ్యగారు 'దేశంలో క్రమంగా నాగరకత బలిసి పోతున్నది. మనుషుల జీవనతత్వాలలో మార్పు వస్తున్నది. పట్టణాలు పెరిగి పోతున్నాయి. నగరాలలో మురికి పేరు కొంటున్నది. రకరకాల రోగాలు వస్తు న్నాయి. ఆ మురికి కూపంలో ఉంటూ ఏదైనా రోగం వస్తే వైద్యం చేయించు కొని, కుదరక, వ్యాధి ముదిరి చచ్చే కంటే, చావు రానున్నప్పుడు ఇలా స్వచ్ఛంగా, హాయిగా స్వేచ్ఛగా ఉండే ప్రదేశంలో ఈ చెట్ల మధ్య ముక్కు మూసుకొని హరీ అంటే అంతకంటె కావలసిందేముంటుంది?' అన్నారు.

రాజాగారు కొంచెం భయపడ్డారు. పైకి మాత్రం నవ్వి, ఊరుకొన్నారు. కొన్ని నిముషాల తర్వాత మాట మార్చారు.

ఆ మరునాడు వేటకు అన్ని ఏర్పాట్లూ జరిగాయి.

మాటుపెట్టి పులికోసం ఎదురు చూస్తున్న సమయంలో కొందరు సేవకులు వచ్చి నరసయ్యగారు అక్కడెక్కడా కన్పించడం లేదన్నారు. నలుగురూ నాలుగు వైపులకు వెళ్ళి వెతికారు. రాజా గారు కూడా కొంతమంది సేవకులను, భిల్లులను వెంటపెట్టుకొని ఒక వైపుకు బయలుదేరారు.

పులి నడిచి వెళ్ళిన బాట కన్పిం చింది. వారంతా ఆ బాట వెంట రెండు ఫర్లాంగుల దూరం వెళ్ళారు.

రాజాగారు అల్లంతదూరంలో ఆగి పోయారు.

ఎదురుగా నీటిమడుగు. దానివెనుక దట్టమైన చెట్టు చేమలతో కప్పి ఉన్న ఎత్తైన పర్వతం. దానిముందు కొంత మేర చదునుచేసి, ఇసుక పరచి నట్లున్నది. నరసయ్యగారు ఆ మడు గులో స్నానంచేసి, ఒడ్డున ఇసుకమీద నిలబడి తడుగుడ్డలతో సూర్యునివైపు తిరిగి నమస్కారం చేస్తున్నారు.

ఆయనకు ఎదురుగా పులి నిలచి ఉన్నది.

పులిని చూడగానే అందరూ భయ కంపితులు అయ్యారు. సేవకులు వేట

సవ్యమైన పెంపకానికి రక్ష బోర్న్‌విటా శక్తి!



ఎదిగే వయసులోని చదువుకొనే పిల్లలకు రోజువారీ భోజనంవలన
చేకూరే శక్తి చాలదు. వారికి కలిగే శక్తి అంతా చదువుల్లో ఆటల్లో
హరించుకుపోతుంది. పిల్లల సవ్యమైన పెంపకానికి సరియైన
పోషణకు అధిక శక్తి చాలా అవసరం. తగిన శక్తిని
సమకూర్చేందుకు వారికి ప్రతిరోజూ బోర్న్‌విటా
ఇవ్వాలి. బోర్న్‌విటాతో పిల్లలు ఆరోగ్యంగా
ఉత్సాహంగా ఉండగలరు.
రుచికరమైన శక్తి పోషకమైన బోర్న్‌విటా కోకో, మాల్ట్, పంచదారల సంతులిత మిశ్రమము. మరి దీనిని
తయారుచేసేవారు—క్యాడ్‌బరీస్



శక్తి, ఉత్సాహం — మరియు రుచికోసం రోజూ బోర్న్‌విటా!

తిరిగి పారిపోవడానికి ప్రయత్నించారు. భిల్లులు ముందుకు వెళ్ళి పులిని అదలించి తరిమివేయడానికి ఉద్యుక్తులు అయ్యారు. రాజాగారు వారిని అందరినీ వారించారు. నరసయ్యగారు కానీ, పులికానీ వీరిని ఎవరినీ చూడలేదు. పదినిముషాల తర్వాత నరసయ్యగారు పెద్దగా 'ఇంక నువ్వు వెళ్ళి నీళ్ళు త్రాగు' అన్నారు అలా అంటూ ఆయన చేత్తో సంజ్ఞకూడా చేశారు. పులి కదిలింది. అది నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకొంటూ అటు మడుగువైపుకు వెళుతున్నది. నరసయ్యగారు వెనుతిరిగి ఇటు హుందాగా వస్తున్నారు.

రాజాగారు ఆయనవంక అలా చూస్తూ ఉండి పోయారు. నరసయ్యగారు దగ్గరకు వచ్చాక నలుగురూ ఆయన్ని చుట్టు ముట్టారు. అలా ఎలా జరిగింది అని ప్రశ్నించారు ఆయన రాజాగారి వంకకు తిరిగి 'రండి వెళదాం' అని ముందుకు నడిచారు రాజాగారు ఆయన వెంట నడుస్తూ 'మనవాళ్ళంతా ఏదో అడుగుతున్నారు, చెప్పకూడదూ' అన్నారు. 'స్నానానికి వెళ్ళాను. అదీ వచ్చింది నాకు ఎదురుగా. పులికూడా ఎంత అందమైన జంతువండీ. కొంతసేపు దానివంకే చూస్తూ నిలబడి పొయ్యాను. ఆ నీళ్ళు ఎంతో శుచిగా కన్పించాయి. దాన్ని కొంచెంసేపు ఆగమన్నాను ఆగింది. నావని అయ్యాక దాన్ని వెళ్ళి నీళ్ళు తాగమని చెప్పి వచ్చాను. అంతే అంతకంటె మరేంలేదు' అన్నారు.

రాజాగారు భక్తిపూర్వకంగా ఆయనకు నమస్కరించారు నరసయ్యగారు ఆయనను దీవించి, చిరునవ్వు నవ్వుతూ 'మీరు నమస్కరించవలసింది నాకు కాదు. ఇంతటి మహత్తరమైన, విచిత్రమైన, ఆనందదాయకమైన ప్రపంచాన్ని సృష్టించిన వానికి కృతజ్ఞతా పూర్వకంగా నమస్కరించాలి.' అన్నారు.

*　　*　　*

'రక్తపు పోటునస్తే మందు పుచ్చుకోవాలండీ, మీకు ఇంగ్లీషుమందు పనికి రాకపోతే తెలుగుమందు పుచ్చుకోండి. ఆయుర్వేద వైద్యుణ్ణి పిలిపిస్తాను. ఒక ప్రక్కకు తూలిపోతున్నారటగా! ఇలా అశ్రద్ధ చెయ్యటం మంచిది కాదు' అన్నారు రాజాగారు ఒకసారి నరసయ్యగారితో.

అందుకు నరసయ్యగారు నవ్వుతూ 'షుమారు నెలరోజుల క్రిందట మీ దివాణంలో ఒకసారి తూలిపడినమాట వాస్తవమే. అందువల్లనే డాక్టరు రావటం, నన్ను పరీక్షించి మందులు వ్రాసి ఇవ్వడం జరిగింది. ఆ మందులు పుచ్చుకొంటూ పూర్తిగా విశ్రాంతి తీసుకోకపోతే చచ్చిపోతానని కూడా హెచ్చరించారు. ఇంటికి జాగ్రత్తగా వెళ్ళమన్నారు. ఆ రోజు నాకు వాహనయోగం ఉన్నది. అలా వెళ్ళే సరికి అంతా గాభరాపడ్డారు. వీధిలో బంధుమిత్రులంతా వచ్చి పరామర్శించి వెళ్ళారు. వాళ్ళూ ఆ మాటే అన్నారు. అప్పుడు నేను ఒక్కమాట అన్నాను. 'అంతా అంటున్నారని చచ్చిపోతానా. మళ్ళీ నెలకు రండి ఆ వ్యవహారమేదో చూద్దాం' అన్నాను. మందితో వ్యవహారం, మరి జాగ్రత్తగా పరిష్కరించవలసి ఉన్నది' అన్నారు అందుకు రాజాగారు నవ్వుతూ 'అయితే మరి ఇప్పుడు తూలడం లేదా' అన్నారు.

'లేదు. ఆ రోజునుంచి ఈ రోజు వరకూ తూలడం లేదు. రోజూ ఉదయం రెండు పెద్ద బకెట్లనిండా నీళ్ళుమోసుకొని వెళ్ళి చెట్లకు పోస్తున్నాను. రెండు చేతుల్లో సమానమైన బరువు ఉంటే ఎటూ తూలడం లేదు.' అన్నారు నరసయ్యగారు. 'అదిసరే ఇప్పుడెలా ఉన్నదో, ఒబ్బు ఎలా తగ్గిందో చెప్పరేం, అని రాజాగారు అడిగితే నరసయ్యగారు 'రోజూ వ్యాయామం చేస్తున్నాను. పూర్వంకంటె ఎక్కువగా దండాలూ, బస్కీలూ తీస్తున్నాను. దాంతో రోగానికి రోగం కుదిరింది.' అన్నారు. అందుకు రాజాగారు సంతోషిస్తూ 'చాలా సంతోషం' అన్నారు. అందుకు నరసయ్యగారు నిట్టూర్పు విడుస్తూ 'అలా అన్నారు బాగుంది రాజవైద్యుడూ, మీ పాలితులూ అన్నమాట అబద్ధం అయినందుకు కోపం రాలేదు. నాకు కొన్నాళ్ళుగా అదొక భయంగా ఉన్నది.' అన్నారు.

కొంతసేపు తర్వాత నరసయ్యగారు లేచి నిలబడి 'మరి నాకు సెలవు. నేను త్వరలో న్వస్థలానికి వెళ్ళాలని అనుకొంటున్నాను. ఆ ఏర్పాట్లు చేసుకొంటాను. అనుమతి ఇప్పించండి. అటు వెళ్ళి మళ్ళీ ఇటు రానేమో. అలా అనిపిస్తున్నది' అన్నారు

రాజాగారికి ఎడమకన్ను ఎక్కువగా అదరడం మొదలుపెట్టింది. నరసయ్యగారి మాటల ధోరణి ఆయనకు నచ్చలేదు. 'అవును అనంతగిరి వెళ్ళినప్పుడు కూడా ఆయన మాటలధోరణి అదోలా ఉన్నది' అనుకొన్నారాయన. నరసయ్యగారిని ఉండమన్నారు. తనదీ, నరసయ్యగారిదీ జాతక చక్రాలు తెప్పించి, జ్యోతిష్కులను పిలిపించి జాగ్రత్తగా పరిశీలించి, భవిష్యత్తు ఎలా ఉన్నదో చెప్పమన్నారు. జ్యోతిష్కులు నరసయ్యగారి జాతకం పరిశీలించి ఆయనకు పెద్దపులిలా భయపెట్టే వ్యాధి ఒకటి కన్పించిందనీ, అయితే అది చల్లగా జారుకొన్నదనీ, రాబోయే అయిదు సంవత్సరాలలో ఆయనకు రాజయోగం పట్టనున్నదనీ, ఆయన దృష్టి పూర్తిగా భగవంతునిపైకి మరలుతుందనీ చెప్పారు. రాజాగారికి ఎడమకన్ను మరీ ఎక్కువగా అదరింది. ఆయన భయపడుతూ తన విషయం చెప్పమన్నారు. జ్యోస్యులు పరిశీలన తర్వాత 'మీకు పూర్వంలాగే ముందుకూడా సుఖంగ గడచిపోతుంది. విశేషం ఏమీ లేదు' అన్నారు. నరసయ్యగారు ఆ మాటలు విని, నవ్వి, జోస్యులను నెమ్మదిగా పంపించివేసి, రెండు జాతక చక్రాలనూ పరిశీలించి 'అయ్యా వారు చెప్పింది నిజమే. చెప్పని విషయాలు నేను చెప్పకొంటాను. వారికి లేని ధైర్యం, చనువు నాకు ఉన్నాయి. త్వరలో మీ సంస్థానం పోతుంది. మహానగరాలలో ఉంటూ ఇతర రాకుమారులలాగానే ధనం విచ్చలవిడిగా ఖర్చుపెడుతున్న మీ కుమారులను పిలిపించి బాధ్యత వప్పగించండి. మనం ఇంతకుముందే — చాలాకాలం క్రిందటనే కొన్ని ఏర్పాట్లు చేశాం. వాటివల్ల మంచి ఆదాయం వస్తుంది. అవసరమైన మేరకు, పిలుపడినంతవరకు ముందుగా జాగ్రత్త

పడండి. తర్వాత మీ తరంవారిని ముందు తరాలవారు జ్ఞాపకం ఉంచుకొనేలా ఉత్తమ కార్యాలు చెయ్యండి. ఉదాత్తమైన విధంగా దాన ధర్మాలు చెయ్యండి. ఇక నా విషయం. నాకు స్థాన చలనం ఉన్నది. ప్రయాణ సన్నాహాలు చేసుకోక తప్పదు. రాబోయే అయిదు సంవత్సరాలూ నిశ్చింతగా గడుస్తాయి. అయితే మన జోస్యులు చెప్పినట్లుగా నాకు రాజయోగం లేదు. కాని అయిదు సంవత్సరాల తర్వాత రాజులకు మాత్రమే సంక్రమించేదేదో నాకు సంక్రమించవచ్చు.' అన్నారు నవ్వుతూ.

రాజాగారు చప్పున లేచి నిలబడి 'హాస్యానికైనా హద్దు ఉండాలి. కొన్నాళ్లుగా మీ మాటల తీరణి బాగా లేదు. మీరు ఇలా అనకూడదు. నాకు ఎడమ కన్ను అదురుతున్నది. అందుకే మన జాతకాలు చూపించాను సరే జరిగిందానికి చింతించి ప్రయోజనం లేదు. మీరు కొంత కాలం విశ్రాంతి తీసుకోండి' అన్నారు. ఆయన ముఖంలో కొంచెం కోపంకూడా కన్పించింది. ఆయనకు తనపట్ల ఎంత మైత్రీభావం ఉన్నదో నరసయ్యగారు గ్రహించారు. నరసయ్యగారు అనుకొన్న దానికంటె ఎక్కువ ప్రేమాభిమానాలు కన్పరిచారు రాజాగారు నరసయ్యగారు ఆ ఊరునుంచి బయలుదేరి వెళ్లేరోజున రాజాగారు ఆయనకు పెద్దమొత్తంలో ధనం బంగారునగలు, విలువైన ఆభరణాలు కానుకగా పంపారు.


* * *

ఎంతమంది ఎన్ని చెప్పినా నరసయ్యగారు మందు పుచ్చుకోలేదు. ఆయనకు గట్టిగా చెప్పడానికి ఎవరికీ ధైర్యం చాలలేదు. రాజాగారి దగ్గర కొలువు మానుకొని వచ్చిన తర్వాత ఆయన యోగిలా కాలం గడిపారు. కుటుంబ బాధ్యతలన్నీ ఆయన భార్య వహించవలసి వచ్చింది. ఆనాడు బలవంతం మీదనే వ్యాధి ఏమిటో తేల్చుకోడానికి ఒక్కసారి వైద్యాలయానికి వెళ్లారు. అక్కడి వైద్యులు పరీక్షించి అది పుట్టకురుపు వ్యాధి అనీ మందులు పుచ్చుకొని త్వరలో శస్త్ర చికిత్స చేయించుకొంటే నయం కావచ్చుననీ చెప్పారు. అంతే, మళ్లీ ఆయన ఆ వైద్యాలయం ముఖం చూడలేదు. ఆయన భార్య బంధుమిత్రులతో చెప్పించింది. కాని ఆయన వినలేదు. పైగా 'మీరెవరూ ఇంత ఇది కావలసిన పని లేదు. ఇది కుదిరే వ్యాధికాదు. ఎలా జరగవలసి ఉన్నదో అలా జరగనివ్వండి. అయిదు సంవత్సరాల క్రితం రాజాగారితో ఒక సందర్భంలో రాజులకు వచ్చేదేదో నాకు రావచ్చునని చెప్పుకొన్నాను అప్పుడు ఆయనకు కోపంకూడా వచ్చింది. మీ రెవరైనా ఆయనకు ఈ విషయం జ్ఞాపకం చేస్తే బాగుండు' అని నవ్వారు.

రాజాగారికి ఈ విషయాలన్నీ తెలిశాయి.

ఆయన కంట తడిపెట్టారు. వెంటనే నరసయ్యగారికి జాబు వ్రాశారు. 'మీరు విద్వాంసులు. తత్త్వవేత్తలు, శాస్త్రవేత్తలు. మాకు సన్నిహితులు, బహుకాలం మాకు సలహాదారులుగా ఉన్నారు. చాలా క్రిందటనే మీరు ముందు చూపుతో మా సంస్థానం పోయినా మా ఐశ్వర్యానికి లోటు రాకుండా ఉండేందుకు అనేక రకాల ఏర్పాట్లు చేశారు వివిధ పెద్ద నగరాలలో కట్టించిన భవనాల మూలంగా అద్దెలు బాగా వస్తున్నాయి. తోటల ఆదాయం పెరిగింది. మీరు మా పేరున ప్రారంభించిన వ్యాపారాలు మంచి అభివృద్ధిలోకి వచ్చాయి. ఇలా మాకు ఎంతో ఉపకారం జరిగింది. మా సంస్థానాన్ని ఇప్పుడు ప్రభుత్వం వశం చేసుకొన్నది. అయినా మాకు బెంగ లేకుండా ఉన్నది. భరణం ఎలగూ వస్తున్నది. దానితో నిమిత్తం లేకుండానే మేం పూర్వంలా దర్జాగా గడుపవచ్చు. మీరు చాలా నవ్వులుకూడానూ. అందువల్ల పట్టుదలలకు పోకండి. వైద్యం చేయించుకోండి. మీరు ఇక్కడకు వస్తే ఇటు నుంచి పట్నం వెళ్లి వైద్యం చేయించుకోవచ్చు. ఆ వ్యవహారం నేను చూస్తాను. ఆ విధంగా అయినా నాకు కొంత ఋణ విముక్తి కలుగుతుందేమోనని ఆశగా ఉన్నది. ఈ వ్యాధి మీకు రావలసింది కాదు ఇది ముదిరినకొద్దీ బాధ ఎక్కువ. మీరు భరించలేరు. నా మాట వినండి. జనన మరణాలు మీవంటివారి దృష్టిలో సామాన్యమైనవి. మీరు వాటికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వరు. కాని ఉన్నంత కాలం శరీర రక్షణకై ప్రయత్నించడం తప్పు లేదుకదా. మీరు యోగశక్తి సంపన్నులు. ఇక్కడ కొందరికి మీరు అతి రహస్యంగా ఇటువంటి వ్యాధులే నయం చేశారట. వారిప్పుడు భగవద్భక్తులు అయ్యారు. పోనీ ఆ మార్గంలో మీ శరీరానికి కలుగుతున్న బాధ నివారించుకోండి. నామాట వినండి, అంటూ వివరంగా వ్రాశారాయన. కాని నరసయ్యగారు రాజాగారి మాటకూడా వినలేదు.

ఆయన దగ్గర నుంచి జాబు వచ్చినప్పటి నుంచీ ఇంట్లో పోరు ఎక్కువ అయింది 'మహాప్రభూ నేను ఆ వైద్యాలయాలకు పోను. ఆ రకం వైద్యం చేయించుకోను. ఎలా జరగాలని ఉన్నదో అలా జరగనివ్వండి. ఉన్నన్నాళ్లు



స్వాధీన మృత్యువు

క్కాలా తెలియకుండి." అంటూ భార్యతో కదిమారు నరసయ్యగారు.

ఆయనకు బాధ క్రమంగా ఎక్కువ అయింది.

రెండు వారాలు గడిచాయి. ఆయన శరీరం బాగా కృశించి పోయింది రాజా గారికి జాబు వ్రాయడానికి ఆయన భార్య ఆయనను అనుమతి కోరింది. ఆయన అనుమతించారు. రాజాగారు వెంటనే వస్తున్నట్లు వ్రాశారు. ఆయన దగ్గర నుంచి అలా ఉత్తరం వచ్చిన రోజున ఉదయం నుంచి సాయంత్రం దాకా నరసయ్యగారు చాలా బాధ పడ్డారు అంతవరదాకా ఎవరిచేతా పరిచర్యలు చేయించుకోలేదు. భార్యను కూడా ఏ విధమైన పరిచర్య చెయ్యనీయ లేదు. కాని ఆ రోజు భార్యను దగ్గరకు పిలిచి బాధ ఎక్కువగా ఉన్నదని చెప్పి సకల ఉప చారాలూ చేయించుకొన్నారు. ఆ రాత్రి అంతా ఆయన మూలుగుతూనే ఉన్నారు. ఆ మరునాడు శనివారం.

ఆ రోజు నరసయ్యగారు ఉదయం నాలుగు గంటలకే నిద్ర లేచారు. గబ గబా స్నానాదికాలు పూర్తి చేసుకొన్నారు. త్వరత్వరగా సంధ్యావందనం, పూజ పూర్తి చేసుకొన్నారు ఆయన నవ్వుతూ తోటలోకి వెళ్లడం ఆయన భార్య చూచింది. ఆమె ఆశ్చర్యపడ్డది. 'ఇదేమిటి ఇంతలో ఇంత మార్పు వచ్చింది' అనుకొన్నది ఆవిడ.

నరసయ్యగారు నెమ్మదిగా తోటలోకి వెళ్లి వ్యాఘ్రచర్మం పరుచుకొని, దానిపై పద్మాసనం వేసుకొని కూర్చున్నారు అలా కూర్చుని ఆయన కళ్లు మూసు కొన్నారు.

అంతే ఆయన మళ్లీ కళ్లు తెరవ లేదు.


ఆ పూట తొమ్మిదిగంటలకు రాజా గారు హడావిడిగా నరసయ్యగారింటికి వచ్చారు నరసయ్యగారి భార్య ఆయనకు స్వాగతం చెప్పి, గాభరా పడవలసిందేమీ లేదని అన్నది. రాజాగారికి లోపల్లోపల ఏదో భయంగా ఉన్నది. నరసయ్యగారు తోటలో ఏకాంతంగా కూర్చుని ధ్యానం చేసుకొంటున్నారని విని ఆయన వచ్చే దాకా ఆగక, నెమ్మదిగా అక్కడకు వెళ్లారు. ఆశ్చర్యపడుతూ దూరంగా నిల బడ్డారు రాజాగారు. నరసయ్యగారు ధ్యాన నిమగ్నులై ఉన్నట్లు కన్పించారు. కొన్ని నిముషాలు పరిశీలనగా చూచాక ఆయనకు అనుమానం కలిగి దగ్గరకు వెళ్లారు. అక్కడ ఎవరో స్పష్టంగా ఏదో మంత్రం ఉచ్చరిస్తున్నట్లు అనిపించింది ఆ వాతా వరణం అంతా ఎంతో ప్రశాంతంగా, మంత్ర ప్రభావితంగా కన్పించింది కొన్ని క్షణాల తర్వాత మంత్రోచ్చాటన ఆగి పోయినట్లు, ఆ వాతావరణం అంతా నిశ్శబ్దత ఆవరించినట్లు అనిపించింది. రాజాగారు నెమ్మదిగా ఆయన ముందుకు వెళ్లి పేరుపెట్టి పిలిచారు ఆయన పలక లేదు. పైగా మనిషిలో ఎక్కడా ఏ కద లికా కన్పించలేదు. రాజాగారు నెమ్మదిగా ఆయన్ను స్పృశించారు అప్పుడు తెలి సింది ఆయన శాశ్వతంగా కన్నుమూశా రని.

నరసయ్యగారు కొద్ది నిముషాంక్రితం కావాలని కోరుకొనే అలా ప్రాణత్యాగం చేశారని అనిపించింది రాజాగారికి. 'యోగ సాధన మూలంగా ఇది సాధ్యమేకదా. ఆయన స్వాధీన మృత్యువు.' అనుకొంటూ వెనుతిరిగి నెమ్మదిగా ఇంట్లోకి వెళ్లి అందరితో ఆవిషయం చెప్పారు.

రాజాగారు నరసయ్యగారికి దగ్గరఉండి రాజమర్యాదలతో అంత్యక్రియలు జరిపిం చారు ఆ సందర్భంగా ఎంతోమంది బ్రాహ్మణులను పిలిపించి పెద్ద ఎత్తున దానాలు చేశారు.

నరసయ్యగారి భార్యను ఎవరూ ఓదార్చ లేకపోయారు. రాజాగారు కూడా ఆమెను ఓదార్చడానికి ప్రయత్నించి విఫలులు అయ్యారు. ఆయన వెళ్లిపోయేరోజున ఆవిడను పిలిచి 'అమ్మా మీరు ఇలా దుఃఖపడి ప్రయోజనం లేదు అంత స్వచ్ఛంగా, నిర్లిప్తంగా, అంతహాయిగా జీవితం గడిపిన మనిషికి ఇల్లాంటి కష్టం వచ్చింది. కర్మ అనండి, అదృష్టం బాగాలేక అనండి రాకూడని జబ్బు వచ్చింది. అయితే అదృష్టం బాగ ఉన్నది కనుకనే ఎక్కువ బాధ పడ కుండా వెళ్లిపోయారు. పులిని ఎదుట కావాలనుకొన్నంతసేపు నిలిపి ఉంచగలడు. కావాలనుకొంటే మృత్యువును కూడా వారించగలడాయన. ఇటువంటి వ్యాధులే వచ్చి మృత్యుముఖంలో చిక్కుకొన్న ఒకరిద్దరికి ఆయన మాకు ఎవరికీ తెలియకుండా తన శక్తి ధారపోసి వ్యాధి నయం చేసి, వారిని కాపాడారట మమ్మల్ని అందర్నీ భక్తి మార్గంలో పెట్టడానికి ఆయన అలా చేశారని నాకు ఇప్పుడు తెలిసింది. కర్మ ఎలా ఉంటే అలా జరగనివ్వాలను కొన్నారు. తన విషయంలో ఆయనకు అన్నీ తెలుసు. కనుకనే ఆయన ఇలా ప్రవర్తించారు. మీ కుటుంబానికి ఏకొరతా రాకుండా నేను చూస్తాను' అన్నారు.

రాజాగారు స్వస్థలానికి వెళ్లినతర్వాత, కొంతమంది విద్వాంసులనూ, తత్వవేత్త లనూ పిలిపించి నరసయ్యగారి మరణం విషయంలో తనకు కలిగిన అభిప్రాయా లను గురించి చర్చించారు. ఫలితంగా ఆయన ప్రాణత్యాగం ధర్మసమ్మతమేనన్న అభిప్రాయం దృఢపడ్డది. అంత సునా యాసంగా, సుఖంగా ప్రాణం పోవటం కూడా గొప్ప అదృష్టమే నాకూ అటు వంటి అదృష్టం కలిగితే బాగుండును అనుకొన్నారు రాజాగారు చాలా సార్లు. ●




ప్రగతికి వెలుగుబాటలు వేసే మహత్తర శక్తి



ఇండియామాన్

డీసెల్ యింజన్లు



ఉత్తమమైన కొనుగోలు 'ఇండియామాన్' ఎందువల్లనో తెలుసా?

★ ఆకర్షణీయమైన ధర – డబ్బుకు మీ కిచ్చే విలువ

★ మన్నిక – స్తంభీభూతమైన ఆటోమేటిక్ ల్యూబ్రికేషన్ పద్ధతిన మీ యింజన్లు నిరాటంకంగా పనిచేస్తాయి

★ వెంటనే పనిచేయును – పని ప్రారంభించుటకు క్షణాల వ్యవధి చాలును

★ ఇబ్బంది కలిగించదు – తక్కువ బరువైనది, నిర్మాణము కలిగిన యీ యింజను మీకు ఎలాంటి యిబ్బంది కలిగించదు

★ ఖర్చుతక్కువ – ఒక జత ఎద్దులకయ్యే ఖర్చు కన్నా 'ఇండియామాన్' పోషణకు అయే ఖర్చు చాలా తక్కువ. ఇతర తయారీ డీసెల్ యింజన్లకన్నా యిది చాలా తక్కువ ఖర్చుతో పనిచేయును

★ స్పేర్‌పార్టులు, అమ్మకం అనంతరం సేవలు: న్యాయమైన ధరలకే స్పేరు భాగములు అన్నిచోట్ల లభించును. కంపెనీలో శిక్షణపొందినవారు మీ యంత్రం బాగోగులు చూస్తారు - సేవచేస్తారు.


తయారీ
కిర్లోస్కర్ ఆయిల్ యింజన్స్ లిమిటెడ్, పూనా.
పారీ అండ్ కంపెనీ లిమిటెడ్ వారి
ప్రత్యేకమైన సూచనలతో తయారీ!

ఇతర వివరాలకు సంప్రదించండి

పారీ & కో. లిమిటెడ్

హెడ్ ఆఫీసు: మదరాసు

బ్రాంచీలు – కలకత్తా – బొంబాయి – ఢిల్లీ



జరిగిన కథ

రాధాకృష్ణ పెళ్ళయేసరికి పార్వతి గర్భవతి. ఆమె తప్పనిసరిగా రుక్మిణిని ఆశ్రయించవలసి వస్తుంది. బిడ్డని కని పార్వతి కూడా కన్ను మూసింది. ఆ పిల్ల మాధవి. రుక్మిణి దగ్గర వ్యథని పడరానిపాట్లు పడ్డది కళ్ళారా చూసిన పరమేశ్వరి మాధవిని తనతో తీసుకు వెళ్ళిపోయింది. శ్యామల రాధలతోపాటు మాధవిని కూడా కన్నకూతురిలాగే పెంచింది. మాధవి ఉద్యోగం చేస్తూ వచ్చిన జీతాన్ని శివశాస్త్రికి ఇవ్వడం ద్వారా ఆతని ఒభిమానానికి కొంత పాత్రురాలు కాగల్గింది. మధు ఆ యింట్లో కొత్తగా అద్దెకు వచ్చాడు. రాధ ఆతనితో పరిచయం పెంచుకుంది.

3

తను ఉదయం కంపెనీకి వెళ్ళబోయే ముందు చెత్తకుండీలా చిందరవందరగా తయారుచేసి సాయంత్రం వచ్చేసరికి శుభ్రంగా సర్ది ఉండటం మధుకి ఆశ్చర్యం కలుగుతోంది — సాయంత్రం తను వచ్చి రాగానే, టీ అందిస్తున్న రాధే గదినికూడా శుభ్రం చేస్తుండవచ్చని అనుకున్నాడు—

ఆ రోజు రాధ టీ కప్పుతో రాగానే టీ అందుకుని 'థాంక్స్ ! మీరు నాకోసం చాలా శ్రమపడుతున్నారు'— అన్నాడు—

'శ్రమేముందండి ! మాధవి టీ తయారుచేస్తుంది—కప్పులో పోస్తుంది— నేను తెస్తున్నాను— అంతే !'

'ఈ టీ మీ మాధవి తయారుచేస్తున్నారన్న మాట !'

'కాకపోతే ఇంకెవరు తయారు చేస్తారు? మా అమ్మకెప్పుడూ ఏదోపని— మా అక్కయ్య తన పుస్తకాల్లో అక్షరాలలో మునిగి తేలుతూ ఉంటుంది — నాకు వంటిల్లంటే చిరాకు—'

'మీకు వంటిల్లంటే చిరాకా? మరి, ఆ వంటలమీద వ్యాసాలన్నీ ఎలా రాసారు?'

పకపక నవ్వింది రాధ—

'అవా? మా పక్కింటి జానమ్మగారి నడిగి రాస్తాను — ఆవిడకి వంటలొచ్చు రాయటంరాదు — నాకు రాయటం వచ్చు వంటలు రావు—అందుకని ఆవిడ వంటలు చేస్తారు — నేను వంటలమీద వ్యాసాలు రాస్తాను—'

'బాగుందండీ ! మరి ఇంటి శుభ్రత మీద వ్యాసాలు ఎవరినడిగి రాస్తారూ?'

'అవి ఎవరినీ అడగలేదండీ ! అదంతా నా స్వంత ఆలోచనే !'

'అయితే మీకు ఇల్లు శుభ్రంగా ఉంచటం చేతనవు నన్నమాట ! ఏరోజుకారోజు నాగది శుభ్రం చేస్తున్నది మీరేనా?'

'ఛ ! నేనలాంటి వెధవ పనులు చేస్తానా? ఇల్లు సర్దటం అంటే నాకు తలనొప్పి...'

'మరి, మీరే స్వయంగా ఇంటి శుభ్రత గురించి వ్యాసాలు రాస్తున్నారుగా !'

'అప్పుడు — కాగితం కలం చేతులో పట్టుకోగానే థాట్స్ అలానే వస్తాయి— మనసులోనికి అందంగా అలంకరించబడిన ఇల్లు వచ్చేస్తుంది — దాన్ని భావించుకుంటూ ఏదేది ఎలా ఉంటే అందంగా, ఏ వస్తువు ఎక్కడవుండాలో సీరియస్‌గా ఆలోచిస్తూ వ్యాసం రాసేస్తాను—వ్యాసం పూర్తయ్యాక అంతసేపు ఆలోచించి నీరసం వస్తుంది — ఒక కప్పు వేడివేడి కాఫీ తాగి పడుకోవాలనిపిస్తుంది— ఇక నా గది ఎంత చిందరవందరగా ఉన్నా లేవబుద్ధెయ్యదు— అంతగా మరీ చిరాగ్గా ఉంటే ఇంట్లోంచి పోయి ఏ పార్కులోనో కూర్చుంటాను కొత్త థాట్స్ కోసం— నాకు గది శుభ్రంచెయ్యటానికి ఓపికెలా ఉంటుంది చెప్పండి?'

'బాగుందండీ !'

ఏమిటి? నా వ్యాసమేనా? మీరు చదివారా?'

'వ్యాసం కాదండి —మీ ఉపన్యాసం— పాపం, చాలా శ్రమపడ్డారు — డాన్స్ ప్రోగ్రాం కెళుతున్నాను — మీరూ వస్తారా?'

'ఓ ! యస్. తప్పకుండా !'

నిముషాలలో తయారయి రాధ మధుతో బయలుదేరింది — రాధతో కలిసి డాన్స్ ప్రోగ్రాం చూస్తున్నా తన — గదినంత శ్రద్ధగా సర్దుతున్నది ఎవరా అనే ఆలోచన పోలేదు మధుకి—

[illegible]
రోజూ అయిదింటికి కాని రాని మధు మూడింటికే వచ్చి మంచంమీద పడుకున్నాడు—

మాధవి చీపురుకట్టతో లోపలికొచ్చి కిటికీ తలుపులు వేసేస్తోంది—

గబుక్కున లేచి కూర్చున్నాడు మధు—

'క్షమించండి—మీ ఉద్దేశం నాకర్థం కావటం లేదు—' అదిరిపడి వెనక్కు తిరిగింది మాధవి — చేతిలోంచి చీపురు కట్ట జారి క్రిందపడింది—

'మీరు...మీరు...మీరు అయిదుగంటలదాకా ఇంట్లో ఉండరనుకున్నాను?'

'ఈ దెబ్బలాట చాలా బాగుంది—ముందు కాస్త ఆ తలుపు తెరిస్తే సావకాశంగా వివరిస్తాము—'

ఒక్క క్షణంలో తనున్న పరిస్థితి అర్థమయింది మాధవికి — అజ్జతో క్రుంగిపోయి గబుక్కున తలుపుతీసి బయటకు వెళ్ళిపోబోయింది—

చటుక్కున అడ్డునిలిచాడు మధు—

'అయిదు కాకుండా వచ్చినందుకు సంజాయిషి అడిగారుగా! విని వెళ్ళండి—ఇవాళ జ్వరంగా ఉండి, పర్మిషన్ తీసుకుని వచ్చేసాను — అందుకే అజ్ఞాతంగా నాకు సేవచేస్తున్న ఆ మృత మూర్తి దర్శనం లభించింది—'

మాధవి ఒక్కక్షణం కనురెప్పలెత్తి అంతలో వాల్చుకుని 'వెళ్ళనివ్వండి—' అంది—

'అయితే, నా పరోక్షంలో నా యింటిని పరిపాలిస్తున్నారన్నమాట! నేనింత అదృష్టవంతుడినని నాకే తెలీదు—'

'ఏమిటండీ ఈ మాటలు? లేవండి...'

'లేకపోతే, అధీశ్వరిలాగ నన్నే 'ఎందుకొచ్చారని ప్రశ్నించగలరా?'

తన కళ్ళలోకి చూస్తున్న అతని చూపులను ఎదుర్కోలేక ఉక్కిరి బిక్కిరయిపోతూంది మాధవి—

'మా ఇంట్లో అందరి గదులూ నేనే శుభ్రం చేస్తాను—అందుకనే ఇదీ శుభ్రం చేసాను—అంతే!'

'పోనీయండి! నన్నూ మీలో ఒకడిగా చేర్చుకున్నారన్నమాట! అంతకన్నా ఏం కావాలి?'

తనిలా దొరికిపోతున్నందుకు మాధవి



[smudged line] తప్పించుకోవాలో తెలియక తికమక పోతుంటే, 'హలో! మధూ!' అంటూ ప్రవేశించింది రాధ — మాధవి తప్పించుకుని లోపలికి పారిపోయింది—'

'ఇవాళ పెందలాడే వచ్చేశారేం?'

'కాస్త జ్వరం తగిలినట్లనిపించింది—ముందుగా వచ్చేసాను—'

'జ్వరమా! అలే! డాక్టర్‌కి చూపించుకున్నారా?'

'ఆ! ఏదో కొద్ది నలతం — అదే తగ్గిపోతుంది—'

'అయితే ఫరవాలేదు—మనం కులాసాగా కబుర్లు చెప్పుకోవచ్చు—'

మధు ప్రాణం ఉసూరుమంది—అతనికి విశ్రాంతి తీసుకోవాలని ఉంది. రాధనెలా వదిలించుకోవాలి? తనంత తాను అర్థం చేసుకోదు — కటువుగా చెప్తే కష్టపెట్టుకుంటుందేమో?

'నేను కొంచెంసేపు పడుకుందామనుకుంటున్నాను—'

'పడుకోండి — నేనిలా కుర్చీలో కూర్చుని మాటాడతాను—'

'నాకు మాట్లాడే ఓపిక లేదనిపిస్తోంది—'

'ఫరవాలేదండీ! ప్రశ్నలూ సమాధానాలూ అన్నీ నేనే చెప్పేసుకుంటానుగా! మీరు 'ఊఁ' అనండి చాలు!'—

'అయితే సరే! కూర్చోండి—'

అపరాజిత

'ఇవాళ మేం ప్రఖ్యాత రచయిత్రి శ్రీమతి కాంతికిరణ గారిని కలుసుకున్నాం!'

'ఊఁ!'

'పేరుబట్టి ఆవిడ చాలా మోడరన్ అనుకుంటున్నారు కదూ? మేము అలాగే అనుకున్నాం— కానీ, ఎంత పూర్వతత్వం మనిషనుకున్నారూ? ఆశ్చర్యంగా లేదూ?'

'ఊఁ!'

'ఉంటుంది లెండి—మాకంతటికీ చాలా ఆశ్చర్యం కలిగించింది — మాంచి రివల్యూషనరీ స్పిరిట్ ఉంది ఆవిడ నవల్లో—ఆవిడ చిత్రించే స్త్రీ పాత్రలు ధైర్యంగా తమ ఆశయాలకోసం భర్తలతో దెబ్బలాడి ఇళ్ళు విడచి పోతుంటే, మేమూ అలాగే మా వ్యక్తిత్వంతో నిలబడాలని మనసు ఉద్వేగంతో కొట్టుకుపోతుంది — అంతగా అయితే సంసారమయినా వదులుకొని మా వ్యక్తిత్వాలు నిలబెట్టుకోవాలన్నంత పట్టుదల కలుగుతుంది—'

'ఊఁ!'

'ఇవాళ ఆవిడని అడిగేశాం! 'ఇంత చక్కని కథలు ఎలా వెయ్యగలుగుతున్నారండీ?—' అని — ఆవిడ ఏం చెప్పిందో తెలుసా?'

'ఊఁ!'

'మా భర్తగారి సహకారంతో ఇంతటి రచయిత్రిని కాగలిగాను — ఆయన ప్రోత్సాహం లేకపోతే నేనసలు రచయిత్రిని కాగలిగేదాన్ని కాదు—అని......'

'ఊఁ!'

'నవ్వరేమండీ!—ఇక్కడ నవ్వాలి...'

మధు నవ్వాడు—

'మీ రచనలు చదివి మా మనసులు వికసిస్తున్నాయి—ఈ మొగవారి దౌష్ట్యాన్ని మేమింక సహించం—మా భర్తలు, మా వ్యక్తిత్వాన్ని గుర్తించకపోతే, సంసారం వదిలేస్తాం, కాని బానిసల్లా పడి ఉండం' అని అన్నాం—ఆవిడేం చెప్పారో తెలుసా?'

'ఊఁ!,

'మీరు ఊహించలేరు లెండి—తొందర పడకండి — నా కథల్లోలా మీ భర్తలకి తర్వాత పశ్చాత్తాపం కలిగితే పరవాలేదు—కాని, లేకపోతే మీ గతి ఏంకావాలి, అంచేత జాగ్రత్తగా ఆలోచించి, మీ భర్తలు తర్వాత పశ్చాత్తాప పడగలరనుకుంటే, ఎదిరించి విడిపొండి—అప్పుడు మీ వ్యక్తిత్వం బాగా రాణిస్తుంది — మీ భర్త మొండిఘటం అనుకుంటే మాత్రం ఎలాగో సర్దుకుపోండి — ఎందుకంటే ఒంటరి బ్రతుకు ఆడది భరించలేదు—కష్టమో, సుఖమో సంసారంలో ఇమిడిపోవటమే స్త్రీకి సహజం'—అని చెప్పారు...'

రాధ ఇంకా ఏదో మాట్లాడబోతుండగానే డాక్టర్ వచ్చాడు లోపలికి—

'ఇక్కడ జ్వరం ఎవరికండీ?'

మధు ఆశ్చర్యంగా 'నాకే! మిమ్మల్నెవరు పంపారు?' అన్నాడు.

రాధ అందుకుంది—


'ఇంకెవరు? మాధవి పంపి ఉంటుంది. ఈ ఇంట్లో ఎవరికాలో ముల్లుగుచ్చుకున్నా మాధవి ప్రాణాలు విలవిల్లాడ్తాయి—సరే! నే వెళ్తాను — నాకు కొంచెం పనుంది—లేకపోతే కూర్చునేదాన్నే! ఏమీ అనుకోరుగా! వెళ్ళనా? పోనీ, కూర్చోనా?'

'ఏమీ అనుకోను—వెళ్ళిరండి—'

డాక్టర్ మధుని పరీక్ష చేసి ఏవో మాత్రలిచ్చి వెళ్ళిపోయాడు.

'మా...ధ...వి!' మనసారా అనుకున్నాడు మధు—

* * *




రాత్రి ఎక్కడ గడుపుదామని మీ ఉద్దేశం?

మీ కిసి దేశస్థ మీద తీయని రాత్రి గడపి, ప్రొద్దున్నే హాయిగా బోయింగ్ ఎక్కి, ప్రొద్దు గ్రుంకేసరి కుండే లండన్ చేరుకోవాలని ఉద్దేశిస్తున్నారా!

లేదూ! ఒక బోయింగ్‌లో వెచ్చగా, హాయిగా నిద్రపోయి, మరుసటి రోజు పగలు లండన్ నగరంలో దని చూచుకొందామని అనుకొంటున్నారా. మేము దేనికైనా "ఓకే" అంటాము.

[illegible]



ఎయిర్-ఇండియా

సహకారముతో : బి.ఓ.ఎ.సి. మరియు క్వాంటాస్

దగ్గా? పెప్స్

దగ్గు, గొంతుకనొప్పికి
అద్భుతంగ పనిచేయు నివారిణి

ఒక పెప్స్ బిళ్ళను నోటిలో కరగనీయండి. అప్పుడు క్షేమమైన, ఉపశమనకారకమైన ఓషధుల పొరములు వెంటనే పనిచేయనారంభిస్తాయి. ఈ పొరములు మీ శ్వాసతో కలిసిపోయి. మీ గొంతుకను, ఊపిరి తిత్తులను ఉపశమనపరుస్తాయి. మీకు దగ్గు వచ్చినప్పుడు, గొంతుక నొప్పి పెట్టినప్పుడు, శేక జలుబు చేసినప్పుడు అవి ఎంతో సమర్థంగ పనిచేస్తాయి; సుఖకరంగా ఉంటాయి.

పెప్స్ 50 ఏళ్ళకు పైగా నమ్మబడిన దగ్గు నివారిణి

PEPs for COUGHS COLDS

R.S.
DAYAL
INK REGD.
దయాళ్ ఇంక్
BEST FOR ALL PENS
DAYALBAGH INK FACTORY
KAKINADA

అపరాజిత

'జ్వరంవస్తే డాక్టర్లను పంపే వాళ్ళున్నారు కాని పత్యం వండిపెట్టే వాళ్ళులేరు. నాకా హోటల్ మెతుకులే గతి' నూతిదగ్గర నీళ్ళు తోడుతోన్న మాధవికి వినిపించేలా స్వగతం పలికాడు మధు—మాధవి ఆ మాటలు విందో లేదో తెలీదు కాని వంచిన తల పైకెత్తలేదు

తొమ్మిది గంటలకల్లా చిన్న టిఫిన్ కారియర్లో బీరకాయ కూర, కారప్పొడి, చారు అన్నీ సర్ది అతని గదిలోకి తెచ్చింది మాధవి.

చిరునవ్వుతో మాధవిని చూసి పలకరించబోయేటంతలో కారియర్ బల్లమీదుంచి గిర్రున తిరిగి వెళ్ళిపోయింది. సాయంత్రం వచ్చాక మధు గదిలోకి వచ్చి ఆ కారియర్ తీసికెళ్ళిపోయింది మళ్ళీ నింపి తీసుకు రావడానికి — తీరా విప్పి చూస్తే అన్నీ పెట్టినవి పెట్టినట్లే వున్నాయి—కొయ్యబారిపోయింది మాధవి. అంతకు ముందున్న చిరునవ్వు చెదిరి పోయి ఎందుకో తనకే తెలియకుండా బావురుమని ఏడ్చింది — కొంత సేపటికి తెప్పరిల్లి ఆ కారియర్లోవన్నీ ఖాళీ చేసి మళ్ళీ నింపి తీసికెళ్ళింది మాధవి మధు పుస్తకం చదువుకుంటూ కూర్చున్నాడు. మాధవి రాక గమనించికూడా వంచిన తల ఎత్తలేదు. కారియర్ బల్లమీద పెట్టి మౌనంగ వెనక్కు తిరగబోయిన మాధవి కొంచెంసేపు నిలబడింది అప్పటికీ మధు తలెత్తలేదు.

'కారియర్ తెచ్చాను' అంది వణుకుతోన్న గొంతుకతో.

అప్పటికి తలెత్తి మాధవి వంకే చూసి 'ఏమిటి?' అన్నాడు మధు

'మీరు పొద్దున్న తినలేదు— యిప్పుడయినా తినండి—' అంది మాధవి కళ్ళలో నీళ్ళు తిరిగిపోతుండగా నిగ్రహించుకొంటూ. ఆ కన్నీటి పొరల్లోవంక ఉదారంతో చూస్తూ 'ఎప్పుడయినా చెప్పారుగా తింటాను—' అన్నాడు చిరునవ్వుతో ఆర్ద్రంగా.

మాధవి తన కళ్ళని పెద్దవి చేసింది.

'పొద్దున్న నేను చెప్పలేదని అనలేదా?' ఆశ్చర్యంగా అడిగింది.


ఒకే ట్యూబుతో ఐదు రకాల ఫినిష్‌లు!
□ వివిధోపయుక్తమైనది — ఒక ట్యూబును వివిధ అప్‌కొలైట్ బేస్ పెయింట్లతో వాడవచ్చును. వెంటనే మీకు నచ్చిన ఫినిష్‌లు — అద్దము వంటి మెరుగు, మందమైన మెరుగు, మేట్ (తళతళలాడని) మెరుగు, హేమర్, మెటాలిక్ వంటి ఫినిష్‌లు — వస్తాయి.
□ వీటికి అప్‌కొలైట్ బేస్ పెయింట్లను ఎంచుకోండి: సింథెటిక్ ఎనామిల్, అక్రిలిక్ ఎమల్షన్, డెకోప్లాస్ట వాల్ ఫినిష్, సింథెటిక్ మేట్, హేమర్ మరియు మెటాలిక్ మరియు అక్రిలిక్ వాషెబల్ డిస్టెంపర్.
□ కావలసిన రంగు తక్షణమే తెచ్చేది మేజిక్‌టచ్.
మేజిక్‌టచ్
కావలసిన రంగును తక్షణమే తెచ్చేది
Apcolite
majiktouch
ఎక్కడ రంగు కావలెనో
అక్కడ
ఏషియన్ పెయింట్స్
ఏషియన్ పెయింట్స్
LPE-AIYARS. A 192A TEL

'చాలా వాటికి తెలిస్తా, అక్కడ పెట్టి పోతే ఎవరి కనుక్కోను?'

'మీకు సంకోచ మెక్కువ. నిజమే! అమాత్రం అపరాధానికి యింత శిక్షా?'

కన్నీళ్లను నిగ్రహించుకున్నా కంఠ స్వరంలో బాధను దాచుకోలేక పోయింది మాధవి.

'నేను అన్నం తినక పోవటం మీకు శిక్షా?'

'ఎంతో అభిమానంతో మీరు తినాలని చేసినప్పుడు తినకపోవడం శిక్ష కాదూ?'

'అభిమానంతో 'నేను తినాలని' చేసారా?'

అపరాజిత

అప్రయత్నంగా తన నోట వెలువడ్డ మాటలు మధు నోట పునరుక్త మయ్యే సరికి వాటి అర్థం తెలిసి లజ్జాభారంతో మాధవి తల భూమిలోకి దిగిపోయింది.

అక్కడ నిలబడలేక వెళ్లబోయి గుమ్మం దగ్గిర ఆగి—'త్వరగా తినండి—చల్లారిపోతుంది' అంది.

'ఎవరైనా వడ్డిస్తే వెంటనే తినబుద్ధి అవుతుంది — లేకపోతే ఏమో! ఎప్పుడు తింటానో?' కొంటెగా మాధవి ముఖం లోకి చూస్తూ అన్నాడు.

మాధవి కొంచెంసేపు గుమ్మం దగ్గిర ఆగిపోయింది. తర్వాత విసుగ్గ ముఖం పెట్టి 'రండి వడ్డిస్తాను'—అంటూ ఆ బల్లమీదే అతని కంచం కడిగి పెట్టి గ్లాసులో మంచినీళ్లు కూడా పెట్టింది.

మధు మాధవి ముఖంలోకి చూస్తూ 'వడ్డించేవాళ్లు చిరునవ్వుతో వుండక పోతే నాకు తిన బుద్ధి వెయ్యదు—' అన్నాడు.

ఫక్కున నవ్వింది మాధవి.

'మీరు చాలా అల్లరి చేస్తున్నారు—'

'కాదు, రాదు! నేను చాలా బుద్ధిమంతుణ్ణి—మీరు తినమంటే తింటాను—మానెయ్యమంటే మానేస్తాను—'

'గొప్పవారు—ముందు అన్నం తినండి. ప్రొద్దుటినుంచీ ఏం లేకుండా వున్నారు.'

అప్పటికీ మధు భోజనానికి రాలేదు—

'అబ్బ! ఇంకా ఏమిటండీ!'

'రేపు సాయంత్రం పార్కులోకి వస్తానంటే...'

'హమ్మ బాబోయ్! నా వల్లకాదు...'

మధు మూతి ముడుచుకు కూర్చున్నాడు.

'ముందు అన్నం తినండీ—'

'నాకు ఆకలిగా లేదు—'

మాధవి కోపంగా కనుబొమలు ముడుచుకుంది.

'తింటే తినండి — మానేస్తే మానెయ్యండి—నన్ను వెళ్లిపొమన్నారా?'

గంభీరంగా అంది.

మధు కాస్త జంకాడు.

'ముందు మీరా గంభీర్యపు ముసుగు తీసెయ్యండి—అదుంటే నేను భాష మర్చి పోతున్నాను—'

'ముసుగా?'

'కాదా? కనుబొమలు ముడుచుకోగలరు కాని, నవ్వే కళ్లను ఏం చెయ్యగలరు? కటువైన వాక్యాలు కూర్చుకోగలరు కానీ, కంఠంలో మాధుర్యం ఎక్కడ దాచగలరు?'

పకపక నవ్వింది మాధవి.

'ఇంతకూ తింటారా, లేదా?'

'మీరు వస్తారా రారా?'

'అబ్బ! వస్తాలెండి—ముందు అన్నానికి రండి—' కొసరి వడ్డిస్తూంటే సుఖంగా భోజనం ముగించాడు మధు.

(ఇంకావుంది)

ధురదని తరమండి!

PDSADL 1274TE

అమృతాంజన్ డెర్మల్ ఆయింట్‌మెంట్

ఎక్సిమా • తామర • గజ్జి

వీటిని సురక్షితంగా, శీఘ్రంగా, చక్కగా బాగుచేస్తుంది.

ఇది అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారీయే అని గుర్తుంచుకోండి!



వారఫలం

20-3-1970 శుక్రవారం మొదలు
26-3-1970 గురువారం వరకు

మేషం: వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలి స్తాయి. రావలసిన డబ్బు మీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. నూతన విషయాలను తెల్సుకొంటారు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

వృషభం: కొన్ని వ్యవహారాల్లో ఆదాయంకంటె అదావుకి అధికంగా ఉంటుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— బంధువులకు సహాయం చేస్తారు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం: వ్యాపార విస్తరణ ప్రయత్నాలుబాగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

కర్కాటకం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగా ఉండుటాయి. ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరుతాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

సింహం. వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. అనుకూల వార్తలను వింటారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కన్య: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధికవ్యయం జరుగుతుంది.

తుల: వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో తిరిగి వృత్తివ్యాపారాల్లో అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

వృశ్చికం: అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం ఆఖరులో మీరు ప్రయోజనం లేని శ్రమకు గురికాగలరు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

ధనుస్సు వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు. వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరుతాయి.

మకరం: కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ఆందోళన కలుగుతుంది. వారం మధ్యలో వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.


కుంభం: ప్రయత్నించిన ప్రతిపని సులువుగా నెరవేరుతుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వృత్తిలో యేవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను అనుకూలమైన మార్పులు వస్తాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మీనం: వ్యాపారంలో పాటివారితో పోటీ పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం ఆఖరులో నమ్మిన వారివల్ల ఇబ్బందికి గురికాగలరు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

—మహేష్





నాకు నువ్వూ నీకు నేనూ

అవసరాల రామకృష్ణారావు

చిక్కగా అల్లుకున్న తురాయిచెట్టు నీడకింద, చలచల్లని గాలులు వీస్తున్న చెరువుగట్టున కూచున్నాను. అయితేనేం, నేను కూచున్న సిమెంటు బెంచీలో ఎంత మార్పు వచ్చిందో నాలోనూ అంతే. పొరపాటు, అలా నిశ్చలంగా ఉండిపోగల శక్తే ఉంటే క్షణక్షణం నా బుర్ర వేడెక్కిపోడం దేనికి!

అయినవారందరికీ కొద్దిసేపైనా దూరంగా ఉండి అన్నీ మరచిపోదామని ఈ చోటుకి వచ్చాను. అదీ పొరపాటే. ఆ ఆలోచనలు నన్ను విడిచాయా! అన్నిటికన్న చిత్రమేమిటంటే నేను ప్రస్తుతం పరిగెత్తి పారిపోదామనుకుంటున్నది నా ప్రాణమిత్రుడినుంచి! అందులో అలాంటి ఇలాంటి సందర్భంలో కాదు. నామటుకు నేను 'ఒరే, పీకలు తెగిపోయే పని ఒకటి నీవల్ల చక్కబడవలసి ఉంది, వెంటనే రైలెక్కు' అనే ధోరణిలో ప్రత్యేకించి పిలిపించి కొంపకి కొరివి తెచ్చిపెట్టుకున్న వ్యవహారం యిది!

అవును, అలాగే ఉంది విశ్వం వాలకం. వాడిలో మార్పు వస్తుందని ఆశించడమేమిటీ బుద్ధితక్కువ కాకపోతే! వచ్చిందగ్గర్నుంచి ఒక్కలా ఉంది వాడి ప్రవర్తన. ఎందుకు పిలిపించానో చెబితే మాత్రం ఏడుపుమొహం పెట్టుకుని విన్నాడు, అదెంత కాదు! అంతే, మరి ఆ ఊసెత్తడు. 'ఏంరా మా అబ్బాయితో ఆ విషయం గట్టిగా చెప్పేవా?' అంటే

తప్పదనుకు, కాదంటే [illegible] చెప్పినట్టు ఊరుకుంటాడు. పాపం తీరుబడి లేదు కాబోలు!

విజమే, వాడెక్కడ తీరుబడా ఇలా ఈ చెరువు ఒడ్డుకి వచ్చేముందు నేను జాగ్రత్తగా గమనించాగా, ఎంత ఊపిరి సలపకుండా ఉన్నాడని! పెరట్లో పిల్లలందరూ ఏదో ఆడుకుంటున్నారు. క్రికెట్ కాబోలు, కర్మ! వికెట్ల బదులు పెద్ద పీట ఒకటి నిలువుగా గోడకి జారబెట్టారు. కొబ్బరిమట్ట బ్యాటుగా ఉపయోగిస్తున్నారు. గుడ్డతో ఉండచేసి గట్టిగా చుట్టబెట్టి నాలుగు కుట్లు వేసి మా ఫ్రండుగారే బాల్ తయారు చేశాడు. ఇంక ప్లేయర్సు ఎవరని అడగరేం? పొరుగింటి యిద్దరు ఆడపిల్లలు, పది పన్నెండేళ్ల వాళ్లకూడా ఛాన్సు యిచ్చారు. అక్కడితో ఊరుకున్నా అదో మోస్తరు. వాళ్లతో కొచ్చిన ఆరేళ్ల తమ్ముడు తమూ ఆడతానని ఏడిస్తే వాణ్ణి 'పులుసులో ముక్క' చేసి అప్పుడప్పుడు వాడిచేత కూడా బ్యాట్ పట్టిస్తున్నారు. అసలు ఆ చిన్న పిల్లాడి పేచీ కంటె మా విశ్వం అల్లరే ఎక్కువగా వినిపిస్తోంది. మా అమ్మ ఆరేసుకున్న పంచెలు మయిలబడిపోయాయి. ఎండబెట్టిన మాగాయ ముక్కలు సగానికి సగం తరిగిపోయాయి. ఆవిడ గోల కంతు లేదు. అయినా అంతకన్న ఎక్కువగా హడావిడీ గొడవా చేస్తున్న మా విశ్వం గొంతుకని చెప్పుకోవాలి. పరేపరి మా సూర్యం, వాడి ఫ్రండ్సూ వాళ్లవరికీ ఒంటిమీద తెలివి ఉన్నట్టే లేదు. అందరూ కలపి యిల్లు తీసి పందిరేస్తున్నారు. పిల్లలతో కలిసిపోయి యింతలా గంటలు గంటలు గడపడం ఆ వయసులో మా విశ్వానికే చెల్లింది. లేకపోతే, మొన్న క్షీరాబ్ధి ద్వాదశికి నాకే నలభైతొమ్మిది వెళ్లాయి, నా కంటె ఏడాదిమీద మూణ్ణెల్లు పెద్దవాడు. ఇంకా చిన్న కూచిననుకుంటున్నాడు కాబోలు.

మరో అప్పుడయితే వాడింకో అంతగా ఆడినా పాడినా నేను లక్ష్యపెట్టే వాణ్ణి కాను. మా సూర్యంగాణ్ణి ఓ దారిలో పెట్టే శక్తిలేక, పోనీ చిన్నప్పట్నుంచీ మా కుటుంబాన్ని [illegible] వచ్చి నాలుగు ముక్కలు చెబితే మా వాడు వినకపోతాడా అని ఆశించి పిలిపించాము. ఆ మధ్య మూడేళ్ల క్రితం మా మూడో అమ్మాయి జయప్రద పెళ్లయినప్పుడు విశ్వం మా యింటికి వచ్చి రెండ్రోజులున్నాడు. ఏవో కొత్త రకం పేక మేజిక్కులట. ఎవరికో ఏభై రూపాయిలు ఎరగా పెట్టి నేర్చుకున్నాట్ట. అవన్నీ మా విశ్వం చేసి చూపిస్తూంటే సగానికి సగం పెళ్లి పందిర అక్కడే ఉంది! అదిగో ఆ శుభ ముహూర్తంలోనే మా సూర్యం విశ్వాన్ని గురువుగా స్వీకరించింది.

'ఒరే సూర్యం, ఎంత చెప్పినా నేనెందుకు గోలపెడుతున్నానో నీ చెవి కెక్కడం లేదు. పోనీ వో మాట చెప్పు. విశ్వాన్ని పిలిపిస్తాను. వాడెలా చెబితే అలా వింటావా?' అని అడిగాను.

'తప్పకుండా పిలిపించండి నాన్నా! ఆయన నామాట కాదనరని నాకింకా నమ్మకముంది!' అన్నాడు. ఈ జవాబుకి తట్టుకోలేక కొంతసేపు బాధపడినా 'ముందు వాణ్ణి రానియ్యి చెబుతాను. వాడూ పిల్లల్ని పెంచినవాడు, మంచీ చెడ్డా తెలిసినవాడు. ఇదిగో ఇదిరా బాబూ సంగతి అని చెబితే నామాట కొట్టి పారేస్తాడా' అనే ధీమాతో—

'విషయం వాడితో చెబుతాను. వాడెలా చెబితే అలాగే చేస్తానని నువ్వు మాట ఇస్తేనే వాణ్ణి పిలిపిస్తాను' అన్నాను.

'మీరూ అంతేగా!' అని మావాడు ఎదురు సవాలు వేశాడు. లోపల్నుంచి పెగుల్చుకు వస్తున్న కోపాన్ని బలవంతాన అణగదొక్కుకుని అన్నాను:

'ఎవరేనా అంతే. మాట తప్పేవాడూ ఊరుకునేది లేదు. ఎక్స్‌ప్రెస్ ఉత్తరం రాస్సేస్తాను రేపే'

'అలా కాదు, వైరివ్వండి, యివాళే!' అని సలహా యిచ్చి మరీ నిష్క్రమించాడు మా జ్యేష్ఠుడు.

పెద్దవాళ్లకీ మొగాళ్లకీ మాటకి మాట జవాబిస్తే మహా ఒళ్లు మండుతుందనే ప్రాథమిక విషయాన్ని అర్థంటుగా పెడచెవిని పెట్టడంలో సాక్షాత్తూ వాళ్లమ్మ పోలిక యీ దుర్మార్గ[illegible] [illegible] వచ్చింది గనక ఆమె గురించి నాలుగు ముక్కలు చెప్పుకోక తప్పదు.

'మన బంగారం మంచిది కాకపోతే కంసాల్ని అనుకోడం దేనికి!' అనే సామెత రోజుకి వంద సార్లైనా జ్ఞాపకం చేస్తుంది. ఎంచేతంటె మా ఆవిడ పేరు బంగారమ్మ మరి! 'ఏ మొగుడూ లేకపోతే అక్క మొగుడే గతి అని ఊరికే అన్నారా?' అని నిమషాని కోమారు దెప్పుతుంది. కాపురానికి వచ్చిన ఆర్నెల్లు దాటకుండానే వాళ్లక్క పోతే బంగారమ్మని సాకిచ్చి తెచ్చారు. ఇక తర్వాత ఎవరిచేత పల్లెత్తు మాటయినా పడకుండా వరిల్లాలనే పవిత్రమైన ఆశయంతో మా ఆడవాళ్లు నోచనినోము లేదు. అయితే పరోక్షంగానో ప్రత్యక్షంగానో అవిడచేత తిట్లు తినకుండా ఒక రోజయినా గడపడానికి ఈ మొగవాళ్లు నోచుకో లేదు. అలాగే ఒకరోజా రెండ్రోజులా సుమారు ముప్ఫై ఏళ్లయి ఓ యింట్లోనే, కలిసే, కాపురం చేస్తున్నాం. అలా దెబ్బలాడుకుంటూనే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేశాం, మొగపిల్లలకు చదువులు చెప్పించాం. ఇప్పటికయినా ఏమాటకామాటే చెప్పుకోవాలి, రాత్రిళ్లు దీపాలు ఆర్పిన తరువాత మే మిద్దరమూ రాజీకి రాని ఘట్టాలు బహు తక్కువ.

మొదట సూర్యం తర్వాత వరసగా నలుగురు ఆడపిల్లలు. ఆ తర్వాత ఇద్దరు మొగపిల్లలు. ఆఖరిది ఆడపిల్ల. ముగ్గురు ఆడపిల్లలకి పెళ్లిళ్లు చేసి పంపించేశాను. నాలుగోదాని పెళ్లి వచ్చేసరికి అదో సమస్యయి కూచుంది. పెద్దలు యిచ్చిన ఆస్తంటూ ఉంటే అది హరాయించుకు పోయి అప్పు మిగిలింది. ఇది చూస్తే ఓండేళ్లై పెద్దమనిషై కూచుంది. రెండయిదేనా చేతో పట్టుకుంటే గాని దీని కన్నెచెర విడిపించే మార్గం కనబడడంలేదు ఆలోచించి చూస్తే అంతకు ముందు ఈ సూర్యంగాడి పెళ్లి చేసేస్తే మంచిదనిపించింది. పాతిక దాటింది వాడికి. పాతికకాదు ముప్ఫై దాటినా నాకేం చీమ కుట్టినట్టు ఉండక పోను గాని వాడు కట్నం తెస్తేగాని దీని పెళ్లయే విధానం కనబడలేదు ఓ విధంగా చూస్తే నాకు పెళ్లిచేస్తావా చెయ్యవా అని పీకలమీద

నాకు నువ్వూ...

పోతానేదాకా వాడికి పెళ్ళిచెయ్యక పోవ డమే మంచిది. ఎంచేతంటే యిలా పద్దెనిమిదీ వెళ్ళోయో లేదో అలా స్టేటు బ్యాంకిలో ఉద్యోగమయింది వాడికి. ఓ ఏభై తన దగ్గరుంచుకుని మిగిలిన అన్నివందలూ నా ఒళ్ళోనే పోస్తాడు వాడు. లేకపోతే యింత చిన్నఉద్యోగంలో యిందరు పిల్లలతో ఇన్నికథలూ కార్యాలూ నావల్ల ఔనా! కాని యిప్పుడీ నాలుగో దాని పెళ్ళికోసం వాడివిషయంలో తొందర పడక మరో దిక్కూ కనపడలేదు. అదిగాక వే నడక్కుండానే అంతిస్తాం, యింతిస్తాం అంటూ కబుర్లుపంపి కట్నండేటు పది హేనువేల దాకా పెంచేశారు. ఇక వీడి అభిప్రాయమా? కట్నం పుచ్చుకోడం పుచ్చుకోకపోవడం కాదుట వాడి సమస్య. అసలు యిప్పట్లో వాడు పెళ్ళిచేసుకో డుట!

ఓరోజాకోరోజు అమ్మాయి పెద్దదై పోడం,'ఇంకెన్నాళ్ళు వాణ్ణలా ఉంచేస్తారు మహాప్రభో' అని యిల్లాలిగోల, దానికి మా అమ్మ తాళం—నాకు ఊపిరి సలప నిచ్చారుకాదు.

'ఈ శ్రావణంలో తిరపతి కొండమీద ఈ కార్యం జరిపించెయ్యాలి' అన్నాను.

'అలాగే మీరందరూ వెళ్ళిరండి, నేనుమాత్రం రాను!' అన్నాడు సూర్యం.

ఎన్నిసార్లు అడుగు, ఎంతమందిచేత చెప్పించు, ఇదిగో ఇదే వరస.

వివాహమంటె వాడికంత విముఖత కలగడానికి కారణం ఎంతాలోచించినా నాకు బోధపడ లేదు.

'వాడికెలా నచ్చజెప్పి చావాలో మనకి తెలిసి ఆ ఘోరి స్తే గా!' అర్ధాంగి రిమార్కు.

'పోనీ మనకి తెలిసి తగలడింది గదా, చెప్పి గింజాకోరాదూ ఏమైనా బోధ పడి ఏడుస్తుందేమోను!' పూర్వాధికారి జవాబు.

కుస్తీలాంటి ఈ సంభాషణ కురు క్షేత్రంతో అంతమవడం మాయింట్లో అతి స్వల్ప విషయం.

'ఒరే భద్రం యింకా చూస్తావేం, బండీ అబ్బిని కేకెయ్యి ... యింకా చూస్తారేం పిల్లలూ వెళ్ళి బండిలో చూచోక...రేకు పెట్టె లోపల పెట్టించ వేమే సుందీ...ఇంకా ఏముందనీ యిక్కడ! నా పుట్టింటూరందరూ పూర్తిగా బుగ్గై పోలేదింకా...పదండి పదండి మావయ్య యింటికి...ఏవిటి అబ్బీ యింకా ఆలశ్యం ...తొందరగా తోలలేవూ ?'

ఈ ముప్పై సంవత్సరాలూ నాది కాణీ అన్నది ఎరగనట్టూ, అది స్వతం త్రంగా తన కాళ్ళమీద నిలబడి తను బతుకుతున్నట్టూ ఆక్షణంలో త్రికరణ శుద్ధిగా నమ్ముతుంది బంగారమ్మ. పెళ్ళాంచేత విడిచిపెట్టబడిన వాళ్ళ అన్న ఒకడు నాలుగురోజులకి వోమారు తింటూ పాకలాంటి వో భవనంలో మా ఊళ్ళోనే ఉంటున్నాడు. చెల్లెలెప్పుడు వచ్చినా అతనికి మహదానందమే. అది ఉన్న ఆ కాస్సేపే అతగాడు యింత సుష్టుగా తినేది. తన స్వశక్తిమీద, తన కన్నవారిమీద యింత ఆత్మవిశ్వాసం గల మా బంగారమ్మ ఆ యిల్లు చేరిన అరగంట దాటకుండా 'నాన్న అమ్మ పది రూపాయిలుంటే యిమ్మంటోంది' అని ఏ సుందినో కబురు పంపేది! మూడో రోజు దాటకుండా ఎలా వెళ్ళిందో అలా కొట్టుకొచ్చి 'మొగాడు ఎంతకేనా తెగించ గలడుగాని జాలిపేగుల ఆడపీనుగని నావల్ల ఔనా? వెధవలు యింకా బండిలోంచి గెంతరేం? ఏం అబ్బీ ఏమిటూ గంటకో పనీ. రేకుపెట్టె దించలేదేం? పదండ్రా లోపలికి మొద్దుమొహాల్లార' అంటూ గృహప్రవేశం చేసేది.

'ఇంతకీ మన బంగారం మంచిది కానప్పుడు...'

'...ఆఁ తమరి నసుగుడు నా చెవిని పడక పోలేదు. ఏం చేస్తాం ఏ మొగుడూ లేకపోతే...'

ఇదిగో యిలాంటి ఆడది యింట్లో లేని వో సందర్భంలోనే విశ్వంగాణ్ణి పిలిపించడం జరిగింది. సూర్యాన్ని దారిలో పెట్టడం మాట దేవుడెరుగు, విశ్వాన్ని ఎలా దారిలోకి తీసుకురావడమో నాకర్థమై చావడం లేదు!

విశ్వం పెళ్ళినాటి ముచ్చట్లు, అబ్బో ఎన్నేళ్ళమాట ... అయితేనేం యిప్పటికి కళ్ళకి కట్టినట్టు గుర్తుండి పోయింది ఆ సరదాకూడా వాడి పెళ్ళి కోరేటప్పుడే జరిగింది. అప్పటికి నా పెళ్ళై ఏణ్ణర్ధం దాటింది. వాడి బలవంతం మీద మే మిద్దరం ఆ ఊరు వెళ్ళక తప్పలేదు. రాత్రి పెళ్ళనగా సాయంకాలం నాలుగింటికి కాబోలు అక్కడికి చేరేం. మూర్తి అని మా యిద్దరికీ ఫ్రెండు వాడూ వచ్చాడు అక్కడికి. నేనూ మూర్తీ కలిసి విశ్వంకోసం చూశాం. కనపళ్లేదు. ఏగదిలోనైనా పడుకున్నాడేమో అని ఊరుకున్నాం. పెళ్ళికొడుకుని కొత్తగా చూసేదేమిటి, పెళ్ళికూతురు కంటపడినా బాగుణ్ణే అనుకుంటున్నాం. ఆమాట విన్న ఒక ముసిలావిడ 'బాబూ పెళ్ళివారిల్లు ఇదిది యింటినుంచి నాలుగోయిల్లే ...నేను వాళ్ళందర్నీ ఎరుగుదును. నాతో రండి చూపిస్తాను' అని అక్కడికి తీసు కెళ్ళింది. 'మీరు ఆ కిటికీ దగ్గరుం డండి బాబూ, సరోజ ఎక్కడుందో చూపి నేనా గదిలోకి తీసుకొస్తాను' అని లోపలికి వెళ్ళింది. అరగంటయాక వచ్చి 'ఎక్కడుందో ఏమిటో, కనబడలేదురా బాబూ...ఎవర్నడిగినా మాకు తెలీదన్నారు. మరోలా అనుకోకండిరా కొడకల్లారా' అని చక్కాబోయింది!

ముసల్దాన్ని తిట్టుకుంటూ ఏమీతోచక నేనూ మూర్తీ అలా ఊరు వెనకవైపు నడిచాం. చిన్నగున్న మామిడితోట కనా బడితే ఆ కబురూ ఇూ కబురూ చెప్పు కుంటూ అక్కడికి చేరేం. మూలగా చాటుగా ఉన్నచోట వో దృశ్యం కంటపడి నాలిక కరుచుకున్నాం.

గున్నమామిడి కట్టిన గుండ్రని తోరణాల కింద, పచ్చని సూర్యకాంతి కల్పించే చిత్రమైన నీడల ముగ్గుల వేదికమీద వో అబ్బాయీ వో అమ్మాయీ శుభముహూర్తం అంటే ఏమిటో ముందే రుజావుచేసే ప్రయత్నంలో ఉన్నారు!

ఆ తర్వాత వాణ్ణి కలుసుకున్నప్పుడు 'వోరి గుండెలు దీసిన బంటూ! ఎంత సాహసివిరా నువ్వూ! తీరా ఆ పెళ్ళికూడా అయిపోతే రొమాన్సులో థ్రిల్ చస్తుందని ముందే ముచ్చట తీర్చుకున్నావా...భేష్... బ్రేవో' అని విశ్వాన్ని మూర్తి అభినం దించాడు.

అయితే 'మాదారి మాది మీ దారి

3 స్విష్ బ్లేడులు

5 యితర బ్లేడులు అంత కాలమే పనిచేస్తాయి

ఎందువలన?

1 అంతర్జాతీయ ప్రమాణములకు సరిపోయేలా ఉండుటకు దిగుమతి చేయబడిన టంగ్‌స్టన్ కార్బైడ్ డైతో తయారుచేయబడినది.

2 ముక్కు క్రింద కోతలు, బిరుకులు లేకుండుటకై మూలలు గుండ్రముగా చేయబడినవి.

3 ప్రతి బేచ్ బ్లేడులు క్రొత్తవిగా చాలసార్లు గడ్డము చేసుకొన్నా ఉండేలా గడ్డము చేసి పరీక్షింపబడినవి.

4 కేశ రంధ్రాలలో కూడా ఛిద్రం చేయుటకై మరింతగా పదును చేయబడినది.


5 త్రిప్పివేయబడకుండా ఉండుటకు మరియు చాలా కాలము నిలిచే పదునుకు 1100°ఫి హీట్ ట్రీట్‌మెంటు చేయబడినది.

6 ఎక్కువ సున్నగా ఉండుటకు ప్రత్యేకమైన ఫార్ములా టిఆర్-7 హై డెన్సిటీ పోలిటెట్రా-ఫ్లోరో ఎథిలీన్ పూయబడినవి.

7 దిగుమతి చేయబడిన స్టెయిన్‌లెస్ స్టీలునుండి, తయారుచేయబడినవి.

8 ఉండాలన్న నాణ్యతకు మరియు సామర్థ్యతకు అన్ని దశలలోను ఎడతెగక పరీక్షలు జరపబడతాయి.

9 అదనపు పదునుకు మల్టి-ఫేసెట్ అంచు.



అదిగో అందుకనే మీకు

ఒక ప్యాకెట్టులో 3 స్విష్ స్టెయిన్‌లెస్ బ్లేడులనే యిస్తున్నాము.

mcm/hr/171

ఫీజో అని విశ్వం ఆ మోడ్‌నాజీ రూపు చేశాడు. మేం మొగాళ్ళం మర్నాడు పెళ్ళి భోజనాలయిపోయాక బస్సు లెక్కేశాంగాని కార్యంతంతు అయేదాకా బంగారాన్ని వుంచుకున్నారు. అలాంటి వేడుక వద్దని వాడెంత అల్లరిపెట్టినా వాళ్ళవాళ్ళు శోభనం ఏర్పాటు చెయ్యక మానలేదు. ఆరాత్రి వాళ్ళిద్దర్నీ గదిలోకి పంపిన తర్వాత— పన్నెండుకో ఒంటిగంటకో సరోజా వాళ్ళ మేనత్తకి దగ్గు వచ్చిందిట, ఏదో మాత్ర వేసుకుంటేగాని అది తగ్గదుట. ఆ మాత్రలడబ్బీ ఏదో పెట్లో పెట్టేరుట. ఆ పెట్టె తాళంచెవి సరోజ మెడనున్న గొలుసుకి ఉండిపోయిందిట! కొంతసేపు తటపటాయించి, ఎంతకీ దగ్గు తగ్గక పోతే, మరింక మరో మార్గంలేక శోభనం గదితలుపు తట్టేరుట నెమ్మదిగా...

తలుపు వెంటనే తెరుచుకుంది. లోపల వేసి లేదు. అసలు లోపల వాళ్ళే లేరుట! పేంపేటకి కొద్ది మైళ్ళదూరంలో వారున ఉంది అది సముద్రతీరం. అక్కడ ఒకటోరకమైన గెస్ట్‌హౌస్ ఉందిట. పదకొండు దాటనిచ్చి ఈ పక్షులు అక్కడికి కారుమీద చేరుకున్నాయని కొందరు ముదిరిన బ్రహ్మచారి సీఐడీలు సేకరించిన సమాచారం!

ఉత్తరాలంటే లేవుగాని మా యిద్దరిళ్లలో ఎప్పుడే శుభకార్యాలు జరిగినా ఒకరి శుభలేఖ ఒకరికి అందుతూ ఉండేది. వీలయితే కలుసుకునే వాళ్ళం. ఓసారి మాఊళ్ళో ఆలిండియా ఫుట్‌బాల్ మ్యాచెస్ అయాయి. ఇద్దరూ వచ్చారు.

'అదేమిటి ఆ పసిగుడ్లని అక్కడ వదిలేసి వచ్చారా? పిల్లలేరీ?' అన్నాను ఆశ్చర్యపోతూ.

'ఏం మేము పిల్లలం కామా!' అంది ఆవిడ నవ్వుతూ

అలాగే ఉంది వాళ్ళ ప్రవర్తన చూడబోతే.

డబ్బంటే నాలుగు రూపాయలు బ్యాంకులో వేసుకోవచ్చు.

వయస్సు ఓ ఏటికో ఏడాది వెనక్కి వేసుకోలేరుగదా!

వాడా సిల్కు పైజామా ఏమిటి? ఆవిడగారు ఉల్లిపొరలాంటి ఆ చీరేమిటి?

మా అమ్మా, బంగారం లోలోపల పిసుక్కు చచ్చారు.

నాకేమిటి భయం నేను పైకే బుగ్గలు నొక్కుకున్నాను.

వాడు పకపక నవ్వుతూ చెప్పిన జవాబు యిదీ:

'అప్పుడే ఏం చూశావు. మీ ఊరి చుట్టుపక్కల మా సరోకి చూపించవలసినవి చాలా ఉన్నాయి. రాత్రీ పగలూ అనకుండా మాలాంటి వాళ్ళు తిరిగే తిరుగుళ్ళకి ఆచారాలూ పిల్లలూ ఉన్న మీ లాంటి సామాన్య సంసార్లు తట్టుకోలేరు అందుకనే హోటల్ హాయ్‌హాయ్‌లో పుటప్ చేశాం. మీ యింట్లో దిగలేదని మరోలా అనుకోవద్దు. మిమ్మల్ని చూసిపోదామని వచ్చాం, అంతే. ఏం పెడతారో పెట్టండి—తిని పోతాం ఏం యిస్తారో యివ్వండి పట్టుకుపోతాం'

ప్రపంచంలో ఎవరికైనా మార్పుంది గాని నీకు లేదురా మహానుభావా! ఆనాడు మా జయప్రద పెళ్ళికివచ్చావుగా అప్పుడు చూశ్లేదా యేం నీ చిత్రాలు! తెలిసి తెలిసి మళ్ళీ యిప్పుడు నిన్ను పిలిపించుకున్నందుకు నన్ను అనుకోవాలి! భుజం మీద బరువుగా చెయ్యిపడి తుళ్ళిపడ్డాను.

'నీ ఏకాకితనం పటాపంచలు కామా! ఇక్కడట్రా ఉన్నావ్? నీకోసం వెతకలేక కళ్ళు పోతున్నాయి...ఒరే మళ్ళీముందుగా చెప్పలేదనుకునేవు, నే వచ్చి మూడ్రోజులు దాటిపోయింది. ఒకర్ని విడిచి ఒకరు ఉండడానికి అంతవరకే మాకు ఎగ్రిమెంటు... రేపొద్దుట చెక్కేస్తున్నాను' అన్నాడు.

'రేపొద్దుటవరకూ మీ సరో ఆగగలదా? ఇప్పుడే ఉడాయించు, ఇంకా జనతాకి టైముంది. వచ్చినపని అయిపోయిందిగా' అన్నాను కసిగా.

'అవును వచ్చినపని అయిపోయిన మాట నిజమే. ఏదీ ఆ చెయ్యి యిలా పారెయ్యి' నేను యిచ్చేలోగా వాడే కుడి చెయ్యి అందుకుని ఒక ఊపు ఊపి వదలిపెట్టేడు.

'కంగ్రాట్యులేషన్సురా పురుషోత్తం... గర్వించవలసిన గుంటనాగమ్మని దించేవు. మీ వంశం ఉద్ధరింపబడేది నీ లాంటి మొతక మొహాలవల్ల కాదు, స్పోర్టివ్ స్పిరిట్ ఉన్న మీ సూర్యలాంటి వాళ్ళవల్లే...ఉన్నమాట అంటున్నాను, ఉడుక్కునేవు గనక'

'ఉద్ధరించారుగాని వాడూ నువ్వూ కలిపి, అసలు విషయం చెప్పు, వాడితో గట్టిగా చెప్పేనా ఆ సంగతి ఏమన్నాడేం?'

'పిట్టలరెట్టలు వర్షంలా కురిసే చీకటి వేళవుతోంది, ఈపాటికి యిల్లు చేరుకోమన్నాడు!'

ఆ రాత్రి భోజనాలయ్యాక నా గదిలో కూచుని మళ్ళీ ఆ టాపిక్ ఎత్తేను

'ఒరే, యిప్పుడు మీ సూర్యానికి పెళ్ళాం ఎందుకురా!' అన్నాడు నవ్వాపుకుంటూ. ఆ వాలకం చూస్తుంటే యిక నాకోపానికి అంతులేక పోయింది. ఒక్క దులుపు దులిపి వదిలిపెట్టేను!

'విశ్వం ... నువ్వు పెద్ద ఆఫీసరువి కావొచ్చు...మావగారివల్ల బోలెడు ఆస్తి నీకు కలిసిరావొచ్చు...కష్టమేమిటో సుఖమేమిటో ఎన్నాళ్ళయినా నీకు ఒంటపట్టకపోవచ్చు..అంత మాత్రం చేత అందరూ అలాగే ఉంటారనీ, ఉండాలనీ భ్రమపడడం తప్పు. ఈనాటిదా మన స్నేహం! ఇంతకాలమ్నుంచే నిన్నెరుగుదునని నా మనస్సువిప్పి నీ ముందు పెట్టేను. నాబాధ అర్థం చేసుకుంటావని, కుర్రాడికిచెప్పి మనస్సు మార్పిస్తావని గంపెడాశతో నిన్ను పిలిపించాను అందులో సినిమాలమీద వాడికి గురి ఎక్కువ. నువ్వేం చెప్పినా వింటాడని నీ ఆకతాయి తనం తెలిసికూడా నిన్ను రప్పించాను. ఒక్క ముక్క దాచకుండా నా మనసు నీముందు పరచి ఉంచాను. వాడితో నువ్వుకూడా తిరుగుతూ అవకాశం చూసి ఏదో సమయంలో చెప్పవలసినవి నాలుగూ చెబుతావని ఆశించాను. ఇంట్లో క్రికెట్ ఆటా, క్లబ్‌లో బ్రిడ్జి ఆటా వాడికి ప్రధానం తక్కువ వ్యాపకమైనా నీకు రాసింది! మా అమ్మ బొత్తిగా ముసల్ది, లోకజ్ఞానంలేన్ది. సరే ఇల్లాలుకూ నాకూ ఎంత సయోధ్యవుందో నీకేం తెలియని విషయంకాదు. ఇక మిగిలిన పిల్లలు బొత్తిగా పసివాళ్ళు... ఏదో మార్గం చూపిస్తావని నమ్ముకుని నీమీద ఆధారపడితే యిలాగేనా చేసేది విశ్వం! రేపొద్దున్న వెళ్ళిపోతా నంటున్నావు...

ఆఖరికి ఈరాత్రి అడిగినా వేళాకోళం పట్టిస్తున్నావు. బాధపడుతున్న వాడితో పరిహాసాలాడడానికి నీకు న్యాయంకాదురా... ఎల్లకాలం నీలా పెళ్ళికొడుకులా అందరికీ జరగొచ్చు జరగక పోవచ్చు...'

'ఆపరా ఫూల్...చాలా కష్టపడ్డావు గాని అక్కడితో ఆపు...పురుషోత్తం... లోకంలో యిన్నిమార్పులు వచ్చాయి ఎన్నేళ్ళయినా ఒక్కలా ఉన్న నీ మనస్తత్వానికి పదివేళ్ళ జోడించడం తప్ప మరో మార్గం లేదురా నాతండ్రీ ..ఎవరికైనా నానోటితో నేను హితబోధలు చెయ్యడం నాగురించి నేను చెప్పకోడం బొత్తిగా నాకు కిట్టదురా...ఎవరికివారు కళ్ళు విప్పి, బుర్ర ఉపయోగించి తెలుసుకోవా లని నాకోరిక ... కాని ఏం చెయ్యను! ఇవాళ నీముందు నాపాలసీ మార్చుకోక తప్పలేదు నాగుప్పిట విప్పక జరిగేలా లేదు. కానియ్యి పైవాడివి కాదుగా! తెలిసో తెలియకో ఓమాట అన్నావు నువ్వు. అది విని నాజన్మ తరించిందిరా బ్రదర్! ఆనాడు పెళ్ళిరోజున మామిడితోటలో మా మొదటి కలయికను గుర్తించింది నువ్వే ఇప్పుడు—ఎప్పుడు— పెళ్ళయిన ముప్పైఏళ్ళకి నీచేత మళ్ళీ 'పెళ్ళి కొడుకులా' ఉన్నాననిపించుకుంటున్నాను. నువ్విలా అన్నావని సరోకి చెప్తాను. ఇంతకన్న ఏం కావాలి మాకు!'

ఆమాట అంటూంటే వాడి కళ్ళనిండా నీళ్ళు నిండిపోయాయి. ఒక్కక్షణంలో ఉద్వేగాన్ని అపుకుని కళ్ళనీళ్ళు గబగబా తుడిచేసుకుని అడిగాడు.

'సరే ఒక్కటడుగుతాను. ఏమీ అనుకోకుండా చెప్తానంటేనే ... అయితే సరే చెప్పు. నీ వాడికి పెళ్ళాన్నితెచ్చే ప్రయత్నం చేస్తున్నావు, మంచిదే... తండ్రిగా నీ బాధ్యత ఎవరూ కాదన దగ్గదికాదు. కాని భర్తగా నువ్వు నిర్వహించిన తీరు ఎటువంటిదిరా? పెళ్ళాన్ని ఎలా చూసుకోవాలో నువ్వు నీ కొడుక్కి చూపిస్తున్న ఆదర్శం ఎలాంటిదిరా?'

ఎరక్కపోయి సిలిపించాను, మాయదారి గాడిద. కుర్రాణ్ణివదిలి నన్ను పట్టించా డేం? అయినా ఏం ప్రశ్నయిది! ముప్ఫై ఏళ్ళై దేవుడామని కాపురంచేస్తున్నాను. వరాయి స్త్రీని కన్నెత్తిచూసి ఎరగనివా నన్నడగవలసిందేనా యిది? ఎన్నేళ్ళు వచ్చినా మంచిమర్యాదా అన్నవి వదిలేసి పెళ్ళాన్ని వెంటబెట్టుకు తిరిగే ఈ ఆడంగి రేకులవెధవా నన్ను నిల దీసేది! ఆ మాటే అడిగేను.


'పెద్దకొడుకు పెళ్ళి చేద్దామను కుంటున్నావు. ఇంత ముఖ్యమైన విష యంలో నీకు ఇన్నాళ్ళు కాపురం చేస్తున్న నీ భార్య సంప్రదింపు అక్క ర్లేక పోయింది. ఎవడ్నో పిలిపించి సలహా అడుగుతున్నావు సలహా సిగ్గులేక పోయిందిరా నీకు?' నా భావాలు జవా బుగా మారేదాకా వాడుటైం యివ్వలేదు.

'ఎల్లకాలం అందరికీ నాలా పెళ్ళి కొడుకులా జరగొచ్చు జరక్కపోవచ్చు అన్నావు. అందుకో పెళ్ళికొడుకులా జరగడం అన్నమాట మాత్రమే కరెక్టు. కాని అలా జరగడానికి అనుకూల పరి స్థితులు కల్పించుకోవడం కోసం ప్రతిక్షణాని కాక్షణం మేం యిద్దరం ఎంత కృషి చేశామో, చేస్తున్నామో నువ్వు ఊహించ లేవు కూడా' ఆ ఆఖరివాక్యం చెబుతున్న ప్పుడు ఆత్మవిశ్వాసంతో వాడి కంఠం ఖంగని మోగింది. వాడి కళ్ళల్లో నేనెరగని వింతకాంతి ఏదో కనిపించింది.


'ఇంతకీ నీ కొచ్చిన ప్రత్యేకమైన ఆర్థికమైన యిబ్బంది ఏమిటో ఎంతా లోచించినా నా కర్థం కావడంలేదు. నిజానికి . మూడొందలు నువ్వు తెచ్చు కుంటూంటే ఆరొందలు నీ చేతిలో పెట్టే కొడుకు ఉండే నీలాంటి అదృష్టా నికి ఏ కోటికొకరోగాని నోచుకుని ఉండరు. పోనీ యింటినిండా యిందరు జనం, అనా రోగ్యాలూ నేను ఊహించలేని ఖర్చులెన్నో నీ కుండవచ్చు. కాదనను. కాని ఇందు వల్ల అనురాగమనే ఐశ్వర్యం కొల్లగొట్ట బడడం అర్థంలేనిమాట. సంసారసుఖాన్ని రెండుచేతులా జుర్రిన వారికిగాని అందు లోని రుచి అర్థం కాదేమో.'

'ఇందులో కొత్తగా తెలుసుకోవలసిన దేముందిరా విశ్వం? అయినా మీగురించి నేను ఎరగం దంటూ ఏముంది? పెళ్ళికాక ముందునుంచే ఏకాంతమో ఏకాంతమో అవి మీ ఏడుపేదో మీరు ఏడుస్తున్నారు. లోకం ఏమైనా మీలోకం మీదే. రక్తంలో వేడి ఉన్నంతవరకు ఆలుమగల అను బంధానికి అంతకన్న అర్థమేముంది!' వాడు ఖస్సున లేచేడు, నేనేదో అక్కడికి కానిమాట అన్నట్టు.

'ఛ...ఎంత నీచంగా మాటాడేవురా పురుషోత్తం...ఎంత వెనకబడి ఉన్నావ్... ఇన్నాళ్ళు కాపురంచేసి నువ్వు తెలుసు కున్నది యింతేనా? భర్తకి భార్య అవసరం కేవలం కామపిపాస తీర్చుకునే వరకేనా? మొట్టమొదట్లో యువతీ యువకుల్ని కలిపేది ఉడుకురక్తం మాత్రమే కావొచ్చు. కాని ఒకచోట ఎల్ల కాలం నివసిస్తూ ఒకరి కష్టసుఖాలొకరు పంచుకుంటూ క్రమక్రమంగా మనో




శక్తిసామ్రాట్
ఉచిత వివరములకు
శ్రీ నాగార్జున మూలికా కుటీరం, తెనాలి-2
రైల్వేస్టేషన్ వద్ద రామాలయంవీధి.

వాయిదాల చెల్లింపు పై ట్రాన్సిస్టర్
4 బ్యాండ్ ఆల్ వరల్డ్ బాండ్ స్ప్రెడ్ "నేషనల్" ట్రాన్సిస్టర్ ఇప్పుడు నెలకు రు. 5 చెంతున చెల్లించి పొందవచ్చును. ప్రతి గ్రామమునకు, పట్టణమునకు పంపవచ్చు. వ్రాయండి

AIR LINKERS (WAPM)
P.B. 719, New Delhi-1.

35 సం॥ అనుభవం
వరి బీజము బుడ్డలు బీజకట్టు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు:
రే అండ్ కో ఆసుపత్రి
గాలిగూడ నయబస్ డిపో ఎదుట,
హైదరాబాద్-12
ఆఫీస్ ఫోన్: 42870. ఇంటి ఫోన్: 45426.

జ్యోతి కాజల్
మంచిగంధం కాటుక*

నీరుమందార్ మందారనూనె
జీనత్ సెంటు
అమ్మాఫార్మసీ * విజయవాడ-2

నాకు నువ్వూ...

వికాసం చెంది పరిణతి చెందే పరిస్థితుల్లో విషయసుఖాలను మించిన మహత్తర బాధ్యతలెన్నో నిర్వహించాలనే సంగతి ఎప్పటికీ వాళ్లకు తట్టదంటావా ?'

'ఒరే అబ్బీ...ఇలాంటి ఉపన్యాసాలు నీ సంగతి తెలీనివాడిదగ్గర యియ్యి, అంతో యింతో ఫలితం ఉంటుంది. మనో వికాసాలూ, మహత్తర బాధ్యతలూ, వో, మీ యిద్దర్నే చెప్పాలి. నాదగ్గర చెప్పకు. ఎలాగయితేనేం కన్నారు ముగ్గురు పిల్లల్ని...మీ నిత్యకేళీ విలాసాల ముందు భగవంతుడిచ్చే పిల్లలు కూడా బరువయిపోయారు మీకు. ఏ ఆపరేషను చేయించుకున్నారో ఏమో ... ఈ పదిహేనేళ్లయి చూస్తున్నాగా మరి మీ విచ్చలవిడితనానికి పట్టపగ్గాలు లేకుండా పోతోంది. ఎవరికి తెలియదని ? అందుకే నాటికీ నేటికీ టింగురంగామని తిరుగుతున్నావు. ఎల్లకాలం ఆడుతూ పాడుతూ గడుపుతున్నావు. అదృష్టవంతుడివి పెట్టి పుట్టేవు. అనుభవిస్తున్నావు. మంచిదే .. అంతేగాని ఎవడో ఎరగని వాడిముందు చెప్పినట్టు నాదగ్గరే లెక్చర్లు దంచుతావేం !'

'పూర్తిగా పొరపాటు పడ్డావురా పురుషోత్తం...మేం ఏకాంతంకోరేదీ, మమ్మల్ని కట్టిపడేసేదీ వయసుపొంగు అని మాత్రమే నువ్వనుకొని భ్రమపడ్డం నా దురదృష్టం. ఏం చెయ్యను ! నీకెలా చెప్పాలో నాకు తెలీడంలేదు. పోనీ ఒకటి చెప్తా. మనిద్దరం యిప్పుడు ఎన్నో ముఖ్య విషయాలు మాటాడుకుంటున్నాం. మనిద్దరం తప్ప రెండోమనిషి, యిక్కడుండడం మనకి యిష్టంలేదు. అవునా ఎంచేత ? ఇలాంటి అవకాశంకోసం భార్యాభర్తలు ఎదురుచూడ్డం, అది కల్పించుకోడం తప్పంటావా ? తల్లితండ్రులతో కూడా చెప్పడానికి కుదరనివి, పిల్లల ముందు అనడానికి వీల్లేనివీ అనేకమైన ఆత్మీయమైన విషయాలు ఆలుమగలకుంటాయి. వాళ్లిద్దరూ తప్ప యింకా ప్రపంచంలో యింకెవరయినా వాళ్లకా పరిస్థితిలో భ్రష్టంజనే. ప్రపంచంలో

తనని మనస్ఫూర్తిగా ప్రేమించే వ్యక్తి ఒకరున్నారని గుర్తించడం అవసరం. అలాంటి ధన్యులవల్లే లోకం మరింత మనోహరమయేది. ఆ వ్యక్తి భార్యే అయితే అంతకన్న అదృష్టమేముంటుంది! నాకు నువ్వు నీకు నేనూ అని మనస్ఫూర్తిగా అనుకోగలిగిన భార్యాభర్తలే మాకు ఇంకా ప్రపంచం అనుకోగలుగుతారు. ఎందుకలా తెల్లమొహం వేస్తావ్ ? ఇంతకీ నేను సరోని ప్రథమంగా గుర్తించింది ఎప్పుడనుకున్నావ్ ? మామిడిచెట్టు నీడనీ కాదు, సముద్రపొద్దు సరసనీకాదు !'

విశ్వం ఆ సంఘటన చెప్పుకొచ్చాడు

విశ్వంవాళ్లా అరుగురు అన్నదమ్ములు అంతమంది తరవాత వాళ్లింట్లో ఆడపిల్ల పుట్టింది. ఇరవై ఏళ్లు బతికింది. ఆడుతూ పాడుతూ అపురూపంగా పెరిగిన పిల్ల టైఫాయిడ్ విషజ్వరంతో వెళ్లిపోయింది. అందులో విశ్వందగ్గర ఆ అమ్మాయికి చేరిక ఎక్కువ...వాణ్ని పట్టుకోడమే కష్టమైపోయింది.

అప్పటికి ప్రభాకర్ మూడేళ్లవాడు. ఆ తరవాత సరోజకి పుట్టినపిల్ల సుధ నెలగుడ్డు. ఆకబురు తెలిసేవేళకి సరోజ పుట్టింట్లో ఉంది. కబురు తెలిసిన మరుక్షణం తల్లిని తీసుకుని విశ్వంవాళ్ల ఊరుకి వచ్చింది.

'అప్పుడు సరో ఏం చేసిందనుకున్నావ్ పురుషోత్తం! మా మంచం చుట్టూ ఎంతోమంది ఆడామొగా పరామర్శకి వచ్చినవాళ్లు కూచుని ఉన్నారు. ఉంటేనేం—ఆవిడ వచ్చింది నాకోసం. ప్రభాకర్ని అక్కడ ఉండమంది. ఆ పసికందుని వాళ్లమ్మ ఒడిలో పడుకోబెట్టింది. నన్ను డాబామీదకి రమ్మని సంజ్ఞచేసింది. తనకేం శక్తి ఉందని! బాలింతరాలింకా ... ఒక్కొక్క మెట్టూ నన్నే ఆసరాగా పట్టుకొని ఎక్కింది. డాబామీద చేరేక నన్ను ఒళ్లో పడుకోబెట్టుకుంది. నా కన్నీళ్లు తుడుస్తూ కూచుంది. నమ్ము నమ్మకపో ఒక్కమాట మాట్లాడ లేదు ! 'నేనెంత దూరం వుంచయినానసే, ఎంత కలల్లని వరిస్థితుల్లో ఉన్నానసే మీకోసం బయలు

దేరి వస్తానని; కారణం ఏమిటో తెలుసా? నేను...మీకింకా...ఉన్నాను !' ఆ చూపులో ఇంతటి ఆర్ద్రతా ఆప్యాయతా అనిపించింది నాకు. అంత దుఃఖంలోంచి ఇట్టే తేరుకున్నాను.'

ఆశ్చర్యంగా వాడు చెప్పేది వింటూ కూనోడంతప్ప ఏం చెయ్యాలో ఏం అనాలో నాకు బోధపడలేదు.

'ఆరోజుమొదలు నాకు లోకం మరింత కొత్తగా గొప్పగా కనిపిస్తూ వచ్చింది. సరోజ ప్రసాదించిన ఆ మధురమైన ఆలోచనల బలంతో యింకా ఇంకా ఎదిగి ఈ జీవితం ఒక నిత్యక్రీడారంగం చేసుకున్నాను. 'నాకు నువ్వే కాదు, నీకు నేనూ ఉన్నాను మరి!' అని రుజావు చేసేదాకా ఎదిగేను. అది కూడా ఎలా జరిగిందో చెబుతాను విను. సుధని ప్రసవించినప్పుడే సరోకి గుండెజబ్బు ఒకటి పట్టుకుంది. ఆ తరవాత మూడేళ్ళకి బేబీని కడుపుతో ఉన్నప్పుడు అది మళ్ళీ బాగా ఎక్కువైంది. అసలు పురుడయాక సరో బతుకుతుందని మేమెవరం అనుకోలేదు. రాయవెల్లూరు ఆసుపత్రిలో మూణ్ణెల్లు ట్రీటుమెంటు అయాక మళ్ళా మనుషుల్లో పడింది. అయితేనేం గుండెజబ్బు ఏమాత్రం తగ్గలేదు. ఆ సందర్భంలోనే డాక్టరొ దారుణమైన వార్త చెప్పడం జరిగింది'

'ఏమిటది?' అన్నాను వణుకుతూ.

'చెప్తాను. నన్ను అడ్డుపెట్టక చెప్పేది చెప్పినట్టు విను. గుండెలు బద్దలయ్యే ఆ సత్యం విని గుడ్ల నీరు కక్కుకుని అక్కడే ఎంతసేపో కూలబడిపోయాను. కాని తేరుకోగలిగేను నాకా శక్తి యిచ్చింది సరోనే మరి. మాతోకూడా వచ్చిన పనిమనిషికి ముగ్గురు పిల్లల్నీ అప్పజెప్పేను. తెలిసిన ఫ్రెండు కారుంటే అడిగి తీసుకున్నాను. సరోజని తీసికెళ్ళేను. ఊరి చివరవరకూ అలా పోనిస్తూనే ఉన్నాను. ఎంతవరకు అనుకున్నావ్? సరిహద్దులు లేనంతగ్గా భూమీ, ఆనంత మనిపించేంతగా ఆకాశమూ చేతులూ చేతులూ కలుపుకున్న చోటికి. అక్కడ ఆపేను. వెనక సీట్లోకి వచ్చేశాను, సరోజపక్కకి. అలా ఎంతోసేపు కూచున్నాం. తన చెయ్యి నేను గట్టిగా పట్టుకున్నాను. ఏమన్నానో తెలుసా? 'నా సరో...నా చేతిలో వేడి ఉన్నంతవరకు నేనిలా నీకు ధైర్యం చెబుతూనే ఉంటాను సుమా ! ఎందుకూ కంట తడి పెడతావ్ ? 'ఏ దూలమో వెన్నుమీదపడి నేనే యిలా అయితే నువ్వేం చేసేదానివి మరి !'


డాక్టరు చెప్పిన విషయ మేమిటో అప్పుడు చెప్పేడు విశ్వం.

దాంపత్య జీవితానికి ఆమె యిక అనర్హురాలట !

నా నెత్తిన పిడుగుపడింది. పదిహేనేళ్ల కిందట, అంటే విశ్వానికి ముప్పై ఏడూ అతని భార్యకి ఏ ముప్పై రెండో ఉండగా ... అంత నడివయస్సులోనే వాళ్ల ఇంద్రియసుఖం నాశనం అయిపోయిందా ! అప్పట్నుంచి యిప్పటి వరకూ వాళ్ళు ప్రతిక్షణం ఏకాంతాన్ని యింకా యింకా కోరేది ఈ విధమైన సుఖంకోసం కానే కాదా ! వాడి రెండు చేతులూ పట్టుకున్నాను.

'విశ్వం ! నువ్వెందుకొచ్చావో నిన్నెందుకు పిలిపించానో పూర్తిగా సఫలమయిందిరా బ్రదర్ ! నీకబుర్లంటే మా సూర్యానికి ప్రాణం. పక్క గదిలోంచి వింటూనే ఉంటాడు. మీ ప్రేమకథ వింటే వెంటనే సహచర్ని వెదుక్కోవాలని ఎవరికుండదు !'

'లేమరా...అడిగావు కాబట్టే యింతగా నీకు చెప్పవలసి వచ్చిందిగాని, ఎవరికీ బోధించడంగాని మార్చే ప్రయత్నం చెయ్యడంగాని నాకు యిష్టంలేదు. సూర్యాన్నీ బృందాన్నీ ఎప్పుడో సినిమాకి పంపేశాను. పెళ్ళాడ్డంవల్ల ఏదో పెద్ద బరువుని మోస్తున్నట్టు మనం పిల్లల ముందు తేలిపోక, ఎన్నేళ్ళయినా ఆడుతూ పాడుతూ గడపవచ్చుని సూచించగలిగితే, అందులో ఆదర్శం ఆంతర్యం ఏమిటో వాళ్లే పోల్చుకోగల పరిస్థితులు సృష్టిస్తే, పెళ్లిపేరు చెబితే పరిగెత్తరు. చేసుకున్నాక ఎందుకు చేసుకున్నాంరా అని ఏడవరు, ఏమంటావ్?' అని ముగించాడు. అభిమానంతో వాడి భుజంమీద చెయ్యివేశాను. ●



మేఘమాల

పి.ఎస్.నారాయణ

/ జరిగిన కథ

త్యాగరాజుకు పాటలు రావు. వినడంలోనూ అంత ఆసక్తి లేదు. నారాయణ అతన్ని ఒక కచేరీకి తీసుకు వెళ్లాడు. నారాయణ సంగీతాన్ని ఆస్వాదిస్తుంటే త్యాగరాజుకి విసుగ్గా వుంది. చలపతితో కలిసి బయటికి వెళ్లిపోయాడు. రాణి సుందరమూర్తితో లేచి పోయిందని చలపతి చెప్పినప్పుడు త్యాగరాజు నిర్ఘాంతపోయాడు. అతను హైదరాబాదు వెళ్లాడు. తనపై శకుంతలకున్న అభిప్రాయం తెలిసిపోయాక ఇకమె ఆ యింట్లో వుండడం అతనికి మనస్కరించలేదు. ఉద్యోగాన్వేషణలో వూరిమీద పడ్డాడు అతనికి రాజేశ్వరి కనిపించింది. ఇద్దరూ కలిసి అద్దెకి ఒకే యిల్లు తీసుకున్నారు. హాస్పిటల్‌లో వున్న స్నేహితుడు చంద్రం గురించే అతనికి ఎక్కువ ఆలోచన పట్టుకున్నది రోజూ హాస్పిటలుకు వెళ్లి చూసి వస్తున్నాడు. చంద్రం నిరాశ వాడి భార్య సత్యవతి గురించే అతని బెంగ.

9

ఇంటిగడప లెక్కుతుంటే లోపలికి వెళుతున్న ఇంటియజమాని త్యాగరాజును చూసి పలకరిస్తున్నట్లుగా చిరునవ్వు నవ్వాడు.

బక్కగా, పొడుగ్గా వుండి, పొట్టి చేతుల చొక్కాను ప్యాంట్ లోపలికి వేసుకున్నాడు. బెత్తెడు వెడల్పు బెల్టు తాతల కాలం నాటిది పెట్టుకున్న సొట్టి ఫ్రేము కళ్లజోడు అతడివయస్సును మరింత పెంచుతోంది. చెప్పులు, అడుగులు అరిగిపోయి, పాతవయి అసహ్యంగా వున్నాయి. చేతిలోని బరువైన కూరల సంచి భరించలేని భార్యలాగానే అతడిని మరింతగా క్రిందకు లాగుతోంది.

'ఈలాంటి మనిషినా ఆమె అనుమానించేది ?'

నాలుగేళ్ల పిల్లవాడు. 'నాన్నా' అంటూ ఎదురు వచ్చాడు.

ఆ పిల్లవాడికి అటు తల్లి పోలికగాని ఇటు తండ్రి పోలికగానీ రాలేదు—అదో విధంగా వున్నాడు !

త్యాగరాజు లోపలికి వచ్చేశాడు.

'శకుంతల దగ్గరకు వెళ్లలేదా ?' రాజేశ్వరి అడిగింది.

'లేదు...ఇక్కడే పొద్దుపోయింది... ఇటే వచ్చేశాను !'

అతడి మనస్సంతా కలుషిత మయింది.

అందుకు నిదర్శనంగా నాలుగు మెతుకులు అంటే అంటనట్లుగా ఎనిమిదిగంటలకు కొరికాడు

ముందు గదిలోకివచ్చి చాప పరుచుకొని, బెడ్డింగ్ వేసుకొని పక్కమీదకు ఒత్తిగిల్లాడు.

ఏవోమాటలు చెప్పుకుంటూ రాజేశ్వరీ, సత్యవతీ భోజనం చేస్తున్నారు.

ఉన్నట్లుండి ఇంటి యజమానురాలి గొంతు ఖంగున మ్రోగింది.

—మరుక్షణంలోనే పిల్లవాడి ఏడుపు తారస్థాయిని అందుకొన్నది.

చికాకు వేసింది త్యాగరాజుకి.

లేచి ఎక్కడికయినా వెళ్లిపోదామా అనుకున్నాడు.

'మీరు మనుష్యులు కారు...మీలో మనిషికి వుండవల్సిన లక్షణాలు లేవు...నేను చెబుతున్నాను గదా...వచ్చే జన్మలో మీరు మనుష్యులుగా పుట్టరు ... లేకపోతే మీరు చేసే నిర్వాకం ఇదా?... నేను ఉరేసుకు చస్తాను...దయ్యమై మిమ్మల్ని పట్టుకు పీడించకపోతే...' ఆమె నాగాలటికి పిల్లవాడు ఏడ్వటంలో అబ్బురమేమీ లేదు...

'ఆమె చచ్చి దయ్యమవటం దేనికి—బ్రతికుండగానే అంతకు మించి పీడిస్తుంటే, ఆ మహానుభావుణ్ని!' త్యాగరాజు అనుకున్నాడు.

రెండు క్షణాలు చెవులు రిక్కించి ఆ గోలను విన్న సత్యవతీ, రాజేశ్వరి — అదేదో మామూలు విషయంలా — తిరిగి మాటల్లో పడిపోయి అన్నం తిన సాగారు.

...దబ దబ మోత!

ఎవరినో ఆ శిఖండి కొడుతున్నది...

భర్తనా?...లేక పసివాడినా?...

ఏమో...

పిల్లవాడు దిక్కులు పిక్కటిల్లేలా గగ్గోలు పెడుతున్నాడు...

అయితే పిల్లవాడినే నన్నమాట!

తరువాత అరగంటకు రాజేశ్వరి పక్క వేసుకుంటుండగా చిన్నగా అడిగాడు త్యాగరాజు: 'ఎందుకా పిల్లవాడిని అలా బాదుతుంది?' అని.

'కన్నకొడుకైతే గదా?' నిర్లక్ష్యంగా అన్నది.

'అదేవిటి—కొడుకు గాదా వాడు?'

'వాడి దౌర్భాగ్యం... పిల్లలు లేకపోతే తెచ్చి పెంచుకు టున్నారట!'

త్యాగరాజు జాలిగా ఆ పిల్లవాడి మొహాన్ని గుర్తుకు తెచ్చుకుంటున్నాడు

'ఇంతకీ ఈ రోజయినా నాకు పక్కపలుకులు తెచ్చారా?' అన్నది.

త్యాగరాజు తడబడుతూ, 'లేదు ... లేదు !' అన్నాడు. 'ఇప్పుడే ఎదురుగా కొట్లో అందుకుంటాను !'

రాజేశ్వరి మాటించలేదు.

ఆమెకు అన్నం తినగానే నోట్లో వక్కపలుకు వేసుకోకపోతే అదోవిధంగా వుంటుంది.

అయిదు నిముషాల్లోనే తిరిగివచ్చిన త్యాగరాజును జాలిగా చూస్తూ, 'పాపిష్టి దాన్ని ... కష్టపెట్టానుగదూ ... నన్ను క్షమించాలి !' అన్నది.

'ఉహూఁ ... నాదే తప్పు ... క్షమాపణలు దేనికి !' అన్నాడు తిరిగి బెడ్డింగ్ మీద కూర్చుంటూ.

తెరిచిన తలుపుకుండా పుష్పవృష్టిలా వున్న వెన్నెల కోనలకు జారబడి నేల మీద పారాడుతోంది.

సత్యవతి వంటయింటి గడపకు దగ్గిరిగా తనచాప పరుచుకొని, పక్క వేసుకున్నది — తరువాత, వీళ్ల సంభాషణ పట్టనట్లుగా కళ్లు మూసుకు పడుకున్నది గూడా !

* * *

రాత్రి పది గంటలయింది.

రోడ్డుమీద రద్దీ తగ్గటంతో ఆ ప్రదేశాన్నంతా నిశ్శబ్దం ఆవరించింది.

అటూ యిటూ కదులుతున్న త్యాగరాజును చూస్తూ, 'మీకు నిద్ర పట్టలేదా ?' అన్నది కొద్దిగా దూరంగా చాప మీద పడుకున్న రాజేశ్వరి తలెత్తి.

'ఉఁహూఁ...' అన్నాడు.

'ఏఁవైనా ఆలోచిస్తున్నారా ?'

'ఏదీ చెప్పుకో తగ్గంతగా లేదు !'

'మరి ?'

'రాజేశ్వరీ ! కాసేపు ఇలా వచ్చి కూర్చో ?'

ఒక్కసారి పడుకున్న సత్యవంక చూచి వచ్చి త్యాగరాజు బెడ్డింగ్ అంచుమీదగా కూర్చున్నది—తలవంచుకొని !

'ఏఁవిటి?'

'ఈరోజున నా మనస్సేఁవీ బాగోలేదు, రాజేశ్వరి!' అన్నాడు దీనంగా.

'ఏఁవైంది?'

'సాయంత్రం చంద్రం చాక్లెసరం విందుకు కబురంపాడో ఏఁవైనా గ్రహించావా?'

'లేదు! ... ఏఁవన్నారు?' అన్నది వింతగా చూస్తూ.

'అప్పగింతలు చెప్పాడు!...' అన్నాడు ఒక్కక్షణమాగి. ఉలిక్కిపడింది రాజేశ్వరి,



'ఏమన్నారండి...ఆయన ఆరోగ్యపరిస్థితి ఎలా వున్నది?' అడిగింది ఆదుర్దాగా.

ఒక్కసారి తలెత్తి అటు తిరిగి పడుకొని వున్న సత్యవతి వైపుకు జాలిగా భయంగా చూచింది.

'ఏమీ లేదు...మామూలుగానే వున్నది. నాకే భయం అది!'

'మీరు ధైర్యం చెప్పలేదా?' అన్నది వంశయిస్తున్నట్లుగా అతడి మొఖంలోకి చూస్తూ.

'ధైర్యం చెప్పకేం.....చెప్పవల్సిందంతా చెప్పాను...కాస్త, కూస్త చివాట్లుగూడా పెట్టి వచ్చాను!'

రాజేశ్వరి ఒక్క క్షణం సాలోచనగా శూన్యంలోకి చూస్తూ వుండి— 'ఒకటి లేండి...ఉదయంనుండి సాయంత్రం దాకా ఏ పనీ లేకుండా అలా పడివుంటే—ఆయనకే గాదు—ప్రతి మనిషికీ పిచ్చి పిచ్చి ఆలోచనలు వస్తుంటయి!' అన్నది.

'నిజమే మరి...కాని, మనం చేయగలిగిందేవున్నది!' అన్నాడు కళ్లు మూసుకొని, చీకటిని చుట్టూ అల్లుకుంటూ. 'ఏవో...వాడా మాటలు చెప్పినప్పుడు నా ఒళ్లు గగుర్పొడిచింది రాజేశ్వరీ!...అంతే గాదు, ఇప్పటికీ నా మనస్సు కుదుటపరుచుకోలేక పోతున్నాను!'

రాజేశ్వరి చిన్నగా నవ్వి వూరుకున్నది.

'సత్యవతినిగూడా ఇలాగే భయపెడుతున్నాడటనా—అయినా, సత్యవతి చాలా

మేఘమాల

ధైర్యమున్నదానిలా కనబడుతున్నది నాకు!' అన్నది.

'లేదుట !... అదీ అడిగాను గూడా !'

కొన్ని నిముషాలు మౌనంగా గడిచిపోయినయి.

ఎక్కడో కుక్క చలి భరించలేనట్లుగా ముడుచుకుపోతూ, వికృతంగా ఏడుస్తోంది.

'నేనొకటి చెబుతాను...నన్ను మన్నిస్తావా, రాజేశ్వరీ !'

'ఎలాంటి ఉద్వేగమూ లేకుండా, ఏమిటది ?' అన్నది అతడికళ్లల్లోకి చూస్తూ.

'మనం అనుకున్నట్లుగా రేపుదయాన మనం వివాహం చేసుకోలేమేమో... కలతజెందిన మనస్సుతో సంతోషంగా పెండ్లి పీటలమీద కూర్చోలేమని భయంగా వున్నది!' అన్నాడు ఆవేదనతో.

'ఇన్నాళ్లూ లేని తొందర ఈరోజున దేనికి ?... కొన్నాళ్లు ఆగుదాం ఏం ఫరవాలేదు !' అన్నది చాలా చిన్నగా స్మితంగా.

'ఈ రోజు చాలా చెడుదినం రాజేశ్వరీ! ఉదయాన శకుంతలకు ఆ దుర్ఘటన జరిగింది ... అంతేగాదు, మధ్యాహ్నం స్వామి చెప్పిన అతడికథనం నన్ను కలచివేసింది...నేను చాలా దురదృష్టవంతుడిని రాజేశ్వరీ !' అన్నాడు. 'చంద్రంమాటలు నా గుండెల్ని పిండి వేస్తున్నాయి...'

రాజేశ్వరి నవ్వింది.

తల ఊగిస్తూ, 'ఉహూ...' అన్నది.

తన కుడిచేతిని అతడి గుండెలమీదుగా వేసి సున్నితంగా నొక్కుతూ, 'మీరు దుర్బలులు అంటే ఎవరు నమ్ముతారు?... నేనుమాత్రం నమ్మను...మీరు చెప్పిందే నిజమయితే, రాణి ఆమె కోరుకున్న సౌఖ్యమయిన జీవితాన్ని ఎన్నుకున్నందుకు మీ గుండె ఇంత రాయిలా మారి వుండేదే గాదు...శకుంతలను అన్నిమాటలు అని వుండే వారేగాదు...లోకులు కాకులై ఇంతగా అరుస్తున్నా నన్ను మీ దగ్గర ఇలా వుంచుకుండే వారేగాదు!' ఫక్కున నవ్వింది రాజేశ్వరి 'అవన్నీ దేనికి సత్యవతి నడగండి...మీరు చిన్నప్పుడే ఎంత ధైర్యస్థులో ఏకరువు పెడుతుంది !'

'రాజా !' అన్నాడు ఆవేశంగా 'ఏమన్నావ్ ?'

అతడు తన చేతిని పట్టుకో బోతుండగా తప్పించుకొని వెళ్లిపోయి తన కోపరం వేసుకున్న చాప మీద పడుకున్నది.

ఆ క్షణంలో ఆమె మనస్సు — ఈ గృహంలో జేరిన రోజుననే కొత్త చిరునామాతో ఇక్కడ పరిస్థితులను వివరిస్తూ వ్రాసిన జాబుకు సమాధానంగా —ఆ రోజు టపాలో వచ్చిన చెల్లెలు వ్రాసిన ఉత్తరం చుట్టూ తిరగసాగింది.

శూన్యంలోకి దిగులుగా చూస్తూ ఉత్తరంలోని మాటలను మనస్సులో పేర్చుకో సాగింది.

'అక్కా,


నీవు వ్రాసిన ఉత్తరం అందింది.

అమ్మ ఆరోగ్యం కులాసాగానే వున్నది. నేను టైపుకు వెళుతునే వున్నాను.

నీవు కొన్నాళ్లు అక్కడ వుండవల్సి వస్తుందేమోనని వ్రాసినమాటకు అమ్మ మనస్సు కష్టపెట్టుకుంటున్నది. అమ్మే భయం ఆమెది ... ఆమెబాధ ఆమెది— మనవి ఎంత మంచి మనస్సులైనా తల్లిగా ఆమె పరిస్థితులకు దిగులు పడటంలో అసహజత్వం లేదేమో ననిపిస్తోంది.

డబ్బుకోసరం మేము ఇబ్బందిపడటం లేదు. నీవు ఇంట్లో వుంచి వెళ్లిన దాంట్లో ఇంకా ఇరవై రూపాయలు






దగ్గు జలుబులు నీర్సమును కలిగిస్తాయి — యితర వ్యాధులకు దారితీస్తాయి

బలము మరియు ఆరోగ్యమునకు వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి

దగ్గు, జలుబులతో రోగ నిరోధక శక్తిని కోల్పోతారు. మీరు నీర్సముగా వుంటారు. అటువంటప్పుడు మీకు యితర వ్యాధులు సోకే అవకాశ ముంటుంది. గనుక వాటర్‌బరీస్ కాంపౌండ్ క్రమంగా త్రాగండి. దీనిలోగల ఓషధులు ఆకలిని వృద్ధి పరుస్తాయి. కోల్పోయిన శక్తిని తిరిగి చేకూరుస్తాయి యితర వ్యాధులు కలగకుండా రోగ నిరోధక శక్తి నిస్తాయి. దీనిలో చేర్చబడిన 'క్రియోసోట్' మరియు 'గయాకోల్' దగ్గు, జలుబులనుండి ఉపశమనము కలిగిస్తాయి.



వాటర్‌బరీస్ కాంపౌండ్ – అత్యంత నమ్మకమైన టానిక్

వార్నర్-హిందుస్థాన్ లిమిటెడ్

ఉండనే వున్నయి—అవసర మనుకుంటే బ్యాంకులో తీసుకు వస్తాను.

మరొక్క మాట—

నిన్న మీ ఆఫీసులో పని చేస్తే సీత కనిపించింది నాకు—నిన్ను గురించి నలుగురూ ఏవేవో అనుకుంటున్నారట. చెప్పాలంటే బాధగా వున్నదంటూ ఏవేవో చెప్పింది. వ్రాయాలంటే నాకు బాధగానే వున్నది...కాని వాళ్లనుకునేవేవీ నిజం గాదని నాకు ఆత్మసాక్షిగా తెలుసు...అందుకే నవ్వి వూరుకున్నాను.

ఉంటా— నీ చెల్లి
శశిరేఖ.'

త్యాగరాజు బాధ పడతాడేమోనని అతడికి ఆ ఉత్తరంలోని విషయాలు చెప్పటానికి సంశయించసాగింది.

ఒక్కసారి తలెత్తి త్యాగరాజు పడుకున్నాడేమోనని చూచింది.

అప్పటికే అతడు నల్లటి దుప్పటిని నిలువెల్లా కప్పుకొని పడుకొనివున్నాడు!

* * *

తెలతెలవారుతుండగా త్యాగరాజుకు మెలకువ వచ్చింది.

కాసేపు కళ్లు తెరుచుకునే పడుకున్నాడు.

రాజేశ్వరి యింకా లేవలేదు.

—అంతా అనుకున్నట్లుగా జరిగినట్లయితే ఈ ఉదయాన తన జీవితంలో ఓ ముఖ్యమయిన సంఘటన జరిగి వుండేది!

మేఘసహాలు

కాని—నిన్న ఎదుర్కొన్న మానసిక ఆందోళన ఈనాడు ఆ పనిని చేయనీయక పోయింది.

—రాజేశ్వరి బాధ పడుతున్న దేవో?'

లేచి బెడ్ మీద కాళ్లు మీదుగా తల పెట్టుకుని కూర్చున్నాడు త్యాగరాజు.

కళ్ల ముందు చంద్రం కదిలాడు.

వాడి పగిలిపోతున్న హృదయాన్ని తనెలా అతకగలడు? — తనెలా అతడిని వోదార్చ గలడు?

అసలు ఎలాటి చంద్రం యెలా అయ్యాడు?

'చంద్రా! నీకెలా తెలుస్తుంది—నీవు నిన్న అన్న మాటలకు నేనెంతగా కుమిలి పోయానో? నన్నెలా అర్థం చేసుకుంటావురా!...నీవు నూరేళ్లు జీవించాలిరా నాన్నా!'

కంటి వెంట నీరు గిర్రున తిరిగింది.

'చంద్రా!...చంద్రా!' తలను అటూ యిటూ బాధగా ఊపసాగాడు.

గొంతు మంట పుడుతోంది.

కళ్లు రెప రెప లాడించాడు.

'అదేవిటి?...ఈ రోజు పెందరాళే లేచారు!...నిద్ర పట్టలేదా?' అన్న రాజేశ్వరి మాటలకు ఉలిక్కి పడ్డాడు త్యాగరాజు.

నీటి పొరలు క్రమ్మిన కళ్లతో తల పైకెత్తితే అంతా మసక మసకగా కనబడింది.

'ఏవిటి? ఏవంటున్నావ్?' అన్నాడు అయోమయంగా.

ఫక్కున నవ్వింది రాజేశ్వరి.

'మీరు అప్పుడే ముసలివారై పోతున్నారు!' అన్నది.

త్యాగరాజు అమాయకంగా నవ్వాడు.

'అయితే నీకు తగనంటావా?' అన్నాడు అప్రయత్నంగా. అలాగే చూస్తూ—ఏదో వాతావరణంలో పెరిగిపోతున్న ఉద్రిక్తతను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా.

. రాజేశ్వరి తీక్షణంగా చూచింది.

తడబడ్డాడు త్యాగరాజు.

'ఎందుకన్నానా అలా' అని బాధ పడ్డాడు.

రాజేశ్వరి వంట యింట్లోకి వెళ్లి పోయింది.

తరువాత కాఫీ గ్లాసు అందిస్తుండగా మౌనంగా నిలబడ్డ రాజేశ్వరి వంక చూస్తూ దీనంగా, 'నన్ను క్షమించు!' అన్నాడు.

'గాయపడ్డ మనస్సుకు మందా అది?' అన్నది తదేకంగా నేలను పరీక్షిస్తున్నట్లుగా చూస్తూ.

'కాదు, పొరబాటున తగిలిన దెబ్బకు కావాలని ఇస్తున్న ఔషదం!'

రాజేశ్వరి బాధ పడింది.


—అతడు అన్న మాటలను తను చాలా సీరియస్‌గా తీసుకున్నందుకు!—

'చేసిన తప్పుకు క్షమాపణలే చెప్పక్కరలేదు—పశ్చాత్తాప పడితేనే దేవుడు మెచ్చుతాడు! — అటువంటిది నేనెంత?' అన్నది నవ్వును విరుస్తూ.

కాఫీ త్రాగి ఖాళీగ్లాసు క్రింద పెడుతూ, 'ఈ రోజున నేను చంద్రం దగ్గరకు వెళ్లను—వాడిని చూడాలన్నా, 'వాడి మాటలు వినాలన్నా నాకు భయంగా వున్నది—నీవు వెళ్లి కాఫీ ఇచ్చిరా!' అన్నాడు.

రాజేశ్వరి తల ఊగిస్తూ, 'అలాగే!' అన్నది.

తరువాత కాఫీ తీసుకొని రాజేశ్వరి బయిల్దేరుతుండగా సత్యవతి అడగనే అడిగింది: 'నీవు వెళుతున్నావేం రాజేశ్వరీ!' అంటూ.



'ఆయనకు తెల్లవార్లూ నిద్ర లేదేవో...కళ్ళు మంటలు పుడుతున్న య్యట!—నేనే వెళ్లొస్తానని బయల్దే రాను!' అన్నది త్యాగరాజు వంక చూస్తూ, గుంభనగా నవ్వి.

'నీవెందుకు — నేను వెళ్లివస్తానులే, ఇటు ఇవ్వు!' అన్నది సత్యవతి.

'సత్యవతీ! వెళ్ళిరానీయ్ ... నీవు మామూలుగా వెళుదువుగానీ లే!' అన్నాడు త్యాగరాజు.

* * *

తొమ్మిది గంటలయింది?

త్యాగరాజు కావాలని మరోసారి కాఫీ కలిపించుకు తాగుతున్నాడు.

అప్పటికి సత్యవతి చంద్రం దగ్గరకు వెళ్లి వో పావుగంట అయింది.

వంటయింట్లో గడప అవతలగా పంచీ వేసుకొని కూర్చున్నాడు త్యాగరాజు

'ఇప్పుడిచ్చిన కాఫీ చాలా అద్భుతంగా వున్నది!' అన్నాడు మరుక్షణంలోనే ఏదో తప్పుచేసినవాడిలా నవ్వి, 'అహాఁ... నీవు కాఫీ ఎప్పుడు కలిపినా బాగానే వుంటుంది!' అన్నాడు.

'—ఇంతలోనే కోపం తెచ్చుకునే టందుకు నేనేమైనా చిన్నపిల్లననుకుంటున్నారా?' అన్నది రాజేశ్వరి నవ్వి కన్నార్పకుండా త్యాగరాజు మొఖంలోకి చూస్తూ.

'...అదిగాదు నా ఉద్దేశ్యం!' తడబడ్డాడు.

'మరి దేనికి బుజాలు తడుముకోవటం?' రెట్టిస్తున్నట్లుగా అడిగింది.

ఒక్కక్షణం సాలోచనగా ఆగి, 'నేనీ మధ్య చాలా తెలివితక్కువగా మాట్లాడుతున్నాను...అందువలన, నా తెలివి తక్కువను కప్పిపుచ్చుకోవటానికి మరిన్ని తప్పులు చేయవలసి వస్తోంది!' అని ఫక్కున నవ్వాడు.

రాజేశ్వరీ నవ్వింది.

తరువాత వో నిముషం ఆగి, ఇంతకీ ఈవ్వాట మీ కార్యక్రమమేమిటి?—శకుంతలను చూడటానికైనా వెళుతున్నారా?' అడిగింది.

'వెళ్లొస్తాను!...నిన్న సాయంత్రమే వస్తానని చెప్పి వెళ్ళలేక పోయాను!' అన్నాడు కొద్దిగా పశ్చాత్తాప కంఠంతో

తల్లినుండి పిల్లకు పారంపర్యా వుడ్‌వార్డ్స్ వార్త వాడుకగా వస్తోంది

మీ శిశువును

వుడ్‌వార్డ్స్

గ్రైప్ వాటర్‌తో

ఆరోగ్యంగాను, ఆనందంగాను వుంచండి

తరతరాలనుంచి తెలివైన తల్లులు తమ శిశువులకు వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర్‌ను వాడియున్నారు. వుడ్‌వార్డ్స్' కడుపు నొప్పి, పైత్యం, వాయువు మరియు పళ్ల వచ్చునప్పటి జబ్బులు, ఈ బాధల నుండి తక్షణ విముక్తి కలిగిస్తుంది.



సంతోషంగా వుండండి.
నిబ్బరంగా వుండండి.
సర్వదా ఒక సీసాను
దగ్గిరుంచుకోండి.

వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర
తెలివైన తల్లులు
వంద ఏళ్లకు మించి
వాడుచున్నారు.

AT. 30 TL

ఆ కూర్చున్న చోటునుండి లేచాడు: 'స్నానానికి నీళ్ళుతోడు !'

ఇతతల గదిలోకి వచ్చిన వాడల్లా అల్లా గడపదాటి వంటయింట్లోకి వెళ్లి స్టౌమీద నీళ్లు దించుతున్న రాజేశ్వరితో, 'మరి. ఇంటికి ఇంతకీ ఉత్తరం వ్రాశావా ?' అడిగాడు.

'ఉత్తరం వ్రాయటమూ అయింది, జవాబు రావటమూ అయింది !'

'అక్కడ క్షేమమేగదా, అంతా?'

'ఆహాఁ!'అని ఒక్కక్షణం స్థిరంగా అతడి మొఖంలోకి చూచి, 'నా పెట్లో పైనే వున్నది...కాస్త తీసుకొని చూడండి బాబూ !' అన్నది చెల్లెలి వ్రాతలను

మేఘమాల

తను చాలా తేలిగ్గా తీసుకుంటున్నట్లుగా.

—ఆమెకు ఉత్తరం రాలేదని అబద్ధం ఆడటం ఇష్టంలేదు. నిజం చెబుతూ చెల్లెలు వ్రాసిన విషయాన్ని త్యాగరాజు నుండి దాచటమూ యిష్టంలేదు — రాత్రంతా ఆలోచించిన మీదట 'త్యాగరాజు బాధపడ్డా' అతడికి చెప్పటానికె నిర్ణయించుకున్నది !

—అందుకే అలా అన్నది !

'నీ ఉత్తరం నే నెందుకు చదవాలి?' అన్నాడు వెనక్కు తిరగబోతూ.

'నా కంటూ వేరే కొన్ని రహస్యాలుండటం వలన మీ కేమైనా లాభ మున్నదా ?' అన్నది వంటయింట్లోంచి వెనుక భాగంలోకి వెళ్ళబోతూ—వేడినీళ్ళ బక్కెట్‌తో—మొఖం వెనక్కు తిప్పి !

'నష్టమూ లేదుగా !' అన్నాడు నవ్వి.

'అలా మీరు చూడకపోవటం వలననే నాకు నష్టమున్నదేమో ననిపిస్తోంది — అందుకే చూడమన్నాను !' అవతలకు వెళ్ళిపోయింది, ఇక అక్కడ వుండటం యిష్టం లేనట్లుగా.

ఒక్క క్షణం తటాపటాయించి ఆ గది మూలగా వున్న పెట్టె మూత తీసి పైనే వున్న ఉత్తరాన్ని చేతిలోకి తీసుకున్నాడు.

త్యాగరాజు ఆ ఉత్తరం చదువుతూనే అప్రతిభుడయ్యాడు — అలాంటిది తాను ఊహించనే లేదు!

ఆవేశంగా, 'రాజా!' అంటూ వెనుదిరిగిన అతడికి, అతడి మొఖంలోకి చూస్తూ వెనగ్గా నిలబడివున్న రాజేశ్వరి కనబడింది.

కలవరంతో ఆమె భుజాల మీద చేతులు వేసి ఊపుతూ, 'రాజేశ్వరీ! ఏమిటిది?' అన్నాడు ఉద్రేకంగా.

మొఖమంతా చెమటలు పట్టింది.


'నాకెలా తెలుస్తోంది—నేను వ్రాశానా ఆ ఉత్తరం!' అన్నది నిర్లక్ష్యంగా. 'అయినా ఎందుకంతగా ఆవేశపడతారు—లోకులు కాకులు!'

త్యాగరాజు ఉద్రేకంగా రాజేశ్వరి మొఖంలోకి చూస్తూ అలాగే వుండిపోయాడు.

'నేను పొరబాటు చేశాను...నేను పొరబాటు చేశాను!' పెదిమలు అల్లలాడినయి.

—మనస్సు మరోసారి విలపించింది!

(ఇంకా ఉంది)



ఎలెక్ట్రిక్ & రేడియో
ఇంజనీరింగ్ కోర్సు

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, ఆర్మేచర్ వైండింగ్, ఎలెక్ట్రికల్ సూపర్ వైజరీ, వైరింగ్ వగైరాలకు సమగ్రమైన గైడ్ (800 బొమ్మలు గలది. రు. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.

M. CHANDRAS (E)
Box No. 1271. Delhi 6.

వాయిదాలచెల్లింపుపై ట్రాన్సిస్టర్



నెలకు రు. 10/- వంతున వాయిదాలపై చెల్లించి ప్రపంచ ఖ్యాతి గల నేషనల్-70 3 బ్యాండ్స్, ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ గ్యారంటీతో పొందండి. ప్రతి గ్రామము పట్టణమునకు పంపబడును. వ్రాయండి.

MUSIC & SOUND (ASVPM-10)
P. B 1576, Delhi-6.

కార్యం ఫలించడానికి తగిన సాధన సంపత్తి అవసరం. ఇది సామాన్యుల విషయం. స్వయంగా అసాధారణమైన శక్తి కలవారికి తగిన సాధనాలతో నిమిత్తం లేదు. సామాన్యులైన రాజులు శత్రువుల మీదికి దాడి వెడలాలంటే శత్రుసేన కంటె బలవత్తరమైన సైన్యాన్ని సంపాదించుకోవాలి. కాని అర్జునుడి వంటి మహావీరుడు సాధన సంపత్తి లేకుండానే - పిరికివంద అయిన ఉత్తరకుమారుని సారథ్యంతో ఏకాకిగానే భీష్మ, ద్రోణ, కృప, కర్ణాది మహావీరులను ఓడించగలిగాడు. దానికి ఆత్మశక్తి కారణం. తగిన సాధనాలుంటే పనులు జరుపుకోవడం విశేషం కాదు. అవి లేనప్పుడు కార్యం సాధిస్తేనే ఘనత వెల్లడి అవుతుంది. దీన్ని గురించిన ఎన్నో ఉదాహరణాలు మన వాఙ్మయంలో లభిస్తాయి అందులో ఒకటి సూర్యుణ్ణి గురించినది!

సూర్యుడు జగత్తు యొక్క తూర్పు కొననుంచి పడమటి చివరకు వేలకొద్దీ కోసులదూరం పోవడానికి- ఉదయం నుంచి సాయంకాలం వరకూ-నాలుగు జాముల కాలాన్నే తీసుకుంటాడు. గమ్యాన్ని చేరడానికి అతనికి తగిన సాధనాలున్నాయా? లేవు. అతని రథం చూడగా ఒంటి చక్రం ఉన్నది. దానికి పూన్చిన గుర్రాలా - బేసి సంఖ్యలో- ఏడు. పగ్గాలా-కాఠిన్యం లేకుండా సున్నితంగా ఉన్న పాములు! మార్గమా, ఆధారం లేని ఆకాశమార్గం! సారథినీ చూద్దామా- తొడలు లేని కుంటి అరుణుడు.



సంకల్పసిద్ధి

బులుసు వెంకటరమణయ్య

అయినా - సూర్యుడు మహాశక్తి శాలన్నుడు కావడంవల్ల శ్రమ లేకుండానే ప్రయాణం సాగించి గమ్యాన్ని చేరుకున్నాడు.


ఈ విషయాన్నే సుప్రసిద్ధమైన యీ శ్లోకం వెల్లడిస్తున్నది-


'రథస్యైకం చక్రం
భుజగయమితాః సప్త తురగాః
నిరాలంబో మార్గ
శ్చరణ వికలః సారథిరపి,
రవిర్యాత్యేవాంతం
ప్రతిదిన మపారస్య జగతః
క్రియా సిద్ధిః సత్త్వే
భవతి మహతాం నోపకరణే.'

ఈ విధంగానే మన్మథుడు పుష్పమయాలైన విల్లమ్ములతో ముల్లోకాలనూ కలత పెట్టడానికిన్నీ శ్రీరాముడు అపారమైన పారావారాన్ని దాటి కోతిమూకల సహాయంతో రావణ బ్రహ్మను సంహరించడానికిన్నీ, వారి వారికుండే ఆత్మబలమే కారణం!

ఆత్మశక్తి ఎంత గొప్ప పనినైనా చేయిస్తుంది, యుగాల తరంనాటి మాట యెందుకు? గాంధీమహాత్ముడు, మహాబలవంతులై అనేక విధాల యుద్ధోపకరణాలు కలిగి, శతాబ్దాలతరబడి భారతదేశంలో వేళ్లూనుకొని నిరంకుశ ప్రభుత్వాన్ని సాగించిన ఆంగ్లేయులతో ఎలా పోరి, స్వాతంత్ర్య సంకల్పాన్ని సాధించగలిగాడు? అతని సాధనం ఏమిటి? నూలు వడికే కవ్వరాట్నమే కదా! వేలకొలది సత్యాగ్రహుల స్థితి జీవిత సంశయావస్థలో ఉన్నప్పుడు ఆయన దాన్ని ఎదుర్కొనడానికి ప్రధానమైనది ఆత్మశక్తే కదా!

ఆత్మశక్తి ఉన్నవ్వాడు తగిన సాధనాలు లేకుండానే పని జరిగిపోతుంది. అది లేనప్పుడు ఎన్ని గొప్ప సాధనాలున్నప్పటికిన్నీ పని జరగదు. ●





తప్పు

రాంబాబు

తలుపు తడుతున్న శబ్దమైతే వెళ్ళి తలుపు తీసింది రేణు. ఎదురుగా ఒక స్టెయిన్‌లెస్ స్టీల్ గిన్నె పట్టుకుని కనిపించాడు సుధాకర్. 'సాయంత్రం పూట కాస్త పాలు తీసుకుంటోంటారా? మీ పాలమనిషి నాకుకూడా ఇస్తోంది. రోజూ నేను ఆఫీసునుండి వచ్చేసరికి అది వెళ్ళిపోవటం జరుగుతోంది. మీరు యిబ్బంది అనుకోక పోతే...'

'అబ్బే, యిబ్బందికేముందండీ. మాకు పోసినప్పుడే మీకుకూడా పోయించుకోవటమే కదా.' అని పాలగిన్నె అందుకుంది.

అతను థాంక్స్ చెప్పి వెళ్ళిపోయాడు. తలుపు వేసివచ్చి, పత్రిక చదువుతూ పడుకుంది. ఎప్పుడు నిద్రపట్టిందో తెలియదు. లేచేసరికి నాలుగు దాటింది. వెళ్ళి పనిమనిషి కోసం పెరటితలుపు గడియం తీసి వచ్చింది. పాలమనిషికేక విని, గిన్నె

పుచ్చుకుని వెళ్ళి ముందుతలుపు తీసింది. పాలు తీసుకుంటోండగా సుధాకర్ మాట గుర్తువచ్చింది. తమకోసం పాలుపొయ్యటం అయిపోగానే పాలమనిషిని ఆగమని చెప్పి లోపలికివెళ్ళి ఆ గిన్నెపెట్టేసి, సుధాకర్ ఇచ్చిన గిన్నె పట్టుకుని వచ్చింది. 'ఈ పక్క ఇంటాయన పాలుకూడా ఇక్కడే పోస్తూఉండు ఇకముందునుంచి, ఆయన నాకు చెప్పి వెళ్ళారు' అని అందులోకూడా పాలు పుచ్చుకుని, తలుపు వేసేసి లోపలికి వచ్చింది. అతని గిన్నెమీద మూతపెట్టి, స్టౌ వెలిగించి తమ గిన్నెని దానిమీద పెట్టింది. పాలు ఒక మరుగు రాగానే దింపేసి మూతని కొద్దిగా ఖాళీ వుండేటట్లు వేసి, పడకగదిలోకి వెళ్ళి కూర్చుంది. పనిమనిషి వచ్చినట్లుంది గిన్నెలు తీస్తున్న శబ్దం అవుతోంది.

ఇంతలో తలుపు చప్పుడైతే వెళ్ళి తెరిచింది. సుధాకర్. లోపలికి వెళ్ళి, పాల గిన్నె తీసుకుని వచ్చేసరికి అతను డ్రాయింగ్ రూమ్‌లో నిలబడి బుక్‌రాక్ మీద పెట్టిఉన్న వీక్లీ చూస్తున్నాడు. ఆమెని చూడగానే వీక్లీ బుక్‌రాక్‌మీద పెట్టేసి, 'సారీ, మీకు చాలా ట్రబుల్ ఇస్తున్నట్లున్నాను' అన్నాడు, గిన్నె అందుకోవటానికి ఆమె వైపు రెండడుగులు వేస్తూ. 'అబ్బే ఏం ట్రబుల్ లేదండి' అంది. అతను రెండు చేతులూ చాపి గిన్నెని అందుకున్నాడు. అలా అందుకోవటంలో అతని చేతివేళ్ళు ఆమెవేళ్ళకి తగిలాయి. అతను 'వస్తానండి' అని, వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు.

ఆమె తలుపు వేసి గడియారంకేసి చూసింది. అయిదుంపావు అయింది. మోహన్ ఇంకొక అరగంటలో వస్తాడు. టీపాయ్‌మీద పడివున్న కుట్టు సామాను తీసి లోపలపెట్టి, ఫ్లవర్‌వాజ్‌లో ఉన్న పువ్వుల్ని మార్చింది. మోహన్‌కి ఇంట్లో అన్నీ సరిగ్గా అమర్చివుండటం ఇష్టం. అన్నీ సర్ది, గుమ్మందగ్గర నిలబడి, అంతా సరిగ్గావుందని చూసుకుని, వెళ్ళి ముఖం కడుక్కుని వచ్చింది. అద్దం ముందు కూర్చుని ముఖానికి లాక్టో కాలమిన్ రాసుకుని దానిమీద కొంచెం లాక్మె నాచురల్ ఫేస్‌పౌడర్ అద్దింది. ఆమెకి నాచురల్ అన్నట్టే ఇష్టంలేదు కాని మోహన్‌కి ఇష్టం. నుదుటిమీద పింక్ లిప్‌స్టిక్‌తో బొట్టు పెట్టుకుంది. అదికూడా మోహన్‌కోసమే. పెదాలు ఏరంగులోఉంటే అదేరంగులో బొట్టు కూడా ఉండాలంటాడు మోహన్. అతనివన్నీ చాలా చిత్రమైన ఉద్దేశ్యాలు. చంద్రహారంలాంటి కొట్టొచ్చేటట్లు కనపడే నగలు ఇష్టంలేదు. ఒక సన్నని గొలుసు మెడలోఉంటే ఉండే అందం మెడ కనిపించకుండా నగలతో కప్పేస్తే ఉంటుందా—అంటాడు. చీర బాగానేఉంది కాబట్టి మార్చుకోనక్కరలేదనుకుంది అద్దంలో చూసుకుంటూ. మోహన్‌కి తను ఎప్పుడూ ముస్తాబై ఉండటం ఇష్టం. అదికూడా మరీ ఎబ్బెట్టుగా కనిపించేటట్లు అవకూడదు. తొందరలో పౌడరు వేసుకుని సరిగ్గా తుడుచుకోకపోతే, అందరి ఎదురుగానే 'రేణూ! నువ్వు లోపలికి వెళ్ళి కాస్త ఆ పౌడరు తుడుచుకుని వస్తే వేమిటి!' అనేస్తాడు.

తలుపు చప్పుడయింది. ఆ తలుపుమీద కొట్టే విధానాన్ని బట్టే మోహన్ అని తెలుసుకుంది. వెళ్ళి తలుపు తెరిచింది. అతను లోపలికి వచ్చి, కాళ్ళూ చేతులూ కడుక్కుని, పేపరు చదువుతూ కూర్చున్నాడు. రేణు రెండు ప్లేట్లలో రెండు మైసూరుపాకు ముక్కలు, కాస్త కారపూస తీసుకుని వెళ్ళి అతని ముందు పెట్టింది. లోపలికివచ్చి టీ తయారుచేసి టీ పాట్‌లో పోసి, అదీ, రెండుకప్పులూ రెండు సాసర్లు ట్రేలో పెట్టింది. టీ పాట్‌కి టీ కోజీతొడిగి, ట్రేని తీసుకుని వెళ్ళి టీపాయ్‌మీద పెట్టి, తనుకూడా అతని ప్రక్కని కూర్చుంది. అతను తల ఎత్తి ఆమె వచ్చి కూర్చోవటం చూసి, పేపరు చదువుతోనే కొంచెం కొంచెం కారపూస తీసుకుని తినటం మొదలుపెట్టాడు. అసలు ఆమెకి తీపి యిష్టం లేదు. కాని అతనికి చాలా యిష్టం. అందుకని చేస్తుంది. చెయ్యటమే కాదు— తింటుంది కూడా. ఆమె తినకపోతే అతను కూడా తినడు.

టిఫిన్ తినటం అయిపోయిన తరువాత నెమ్మదిగా టీ పోసింది. అదికూడా అతను పేపరులోకి చూస్తూనే త్రాగసాగాడు.

ఇది ఆమెకి యిష్టం వుండదు. రోజుల్లో ఎవరితోనూ మాట్లాడకుండా వుండదు. కనీసం తను అయినా వచ్చిన తరువాత కబుర్లు చెప్పుతే కాస్త తోస్తుంది. దీని తరువాత చేసే కార్యక్రమం ఏమిటో ఆమెకి తెలుసు. సుబ్బారావుగారు ఇచ్చి వెళ్ళిన ట్రాన్సిస్టరో లేక వెంకట్రావుగారు ఇచ్చి వెళ్ళిన రికార్డు చేంజరో రిపేరు చేస్తూ కూర్చుంటాడు. అతనికి వున్న స్నేహితులుకూడా అటువంటివారే. ఎప్పుడు చూసినా ఏదో సహాయం తీసుకోవటమే తప్ప, సహాయం చేసేవారెవరూ లేరు. భోజనం వేళవరకూ వాటితో సతమతమై, భోజనం చేసిన తరువాత రాత్రి పడుకునేటప్పుడు తీరుబడి అవుతుంది — తనని పలకరించడానికి. 'రేణూ! నువ్వు లేనిదే నేను బ్రతకలేను సుమా!' అంటాడు. 'ఏం? వంట వండడానికి ఎవరూ ఉండరనా ఏమిటి?' అని అందామని అనుకుంటుంది కాని అనలేదు. అది అతనిమాటల ప్రభావమో లేక అతనంటే తనకివున్న ప్రేమో ఆమెకి తెలియదు. అతని కౌగిట్లో కరిగిపోయి అతను చెప్పినదంతా మౌనంగా వింటూ ఊరుకుంటుంది.

టీ త్రాగటం పూర్తిచేసి, వంటగదిలోకి వెళ్ళి వంటపని మొదలుపెట్టింది. ప్రొద్దున్న చేసిన పప్పుపులుసు ఉండనే ఉంది. ఇంక అన్నం పడెయ్యటమూ, కూర వండటమే. స్టౌమీద నీళ్ళుపడేసి బియ్యం కొలిచింది. కూర ఏం చేద్దామా అని ఒక్కక్షణం ఆలోచించి, రెండు వంకాయలూ మూడు బంగాళదుంపలూ తీసి పెట్టింది. స్టౌమీద పడేసిన నీళ్ళు మరగటం మొదలు పెట్టగానే బియ్యం అందులో పోసి, కత్తిపీట ముందు వేసుకుని కూర్చోబోతోంటే, విమానంలాంటి శబ్దం వినిపించింది. ఆ శబ్దం అంతకంతకూ తమ ఇంటివైపే వస్తున్నట్లనిపిస్తే, ఏమిటో చూద్దామని డ్రాయింగ్ రూమ్‌లోకి వచ్చింది. మోహన్ అప్పుడే గుమ్మం వద్ద నిలబడి చూస్తున్నాడు ఏదో ఆకారం తమ ఇంటివైపే ఏరోప్లేనులా చప్పుడు చేసుకుంటూ వస్తోంది. ఆ లైట్లు చూస్తే కారులాగ ఉంది.

ఆ ఆకారం సరిగ్గా తమ ఇంటి ముందుకే వచ్చి ఆగింది, అప్పుడు పోలు

మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు

1.తెల్సుకోదగ్గవి:- మీ జీవితసుఖసంతోషాలకు మీరుతెలుసుకోదగ్గ అనేక వందల అద్భుత విషయాలు. రూ 5-00

2.అద్భుతహాస్య కథలు:- మీరు నవ్వటానికి యితరులను బాగా నవ్వించటానికి కొన్ని వందల నవ్వించే కథలు. రూ.3-50.

3.చేతిపనులు:- చిన్నపరిశ్రమలకు పర్వాకే సంపాదనకు ఎన్నో రకాల సరుకులు, సులభంగాచేసుకొనే విధానాలు రూ.3-50.

4.మంత్రశక్తి:- మీకోర్కెలు నెరవేర్చుకోవటానికి వివిధమంత్రాలు వాటి అద్భుత రహస్యాలు సాధనమార్గాలు. రూ.3-50.

5.జీవితరహస్యాలు:- మీదాంపత్యజీవితాన్ని సంపూర్ణ ఆనందమయం చేసుకోవటానికి అనేక దివ్యకామసూత్రాలు రూ.3-50

6.యువతి:- స్త్రీలనుగురించి యువతీయువకులు తెలుసుకోదగిన అనేక అద్భుత కుతూహలవిషయాలు రూ.3-50.


7.సంతానము:- కామసుఖాలు అనుభవించుచు కూడ అవసరం లేనపుడు గర్భంరాకుండా 60 సులభ మార్గాలు. రూ.3-50.

గీటి రచన ఎ.యస్.మూర్తి, యం.ఏ. పోస్టు ఖర్చులు ఉచితం.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు.2., ఆంధ్రకు వ్రాస్తే మీకు కావలసినవి వి.పి. పోస్టుద్వారా పంపబడును.

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టర్

కాయల్




(గ్యా రం టి తో)

3 బ్యాండ్, ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్.

ట్రాన్సిస్టర్, వెలకు రు. 5/- వంతున చెల్లించి పొందండి. ధర రు. 165. ప్రతి గ్రామము మరియు టౌనుకు పంపవచ్చును.

VIRLA AGENCIES (30)
Roop Nagar, Delhi—7.



మడమ
పగుళ్ళు?



లిచెన్సా

వాడండి

DZ1613ATG

తప్పు

కున్నారు—అది ప్రభాకరంగారి కారని. అందులోంచి ఆయన, భార్య దిగారు. మోహన్ వడివడిగా లోపలికివెళ్ళి వీధిలో పెట్టే బల్బుని తీసుకుని వచ్చి పెట్టే ప్రయత్నంలో ఉండగానే, మామూలుగా ఎప్పుడూ జరిగేటట్లే వాళ్ళు టార్చి సహాయంతో రావటం, నమస్కారాలూ అవీ అయి వాళ్ళు లోపలికి వెళ్ళటం కూడా అయిపోయింది.

మోహన్‌కూడా లోపలికి వచ్చి 'ఏమిటండీ! ఇవాళ చీకట్లో వచ్చినట్టున్నారు' అన్నాడు నవ్వుతూ.

'మీ ఇంటికి వచ్చేదారిలో ఆ టర్నింగ్ వద్ద ఎత్తుగా ఉంది చూడండీ—ఆ కిళ్ళీ కొట్టుదగ్గర—అక్కడ సైలెంసరు ఊడిపోయింది. మీరు ఇంక ఇక్కడ తారు రోడ్డు వేయించాలి' అన్నారు ఆయన హాస్యంగా.

రేణు లోపలికి వెళ్ళి అన్నం అయిపోగానే దింపేసి కాఫీ తయారు చేసి తీసుకుని వచ్చింది. కాఫీలు త్రాగటం అయ్యాక మరో అరగంట కూర్చుని వాళ్ళు వెళ్ళిపోయారు.

వాళ్ళు వెళ్ళిపోయాక ఏవో కబుర్లు చెప్పుకుంటూ అక్కడే కూర్చుండిపోయారు ఇద్దరూ. కొంతసేపటికి టైము చూసేసరికి తొమ్మిది దాటింది. 'అయ్యో నేనింకా కూర చెయ్యాలి' అని గబుక్కుని లేచింది రేణు.

'సరే ఇప్పుడింక కూరేం చేస్తావులే కాని, నదు, అవకాయ వేసుకుని తినేద్దాం ఈరోజుకి' అన్నాడు మోహన్.

'అదేమిటి? వట్టి ఆవకాయతోనా? పోనీ నాలుగు అప్పడాలు వేయిస్తాను. ఇప్పుడే ఐదు నిమిషాల్లో' అంది రేణు.

మోహన్ లేచి బట్టలు మార్చుకుని ఆమె వద్దంటున్నా వినిపించుకోకుండా ఆమెచేతిలోనుండి అట్లకాడ లాక్కుని, తనే స్వయంగా అప్పడాలు వేయించాడు. పైకి చిరుకోపం నటించినా, రేణు అతను తనపై చూపిస్తున్న ఆపేక్షకి లోపల ఆనందించింది.

మర్నాడు మధ్యాహ్నం సుధాకర్ మళ్ళీ వచ్చి పాలగిన్నె ఇచ్చి వెళ్ళాడు. అప్పుడు గుర్తు వచ్చింది రేణుకి—తను ఈ సంగతి ఇంకా మోహన్‌కి చెప్పలేదని. ఆరోజు అతను ఆఫీసునుండి రాగానే చెప్పాలనుకుంది. అసలు నిన్ననే చెప్పివుంటే బాగుండేది. అప్పుడే రెండు రోజులయిపోయింది. ఏమైనా అనుకుంటాడేమో—అనుకుంది.


మళ్ళీ సరిగ్గా ఐదూ పది నిమిషాలకి సుధాకర్ వచ్చాడు. ఈసారి కూడా పాలగిన్నె అతనికి అందిచ్చేటప్పుడు అతని చేతివేళ్ళు ఆమె వేళ్ళకి తగిలాయి. గిన్నె అందుకున్న తరువాత రెండు నిమిషాలు ఏదో మాట్లాడి వెళ్ళిపోయాడు. కూర్చోమందామనుకుని — మళ్ళీ ఎందుకులే — అని ఊరుకుంది.

అంట్లు తోమటం అయినట్లుంది, పనిమనిషి చీపురు పుచ్చుకుని ఊడ్చులకి వచ్చింది.

లోపలికి వచ్చి అద్దం ముందు కూర్చుని ముస్తాబవటం మొదలు పెట్టింది. మనస్సు ఎందుకో సుధాకర్ మీదికి వెళ్ళింది. అతనికి ఇంకా పెళ్ళి కాలేదు. రంగు కొంచెం తక్కువన్నమాట కాని మనిషి అందగాడే. ముఖం కొద్దిగా మనోజ్‌కుమార్‌లాగ ఉంటుంది. తను ఇంకా అలా కనపడాలని కాబోలు, జుత్తుని కూడా ఆ స్టైల్‌లోనే పెంచాడు. మోహన్ ఎప్పుడు అతని గురించి చెప్పినా 'మన మనోజ్‌కుమార్' అనే చెప్పతాడు. తనకి అసలు మనోజ్‌కుమార్ అంటే చాలా ఇష్టం కాని మోహన్‌కి ఇష్టం లేదు. 'మగవాడంటే మగవాడిలాగ ఉండాలి. మనోజ్‌కుమార్ నడక, మాటతీరు, ఆ తల ఆడించటం — అంతా ఆడవాళ్ళలాగ ఉంటుంది. షీన్ కన్నెరీ చూడు — నిజమైన మగవాడు' అంటాడు.

సాయంత్రం మోహన్ ఇంటికి రాగానే, 'అన్నట్టు సుధాకర్ లేడూ—పక్క ఇంటతను—అతను వచ్చి, మనం తీసుకునప్పుడే తనకి కూడా పాలు తీసుకోమని రిక్వెస్ట్ చేసాడు. అతను ఆఫీసు నుండి వచ్చేసరికి రోజూ పాల మనిషి వెళ్ళిపోతోందిట.' అంది. కాని, తనకి తెలియకుండానే అంత తెలివిగా ఎలా మాట్లాడగలిగిందో తనకే ఆశ్చర్యం వేసింది. ఇలా చెప్పటంలో తను అప్పుడే

మీ పాడిసంపద ద్వారా అధిక ఆదాయానికి NSF మేతలు



(NSF) పశువుల మేతను మీ ఆవులకు మరియు బర్రెలకూ. (NSF) కోళ్ళమేతను మీ కోడిపిల్లలకూ. పెట్టలకూ మరియు పుంజులకు ఇవ్వండి.

అద్భుత పరిణామము!

ఎందుకనగా (NSF) మేతలు అద్భుతమైన శక్తిగలవి. మాచే ప్రత్యేకంగా సాగుబడి చెయ్యబడిన ధాన్యరాసులతో తయారైనవి శ్రేష్ఠమైనవి. చౌకైనవి. ముందుగానే పరీక్షింపబడిన తరనిర్ణయము. మన్నిక. రుచిగలవి. సాధారణ పశువుల మేతలు మరియు కోళ్ళ మేతలలో కానరాని పుష్టిదాయకమైన పదార్థముల కలయిక.

ఆధునిక విజ్ఞాన సమయజ్ఞానములో తయారు చేయబడినది.

50 కిలోగ్రాముల సంచులలో గుండరూపమున లేక చిన్న అణువులుగాను పశువులమేత మరియు కోళ్ళమేత లభించును.




NSF

తయారుచేయువారు:

ది నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.,

(ఇది ఒక రాష్ట్రప్రభుత్వ కంపెనీ)

షక్కర్‌నగర్. నిజామాబాద్ జిల్లా (ఆంధ్ర ప్రదేశ్)



వివరాలకు సంప్రదించండి:

కేంద్ర కార్యాలయము:

ఫతేమైదాన్‌రోడ్డు, హైదరాబాద్-4 (ఆంధ్ర ప్రదేశ్)

బ్రాంచి ఆఫీసు:

ఏలూరురోడ్డు, విజయవాడ-2 (ఆంధ్ర ప్రదేశ్)

FDSNSF:284TB.

తప్పు

అతని కోసం పాలు తీసుకుంటున్నట్లు వ్యక్తం కాలేదు. అలా అని అబద్ధం చెప్పినట్లూ అవలేదు. పైగా అతని అనుమతి తీసుకుంటున్నట్లూ అయింది.

'ఎవరూ మన మనోజ్‌కుమారే? పోనీ తీసుకో. దానికేముంది? నీకూ ఏదో అసలు మనోజ్‌కుమార్ కాకపోయినా, అలాంటి పోలికలున్న వాడేనా రోజూ కంట బడుతున్నాడని తృప్తి వుంటుంది' అన్నాడు నవ్వుతూ.

'నువ్వు అలా అంటే తీసుకోను' అంది ముఖం కొంచెం కోపంగా పెట్టి.

'అబ్బే ఏంలేదు. ఊరికే సరదాకి అన్నాను. అతను పాపం అలా రిక్వెస్ట్ చేస్తే, మానేస్తామా' అన్నాడు. ఆ సంభాషణ అంతటితో ముగిసింది.

మూడవరోజున ఆమె పాలగిన్నె ఇస్తున్నప్పుడు కావాలని ఒక చెయ్యి గిన్నె క్రిందపెట్టి అందిచ్చింది. సుధాకర్ అన్నాళ్లూ, రెండు చేతులతోనూ అంచుని పట్టుకునే అందుకునేవాడు. అలాంటిది ఆరోజు—కేవలం గిన్నె పడిపోకుండా అతి జాగ్రత్తగా పట్టుకుంటున్నట్లు—ఒక చెయ్యి ఆమె చెయ్యి క్రింద ఆన్చి, గిన్నెని అందుకున్నాడు. ఆమెకి ఈసారి కొంచెం కోపం వచ్చింది. అతను వెడితే తలుపు వేద్దామని నిలబడి ఉంది కాని అతను వెళ్లలేదు. ఆమె చీరకేసి పరిశీలనగా చూస్తూ నిలబడ్డాడు. 'ఎక్కడ కొన్నారండి ఈ చీర? చాలా బాగుంది' అన్నాడు.

అప్రయత్నంగానే చీరకేసి చూసుకుంది. తెల్ల ఖటావు వాయిల్‌మీద మట్టిరంగు ప్రింట్. పోయినవారమే కొంది. అది మొదటిసారి కట్టుకోవటం కూడా. అతని మీద తనకి వచ్చిన కోపాన్ని తాత్కాలికంగా మర్చిపోయి, 'ఇక్కడే పోయిన వారంలో కొన్నాను' అంది. అతను కొద్ది క్షణాలు ఊరుకుని, 'మీరు ఏమీ అనుకోక పోతే ఒక మాట చెప్పాలని ఉంది' అన్నాడు.

'ఏమిటి?' అని అడిగింది.

'మీ చీరల సెలెక్షన్ చాలా బాగుంటుంది' అన్నాడు.

అతనివద్దనుండి అటువంటిమాట ఆశించని ఆమె ఏమీ మాట్లాడలేదు. కొద్ది క్షణాలు ఆగి, 'ఇట్ ఈజ్ ఎ కాంప్లిమెంట్. మైండ్ యూ' అన్నాడు.

ఒక స్త్రీకి తనని ఎవరైనా పొగిడినప్పుడు కలిగే ఆనందం, బలహీనత ఆమెలో కలిగి, అతని కళ్లల్లోకి చూస్తూ 'థాంక్స్' అంది నవ్వుతూ. అతను వెళ్లిపోయాడు.


వెళ్లి ముఖం కడుక్కుని అద్దం ముందు కూర్చుని ముస్తాబు చేసుకోవటం మొదలుపెట్టింది. సుధాకర్ ఆ విధంగా తన చేతిలోనుండి పాలగిన్నె అందుకోవటం, ఆ విధంగా పొగడటం తప్పుగా తోచినా, ఎందుకో అతని ఆ చేష్ట, మాట తనకి నిజంగా కోపం తెప్పించాయని మాత్రం చెప్పుకోలేక పోతోంది.

మోహన్ రాగానే తన కొత్తచీర గురించి అతను ఏమంటాడో అని ఆతృతగా చూడసాగింది కాని అతను ఏమీ అనక పోవటంతో నిస్పృహ చెందింది. అక్కడికీ అతనికి టిఫిన్ పెట్టేటప్పుడు అతని వొళ్లోకి పమిటని జార్చింది కాని అతను గమనించలేదు. ఇంక ఉండబట్టలేక 'ఈ చీర చూశావా? మొన్న మనం వెళ్లినప్పుడు కొన్నది' అంది.

అతను తల ఎత్తిచూసి. 'ఓహ్! బ్యూటిఫుల్, ఇలా దగ్గరికి రా' అని ఆమె దగ్గరికి రాగానే బుగ్గమీద గిల్లి, 'మ్యాచింగ్' అన్నాడు. లేనినవ్వు తెచ్చిపెట్టుకుని 'థాంక్స్' అంది. అతను అలా అనటం కేవలం తనని తృప్తి పరచడానికేనని ఆమెకి తెలుసు.

మర్నాడు సాయంత్రం నాలుగున్నరకి అద్దం ప్రక్కనుండి వెడుతోంటే ముఖం మరీ జిడ్డుగా వున్నట్టనిపించింది. వెళ్లి ముఖం కడుక్కుని వచ్చి అద్దం ముందు కూర్చుంది. పౌడరు రాసుకుని తుడుచుకున్న తరువాత తన ముఖాన్ని పరిశీలనగా చూసుకుంది. మోహన్ తన కళ్లు చాలా అందంగా ఉంటాయని అంటోంటాడు అస్తమానూ. అసలు తనలోని అందమంతా ఆ కళ్లల్లోనే ఉందంటాడు. కాటుక తీసి హెయిర్ పిన్‌తో కుడికన్ను పైరెప్ప భాగంలో అంచమ్మట జాగ్రత్తగా రాసింది. క్రింది రెప్పలోపల కూడా రాసి, రెండవకంటికి కూడా అలాగే చేసింది. చీరకూడా నలిగినట్టుంటే మార్చుకుంది. డ్రాయింగ్ రూమ్‌లోకి వెళ్లి గడియారం చూస్తే ఐదు గంటలకి ఇంకా ఐదు నిమిషాలు ఉన్నట్టు చూపించింది. అక్కడే డ్రాయింగ్‌రూమ్‌లోనే ఏం చెయ్యాలా అని ఆలోచిస్తూ కూర్చుంది.

కొంతసేపు అలా కూర్చుని, మళ్లీ గడియారం కేసి చూసింది. ఐదవడానికి ఇంకా మూడు నిమిషాలు ఉంది. ఎందుకో అది స్లో కాదుకదా అని అనుమానం



వచ్చి, లోపలికి వెళ్ళి తన రిస్ట్‌వాచి చూసింది. అందులో ఐదవడానికి ఇంకా పది నిమిషాలుంది, అది అక్కడే పెట్టేసి వచ్చి, మళ్ళీ డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుంది—పత్రిక తిరగేస్తూ.

తలుపు చప్పుడైంది. ఉత్సాహంగా పత్రిక ప్రక్కనపెట్టి, వెళ్ళి తలుపు తీసింది. రెండిళ్ళవతల ఉంటున్న భాస్కరరావుగారి కూతురు శ్యామల. కలిగిన ఉత్సాహమంతా పోయింది. 'ఏమిటి?' అని అడిగింది నీరసంగా.

'అగ్గిపెట్టె ఒకసారి కావాలని అమ్మ పంపింది' అంది. ఆమెకి అసలు ఈ అరువు అడిగేవాళ్ళంటే వొళ్ళు మంట. కాని ఏం చెయ్యటం? ఆ ఇరుగు పొరుగంతా అటువంటివారే. లోపలికి వెళ్ళి తెచ్చి ఇచ్చింది. శ్యామల వెళ్ళిపోయింది. అక్కడే అలా వీధిలో నిలబడి చూస్తోంటే దూరంగా వస్తున్న సుధాకర్ కనిపించాడు. లోపలికి తిరిగి గడియారం కేసి చూసింది. ఐదుగంటల ఎనిమిది నిమిషాలు అయింది. 'చాలా పంక్చువల్' అనుకుంది మనస్సులో. ఇంతలో అలా అక్కడ నిలబడి వుండటం బాగుండదని అనిపించి, లోపలికి వచ్చి, పత్రిక చూస్తున్నట్లు కూర్చుంది. అతను వచ్చినట్లున్నాడు – తెరిచే ఉన్న తలుపు మీద చేత్తో తట్టాడు.

రేణు వెనక్కి తిరిగి అతన్ని చూసి లేచి, 'రండి. మీ కోసమే చూస్తున్నాను' అంది. కాని అలా అన్న వెంటనే 'ఎందుకన్నానా' అనుకుంది.

'నేను మీరు గుమ్మంవద్ద నిలబడి ఉండటం చూశాను' అన్నాడతను.

ఆమె నిజానికి గుమ్మంవద్ద అతని కోసం నిలబడకపోయినా, ఏమిటో ఆ సంగతి చెప్పాలని తట్టలేదు ఆమెకు. 'అంటే...రోజూకంటే ఆలస్యం అయింది కదూ...ఎందుకు ఆలస్యం అయిందా అని చూస్తున్నాను' అంది.

'ఆలస్యమా? అబ్బే లేదే! నేను రోజూవచ్చే టైమే ఇది' అన్నాడు. తన వాచీకేసి చూసుకుంటూ.

రేణు గోడగడియారంకేసి చూసింది. ఐదూ పన్నెండు నిమిషాలు చూపిస్తోంది. ఏమనాలో తోచలేదు. మాట్లాడకుండా



లోపలికి వెళ్ళింది. అసలు తను ఈ అనవసరపు సంభాషణ జరిపి ఉండకపోతే బాగుండే దనిపించింది ఆమెకి. పాలగిన్నె తీసుకుని డ్రాయింగ్ రూమ్‌లోకి వచ్చింది. అతను పాలగిన్నెని ఎప్పటికి మల్లెనే ఆమెవేళ్ళకి తన వేళ్ళని తగిలిస్తూ అందుకుని బుక్‌రాక్‌మీద పెడుతూ 'మీరు ఎక్కడికైనా వెడుతున్నారా?' అని ప్రశ్నించాడు-ఆమె వేపొన్నిమూస్తూ. లేదన్నట్టు తల వూపింది. కాని వెంటనే తను పొరబాటు చేసినట్టు గ్రహించింది. అవునని ఉంటే బాగుండి ఉండేదనుకుంది.

అతను అక్కడే నిలబడి తన వాచీ తీసి, 'వాచి కొంచెం ఫాస్ట్‌గా రన్ అవుతోంది. మీది కరక్టేననుకుంటా' అన్నాడు.

ఆమె మాట్లాడలేదు. అతను తన గడియారాన్ని సర్ది చేతికి తగిలించుకున్నాడు. ఇంక వెడతాడేమో ననుకుంది కాని అతను ఆమె ప్రక్కనుండి ఆమెను కొంచెం రాసుకుంటూ గోడదగ్గరికి నడిచి, అక్కడ ఉన్న కాలెండరుని చూస్తూ 'మోహన్‌గారు మంచిమంచి కాలెండర్లు సంపాదిస్తారండి' అన్నాడు. రేణు నవ్వి వూరుకుంది.

అతను వెనక్కి తిరిగి వచ్చేటప్పుడు కూడా ఆమెని రాసుకుని ఉండేవాడు కాని సరిగ్గా సమయానికి ఆమె కొంచెం ప్రక్కకి తప్పుకుంది. అతను పాలగిన్నె తీసుకుని వెళ్ళిపోయాడు.

తప్పు

రేణుకి అతనిమీద చాలా కోపం వచ్చింది. కోపంతోపాటు అతని చొరవకి ఆశ్చర్యం, తనమీద అతను చూపిస్తున్న ఆసక్తికి కొంచెం గర్వంకూడా కలిగాయి. తను కాలేజీలో చదివినప్పుడు తన వెనకాల పడ్డ చక్రవర్తి, సత్యనారాయణ, గౌరీశంకర్, రామారావు, ప్రసాద్ —అందరూ గుర్తు వచ్చారు. వెళ్ళి అద్దం ముందు నిలబడి తనని తాను చూసుకుని మురిసిపోయింది.

మోహన్ వచ్చిన తరువాత ఈ విషయం అతనికి చెప్పాలనిపించసాగింది ఆమెకి. కాని ఎలా చెప్పాలో అర్థంకాక ఊరుకుంది. అతను తనమీద ఆసక్తి చూపిస్తున్నాడని తెలియచెయ్యాలి. కాని తన తరపునుండి మాత్రం ఏవిధమైన ఆసక్తి లేదని చెప్పాలి.

మర్నాడు పొద్దు టివరకు ఎలాగో ఊరుకుంది. కాని ఆ తరువాత ఇంక ఉండబట్టలేక పోయింది. మోహన్ ఆఫీసుకి బయలుదేరుదామని జోడు తొడుక్కుంటుండగా వెళ్ళి బుక్‌రాక్‌మీద రెండు మోచేతులూ ఆన్చి, గోడకేసి చూస్తూ, 'ఇదిగో...ఇలాంటివి ఇందుకే నాకు ఇష్టం ఉండవు. నీ దృష్టిలో అందరూ మంచి వాళ్ళే. ఎవరూ చెడ్డవారు కాదు. ఎవరి మీదా ఎటువంటి నేరం చెప్పకూడదు. ఇవాళనుండి పాలు తీసుకోవటం తనవదని ఆ సుధాకర్‌తో చెప్పేసి వెళ్ళు' అంది.

'ఏం?... ఏం జరిగింది?' అని అడిగాడు తల ఎత్తి.

'ఆ...ఏముంది. మామూలే. ఈ మగవాళ్ళకి, చెయ్యి తగిలించటం—వెకిలిగా నవ్వటం ... నాకు ఇలాంటివి వాళ్ళమంట' అని అతనికేసి చూసింది.

మోహన్ నెమ్మదిగా జోడు ముడి వెయ్యటం పూర్తిచేసి, లేచి ఆమె దగ్గరికి వచ్చి నిలబడ్డాడు. ఆమెచేతిని తన చేతిలోకి తీసుకుని మృదువుగా నొక్కి 'రేణూ! ఇప్పుడు నీ వయస్సెంత?' అని అడిగాడు.

తను చెప్పినదానికీ, అతను అడిగిన దానికి సంబంధం కనిపించక నుదురు చిట్లించి, 'ఇరవై ఐదు' అంది.

'ఇరవై ఐదేళ్ళ వయస్సు ఉంది. కాలేజీలో — అందులో హాస్టలులో ఉండి — బి. ఎ. పూర్తి చేసావు. పెళ్ళిఅయి మూడున్నర ఏళ్ళయింది. ఇప్పటికింకా నీకు, కావాలంటే, మగవాణ్ణి దగ్గరగా రాకుండా ఎలా చూసుకోవాలో తెలియదూ? ఈ మాత్రం దానికి నాతో చెప్పాలా?—' అన్నాడు. ఆమె ఆశ్చర్యపోయింది.


అతను వెళ్ళిపోయిన తరువాత చాలా సేపు ఆలోచిస్తూ కూర్చుంది. అతను ఆ అన్నది కోపంగా అనలేదు, కాని ఆ స్వరంలో మందలింపు మాత్రం ధ్వనించింది. తప్పు తనదేనన్న భావం ఉంది.

మధ్యాహ్నం సుధాకర్ పాలగిన్నె ఇచ్చేందుకు వచ్చినప్పుడు 'అక్కడ పెట్టండి' అని టీపాయ్‌కేసి చూపించింది.


సాయంత్రం అతను గిన్నె తీసుకోవటానికి వచ్చినప్పుడు లోపలినుండి గిన్నె తీసుకునివచ్చి, అతనిచేతికి అందివ్వకుండా టీపాయ్‌మీద పెడదా మనుకుంది కాని ఇంతలో అతను ఆమె వైపుకి నడిచి, ఆమె చేతులనుండి గిన్నెని అందుకున్నాడు. కాని ఈ సారి అతని చేతివేళ్ళు ఆమె వేళ్ళకి తగలలేదు.

'మీకు చాలా శ్రమ ఇస్తున్నట్టున్నాను' అన్నాడు.

'అబ్బే లేదండి. ఇందులో శ్రమేమి ఉంది?' అంది. అతను వెళ్ళిపోయాడు.



దిగ్విజయానికి సమకట్టినవారిలో మీరొకరా?



కార్యసిద్ధులైన అదృష్టవంతులకు జీవితం
ప్రభోదపూర్వకమైన సమస్య. దీనికి ప్రోత్సాహకశక్తి కార్యదీక్ష
సంస్కారము అభ్యుదయేచ్ఛ దోహదంకల్పిస్తాయి.
మీ జీవితాశయం ఇదేనా?
ఫిలిప్స్ మీకు కావలసిన సైకిలు!
ఇది మీ సంతోషాతిశయాన్ని ప్రతిబింబిస్తుంది. మీ ధైర్యాన్ని
చాటుతుంది. మీ ప్రగతికి కృతనిశ్చయాన్ని ప్రకటిస్తుంది.
నాగరీకమైన మెషీను. విశిష్టమైన ఉక్కు.
కచ్చితమైన యింజనీరింగు నైపుణ్యము. అతి సునాయాసంగా
తొక్కవచ్చు. దిట్టమైనది.

ప్రగతిని పొందండి
ఫిలిప్స్
సైకిల్‌తో

భారతదేశములో తయారుచేయువారు: టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు, మద్రాసు-53.
ప్రొప్రైటర్లు: ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు - అనుమతిని పొందినవారు.
* రిజిష్టర్ట్ ట్రేడ్‌మార్కు ఆఫ్ ఇ. ఎ. ఫిలిప్స్ కంపెనీ లిమిటెడ్, యు.కె.

TIC-PH-5389

జీవితంలో మరుపురాని మధుర ఘట్టం



'కరుణరస ప్రధానమైన పాత్రలంటే చాలా యిష్టం'

తెలుగుజాణ శారదకు ఊర్వశి అవార్డు వచ్చింది: ఫిబ్రవరి 13 న రాష్ట్రపతి వద్ద బహుమతి నందుకుంది. ఆమెను అభినందించడానికై ఆమె యింటి కెళ్ళాను. నేను వెళ్ళినప్పుడు ఆమె తన భర్తకు స్వీటు తినిపించే ప్రయత్నంలో వుంది. 'రావచ్చా?' అంటూ లోపలి కెళ్ళాను. సారీ, మీ హ్యాపీమూడ్‌కు అంత రాయం కల్గించా ననుకుంటా. 'ఏమి టిలా...' అని భార్యాభర్తలిద్దరూ ఏక కంఠంతో అడిగారు, 'మరేంలేదు. ఊర్వశి గారిని కొన్ని ప్రశ్నలు వేద్దామని వచ్చా నంటూ ఇంటర్‌వ్యూ ప్రారంభించాను.

ప్రశ్న : మీకు 'ఊర్వశి' అవార్డు వస్తుందని వూహించారా ?

జ : అలా వూహించలేదు సరిగదా నాకు ఊర్వశి అవార్డు వచ్చిందని శ్రీ జగ్గయ్య గారు ట్రంక్‌లో చెప్పినప్పుడు కూడా నమ్మలేను.

ప్ర : రాష్ట్రపతి వద్ద 'ఊర్వశి అవార్డు' తీసుకున్నప్పుడు ఎలాంటి అనుభూతి కల్గింది ?

జ : సాటిలేని మేటినటిగా గుర్తింపబడి, 'అవార్డు' అందుకున్నందుకు ఆనందం: ఈ అమూల్యమయిన అవార్డు రావడంతో నా బరువు, బాధ్యతలు పెరిగాయనే భక్తిభావం కల్గి నన్ను వుక్కిరి బిక్కిరి చేసేసాయి. ఈ అవార్డు స్వీకరణ ఘట్టం నా జీవితంలో మరపురాని మధుర ఘట్టం.

ప్ర : మీరు 'నటి' కావాలనుకోవడంలో గల కారణ మేమిటి ?

జ : కళారాధనకోసమో లేక ఏదయినా ఆదర్శ సాధనకోసమో నేను నటినికాలేదు. ఏదో సరదాగా అనుకున్నది నేడు నన్ను మరేదో ప్రపంచానికి తీసికెళ్ళింది.

ప్ర : మీరు సినిమాల్లో నటించడం వల్ల, మీ సాంసారిక జీవితం దెబ్బతింటుందా?

జ : మా వారు (శ్రీ చలం) యిస్తున్న ప్రోత్సాహమే నేటి నా కృషికి, కీర్తికి దోహదకారి అంటే మీరు నమ్మగలరా ?

ప్ర: 'నటి' జీవితంపై మీ అభిప్రాయం ఏమిటి?

జ: నటికూడా స్త్రీయే గదా. ఆమెను ఒక ఆటవస్తువుగా కొందరు పరిగణిస్తున్నారు. నటి అందరితో కలుపుగోలుగా వుండడంవల్ల, ఆమెను గూర్చి, ఆమె ప్రవర్తనను గూర్చి చిలువలు పలవలు చేసి మాట్లాడుతారు. ఆమె ప్రేమించి పెండ్లి చేసుకోవడం తప్పా? ఆమె షోకుగా డ్రస్ వేసుకుని షికారు కెళ్ళడం తప్పా? అదేపని మరెవ్వరు చేసినా ఒప్పా? చెప్పండి. 'నటన' అనేది కేవలం ఒక వృత్తి; అంతే.

ప్ర: 'సెక్సు అప్పీలు' ను నటన అనగలమా?

జ: ప్రేక్షకులను వుద్రేకపరచి ధనార్జనంలో ముంచెత్తే ఒక 'బ్యాడ్ ఎలిమెంటు' అనే నా వుద్దేశ్యం.

ప్ర: తెరపై ముద్దు అవసరమా? అవసరమయితే నటిస్తారా?

జ: 'ముద్దు' మనకు వద్దు. అలా నటించాలనే నిర్బంధం వస్తే, 'సీకు జేజ్బె నీ బాబుకు జేజ్బె' అంటూ టాటా చెప్తాను.

మీకు తెలుసా?

హిందీ సినిమారంగపు మొదటి నేపథ్యగాయకి షంషాద్ బేగం. ఈమె తమిళంలో కూడా ఒక పాట పాడింది. ఈమె బొంబాయి షన్ముగానంద సభలో యిటీవల 2 గంటలు కచ్చేరి జరిపింది. అప్పుడామె ఫోటోగ్రాఫర్లను స్నాప్ కొట్టకండి అని వారించిందట ఎందుకో?

కొన్ని సంవత్సరాల క్రితం దిలీప్ కుమార్‌కు, వైజయంతిమాలకు మనస్పర్థలు వచ్చాయి. అప్పుడు వాళ్ళిద్దర్నీ గురించే మాట్లాడేవారు' ఇప్పుడు సంజీవకుమార్, నూతన్‌లమధ్య లడాయి జరిగింది. బొంబాయి సినిమా పరిశ్రమలో ఎక్కడావిన్నా వీళ్ళ వ్యవహారమే.

హాలివుడ్ నటుడు అంథొనిక్విన్ యోగాసనాలు వెయ్యడంలో సిద్ధహస్తుడట'

గత ఏడాది జపాను 719 చిత్రాలను, ఇండియా 316, హాలివుడ్ 168 చిత్రాలను నిర్మించాయి.

'ఊర్వశి' శారదతో ఇంటర్వ్యూ

ప్ర: మీకు కృషిమీద నమ్మకమా? లేక అదృష్టంమీదనా?

జ: 'కృషితో నాస్తి దుర్భిక్షం'—అని ఆగక 'అదృష్టంతో జాస్తి లాభం' అని చెప్పగలను.

ప్ర: ఒక నటిని ఉత్తమనటిగా ప్రశంసించడానికి వలసిన 'క్వాలిఫికేషన్సు' ఏవి?

జ: మంచికథ, చక్కటి టీం స్పిరిట్. అందులో ఆ నటిని వుత్తమంగా నటింప చేసే దర్శకుడుండి, ఆ చిత్రాన్ని ప్రజలు మెచ్చుకున్నట్టయితేనే ఆమెను 'వుత్తమ నటి' అంటారు.

ప్ర: మీరు ఎంతవరకు చదువుకున్నారు. మీకు ఎన్ని భాషలు వచ్చు?

జ: నేను ఎనిమిదవ తరగతివరకు చదివాను. నాకు ఇంగ్లీషు, తెలుగు, మళయాళం, తమిళం, హిందీ భాషలు (యిప్పుడు) వచ్చు.

ప్ర: మీకు నచ్చిన చిత్రం, మీరు మెచ్చిన వేషం ఏది?

జ: 'మనుషులు మారాలి' చిత్రం; అందులో నేను ధరించిన విజయ వేషం.

ప్ర: ప్రేక్షకులకు ఎలాంటి చిత్రాలంటే యిష్టమో చెప్పగలరా?

జ: సమాజ శ్రేయస్సుకు దోహదకారి కాగల ప్రయోజనాత్మక సాంఘిక చిత్రాలంటే ప్రజలకు యిష్టమనుకుంటా. నేను యిలా చెప్పడానికి కారణం 'మనుషులు మారాలి' సాధించిన ఘన విజయం.

ప్ర: మీరు తెలుగుచిత్రాల్లో నటించడానికి విముఖత్వం చూపిస్తున్నారని విన్నాను. దీనికి మీ సమాధానం?

జ: ఎవరో ఓర్వలేనివాళ్ళు, గిట్టనివాళ్ళు చేస్తున్న దుష్ప్రచారం. నేను ప్రస్తుతం మూడు తెలుగు చిత్రాల్లో నటిస్తున్నాను. మూడు మళయాళ చిత్రాల్లో ముఖ్యపాత్రలను ధరిస్తున్నాను. రెండు హిందీ పిక్చర్స్‌లో యాక్టు చేస్తున్నాను. కళాకారులకు భాషాభేదాలు, ప్రాంతీయ భేదాలు వుండరాదు అనే సిద్ధాంతంపై నడిచే వాళ్ళల్లో నేను

నేనూ ఒకతెను.

ప్ర: మీకు ఎలాంటి పాత్రలంటే యిష్టం?

జ: నాకు కరుణరస ప్రధానమైనా, సాత్వికరస ప్రధానమయిన పాత్రలంటే చాలా యిష్టం. నాకు వ్యాంప్ పాత్రలను స్వీకరించడమన్నా, స్విమ్మింగ్ డ్రస్సులో నటించడమన్నా, అర్ధనగ్నంగా నటించడమన్నా చేతకాదు.

ప్ర: 'ఊర్వశి'ని మీ దగ్గరే పెట్టుకునేందుకు ప్రయత్నిస్తారా?

జ: అందుకే వుత్తమోత్తమమయిన పాత్రలకోసం తాపత్రయ పడుతున్నాను; మరి కొన్నేండ్లు పెట్టుకుందామనే వుంది.

ఇంటర్వ్యూ: శ్రీనివాస్
ఫొటోలు: ప్రభాకర్



నేటి నా ఉన్నతికి కారణం మావారి ప్రోత్సాహమే!

సినిమా

పేరులోనే కాక దర్శకత్వంలో కూడా మార్పు



'మాయని మమత' లో
ఎన్. టి. రామారావు

సినిమాలను ప్రజలకు నచ్చేవిధంగా తీసే పద్ధతి జగపతి సంస్థకు బాగా తెలుసు. అందుకే ఈ సంస్థకు ప్రేక్షకుల్లో విశేషగౌరవం యేర్పడింది. 'అన్నపూర్ణ' వద్దనుండి 'అక్కా చెల్లెలు' వరకు విజయ ఢంకాను మ్రోగించిన ఈసంస్థ యిప్పుడు 'దసరాబుల్లోడు' చిత్ర నిర్మాణాన్ని ప్రారంభించింది.

ఈసంస్థ ఇంతవరకు 'అ ఆ'లతోనే చిత్రాలను నిర్మించింది. కానీ యిప్పుడు నిర్మిస్తున్న చిత్రానికి 'ద' మొదటి అక్షరం అయింది. పేరులో మార్పు వచ్చినట్లే, దర్శకత్వంలో కూడా మార్పు వచ్చింది. ఏడు మంచి చిత్రాలను నిర్మించిన నిర్మాత వి. బి. రాజేంద్ర ప్రసాద్ 'దసరాబుల్లోడు' చిత్రాన్ని డైరెక్టు చెయ్యడం ఒక విశేషం.

జగపతి ఆర్టుపిక్చర్స్ నిర్మిస్తున్న 'దసరాబుల్లోడు' చిత్రానికి ఆచార్య ఆత్రేయ మాట పాటలను వ్రాశారు. పాటలన్నీ కె. వి. మహాదేవన్ సంగీత సారథ్యంలో ఫిబ్రవరి 2 నుండి 10 వరకు విజయాగార్డెన్స్‌లో రికార్డు చెయ్యబడ్డాయి. ఈ చిత్రానికి వెంకటరత్నం ఛాయను, జి. వి. సుబ్బారావు శిల్పాన్ని హీరాలాల్ నృత్యాలను, సంజీవి కూర్పును చౌదరి రూపశిల్పాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామీణ జీవితానికి సంబంధించిన కథాంశంగొన్న ఈ చిత్రం చక్కటి ఫ్యామిలీ సెంటిమెంట్స్ కల సాంఘికం అని తెలుస్తూంది. మార్చి 25 న గోదావరి పరిసర ప్రాంతాల్లో షూటింగు ప్రారంభమవుతుంది. ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను నాగేశ్వరరావు, ఎస్వీ రంగారావు, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం, వాణిశ్రీ, చంద్రకళ, అంజలీదేవి, సూర్యకాంతం గార్లు పోషిస్తున్నారు.

* * *

'జరిగినకథ' నిర్మాత, విజేతా అధినేత శ్రీ ప్రభాకర్ ఈసారి కూడా ఒక సెంటిమెంటల్ కథను ఎన్నుకోవడం గమనార్హం. షూటింగు మార్చి ఆఖరివారం ప్రారంభమవుతుంది. అవుట్‌డోర్ ఏప్రిల్‌లో వుంటుంది. జూన్‌లో జ్యోతిద్వారా విడుదలవుతుంది. ఘంటసాల ఆధ్వర్యంలో సంగీతం మార్చి రెండవవారంలో మొదలవుతుంది. బాబురావు దర్శకత్వాన్ని, పినిసెట్టి సంభాషణలని, బుల్‌బులే ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్న ఈ చిత్రంలోని ముఖ్యపాత్రలను శోభన్‌బాబు, వాణిశ్రీ, జగ్గయ్య, సావిత్రి, నాగయ్య, విజయలలిత, అల్లు రామలింగయ్య, శ్రీరంజని, కె.వి. చలం పోషిస్తున్నారు. 'మానవసేవే మాధవసేవ' అనేది నగ్నసత్యాన్ని నిరూపిస్తూ, 'పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే బరువు బాధ్యతలు, తల్లిదండ్రులవే'నని చాటి చెప్పే చక్కటి నీతిదాయకమయిన సాంఘిక చిత్రమే విజేతావారి రెండవ చిత్రం.

* * *

అరుపులు లేకుండా, ఒళ్ళు విరుపులు లేకుండా హాస్యాన్ని అందించడమే చలంలోని ప్రత్యేకత. నవ్వుతూ ఏడిపిస్తాడు, ఏడుస్తూ నవ్విస్తాడు. చలంలోని మరొక సుగుణం యేమిటంటే— తనకు కథలోని పాత్ర నచ్చి, దాన్ని మెప్పించగలడనే నమ్మకం యేర్పడితేనే నటించడానికి ఒప్పుకుంటాడు. 'సత్తెకాలపు సత్తెయ్య' 'సంబరాల రాంబాబు' పాత్రల్లో జీవించినట్లు నటించి ప్రేక్షకులను మెప్పించిన చలం యిప్పుడు నడివీధి నారాయణుడిగా కనిపించనున్నాడు. సాంఘిక నారదుడుగా, తగువు పెట్టి తమాషా చేసే వరదారాయుడిగా కడుపుబ్బ నవ్విస్తూ, మనల్ని



'మూగప్రేమ'లో వాణిశ్రీ

సూపర్ ఫైన్ వాయిల్లో
నాజూకుదనము

'ప్రియదర్శిని'

వాయిల్స్

ది దావణగేరే కాటన్ మిల్స్ చే

నేయబడినవి

కట్టుకొంటె మెత్తనివి. నాజూకైనవిగా ఈ చీరెలు దర్జాగా,
కనపడుటలో పోటిలేనివి. తెల్ల పసుపుపచ్చని వాయిల్ మీద నీలి
మరియు పసుపుపచ్చని పూల డిజైనులు. దావణగేరే కాటన్
మిల్స్ వారి సూపర్ ఫైన్ వాయిల్ చీరను నేడే కొనుక్కోండి.



ది దావణగేరే కాటన్ మిల్స్ లిమిటెడ్, దావణగేరే.



'తాళిబొట్టు'లో ఒక దృశ్యం

నవ్విస్తూ సంతృప్తిపడే నాయకుడే నడివీధి నారాయణుడు. ఈ పాత్రను నళిం ఎంటర్‌ప్రయిజస్ నిర్మిస్తున్న 'మూగ ప్రేమ'లో చలం ధరిస్తున్నాడు. ఈ చిత్రానికి జి. రామినీడు దర్శకుడు.

* * *

'సంబరాల రాంబాబు' చిత్రానికి స్విచ్ ఆన్ చేసిన శ్రీ దుక్కిపాటి మధు

సినిమా

సూదనరావుగారే శ్రీ రమణచిత్ర రెండవ చిత్రానికి ఫిబ్రవరి 9న స్విచ్ ఆన్ చేసారు. ఈ చిత్రాన్ని బి. వి. ప్రసాద్ డైరెక్టు చేస్తున్నారు. కథ, మాటలను రాజశ్రీ వ్రాసిన ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను శారద, చలం, గుమ్మడి, అంజలీదేవి ధరిస్తున్నారు ఈ చిత్రం విడుదలానంతరం 'మట్టిలో మాణిక్యం' ప్రారంభిస్తామని చలం చెప్పారు.

* * *

అన్నపూర్ణా పిక్చర్స్ 'జైజవాన్' చిత్రంలో పద్మనాభం ప్రేయసిగా నటించిన ఆంగ్లోయిండియన్ నటి లిల్లీని బెంగుళూరులోని ఒక వ్యాపార సంస్థలో మాడల్‌గర్ల్‌గా పని చేస్తుండగా చూచి, ఆ తర్వాత హైదరాబాదులో మేకప్‌టెస్ట్ చేయించి, లిల్లీ పాత్ర నిచ్చినట్లు నిర్మాత శ్రీ మధుసూదనరావు వెల్లడిస్తూ, ఆ అమ్మాయికి యిది మొదటి చిత్రమే అయినా జంకుగొంకులు లేకుండా ఆ పాత్రను పోషించిందని మెచ్చుకున్నారు.

అన్నపూర్ణా సంస్థ నిర్మించనున్న తదుపరి చిత్రంయొక్క షూటింగు జూన్, జూలైలో ప్రారంభిస్తామని, ఆ చిత్రాన్ని తాతినేని రామారావు డైరెక్టు చెయ్యగలరని మధుసూదనరావు వ్యక్త పరిచారు. నాగేశ్వరరావు కథానాయకుడు.

* * *

అన్నపూర్ణా పిక్చర్స్ 'పూలరంగడు' చిత్రాన్ని హిందీలో నిర్మించే ప్రయత్నాల్లో నిమగ్నులై వున్నారు ఈ చిత్రాన్ని ఆదుర్తి డైరెక్టు చేస్తారు.

* * *

ఆదుర్తి సుబ్బారావు అజంతా ప్రొడక్షన్స్ నిర్మించనున్న హిందీ చిత్రాన్ని డైరెక్టు చెయ్యడానికి అంగీకరించారు. ధర్మేంద్ర నాయక పాత్రను పోషిస్తారు. షూటింగు మద్రాసులో జరుగగలదని నిర్మాతలలో ఒకరయిన భట్ చెప్పారు.

సినిమా డైరీ

● శ్రీవద్మాలయ పిక్చర్స్ "అగ్నిపరీక్ష" షూటింగు ప్రసాద్ స్టూడియోలో గత పదిరోజులుగా ఆరు సెట్సులో జరిగింది. కృష్ణ, విజయనిర్మల, ఎల్విజయలక్ష్మి పాల్గొన్న సన్నివేశాలను వర ప్రసాదరావు చిత్రీకరించారు.

● పన్నగా ప్రొడక్షన్స్ "జగజెట్టీలు" 20రోజుల షూటింగును ప్రసాద్‌లో జరుపుకుంది. ఎస్వీరంగారావు, వాణిశ్రీ, విజయలలిత, స్నేహప్రభ, ఏకామ్రేశ్వరరావు మరియు శోభన్‌బాబు పాల్గొన్న దృశ్యాలను నందనరావు డైరెక్టు చేసారు.

● రవిచిత్ర "జగపతిస్తా" షూటింగు గోల్డెన్‌లో ఫిబ్రవరి 5, 6, 7 తేదుల్లో జరిగింది. కుటుంబరావు దర్శకత్వంలో జ్యోతిలక్ష్మి డ్యాన్సు పిక్చరైజయింది.

● నటి వాసంతి నిర్మిస్తున్న "భలేపాప" షూటింగు (ఔట్‌డోర్) కోవలం వద్ద ఫిబ్రవరి 4, 5 తేదుల్లో జరిగింది. కె.ఆర్. విజయ, హరినాథ్‌లు పాల్గొన్న సన్నివేశాలను కె.ఎస్. ప్రకాశరావు చిత్రీకరించారు. ఈ చిత్రానికి ఎస్.ఎస్.లాల్ ఛాయాగ్రహణం చేపట్టారు.

● వినస్—అశోక్ వారి షూటింగు ఫిబ్రవరి 3, 4 తేదుల్లో తాంబరం సమీపాన ఔట్‌డోర్ జరిగింది. నాగేశ్వరరావు, వాణిశ్రీలు పాల్గొన్న సన్నివేశాలను వి. మధుసూదనరావు చిత్రీకరించారు.

● ఉషశ్రీ పిక్చర్స్ "పసిడిమనసులు" షూటింగు వీనస్ స్టూడియోలో ఫిబ్రవరి 2నుండి 8 వరకు జరిగింది. సుబ్రహ్మణ్యం దర్శకత్వంలో శోభన్‌బాబు, శారద, గుమ్మడి, పుష్పకుమారి విజయలలిత, ఏడిదనాగేశ్వరరావులు పాల్గొన్నారు.

తల్లిని పోలిన కుమారుడు అదృష్టవంతుడు

ఆంధ్రుల అభిమానాన్ని విపరీతంగా చూరగొన్న తారల్లో జమున ఒకరనడం నిర్వివాదాంశం. ఆమె ధరించిన ప్రతి పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక ముద్రను వేసుకుంది. ప్రజలచేత, పత్రికలచేత, సినిమా అభిమాన సంఘాలచేత

అనేకసార్లు ఉత్తమ నటిగా ఏకగ్రీవంగా ఆమోదించబడింది. ఆమెకు కొడుకుపుట్టి ఆరుమాసాలయింది. పాపాయిని యిటీవల (గతవారం) చూచాము. అంతా వాళ్ళమ్మ లాగే వున్నాడు. తల్లిని పోలిన కుమారుడు అదృష్టవంతుడంటారు. చాలా హుషారుగా కనిపించాడు. ఏదో మాట్లాడుదామని ప్రయత్నిస్తున్నాడు. 'అ, ఆం, ఉహ్, వూ' అంటున్నాడు. త్వరలోనే 'అమ్మా' అనే అమృతపదం వంశీకృష్ణ నోటివెంట వస్తుంది. నటిగానేగాక గృహిణిగా కూడా జమున తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించడం అభినందనీయం.

నటి జమున ప్రసవించిన తర్వాత మరింత అందంగా కనిపిస్తోంది. వయస్సు పెరుగుతున్న కొద్దీ, వర్చస్సు తేజస్సు మరింతగా పెరగడంకూడా జమునలోని ప్రత్యేకత. హైద్రాబాదు, మద్రాస్, బెంగుళూరు స్టుడియోల్లో నిర్విరామంగా షూటింగు కార్యక్రమాల్లో నటి జమున పాల్గొంటూ, తన బిడ్డను కంటికి రెప్పలా చూచుకుంటూ వుంది. 'నటి శారదకు ఊర్వశీ అవార్డు రావడం నాకు మహదానందాన్ని కల్గించింది. జాతీయ అవార్డు లభించడం ఆమె యొక్క అపూర్వనటనా శక్తికి చక్కటి బహుమానం' అది జమున.

* * *

మాధవీ కంబైన్స్ నిర్మించనున్న సాంఘిక చిత్రానికి తాతినేని రామారావు నిర్దేశకుడు. సుహానాధన్‌కు కథకు బొల్లిముంత శివరామకృష్ణ సంభాషణలను సమకూర్చే ఈ చిత్రం యొక్క షూటింగు అవుట్‌డోర్‌లో ప్రారంభమవుతుంది. ఏప్రిల్ నెలాఖరున అవుట్‌డోర్ వుండగలదని తెలుస్తోంది. శ్రీ సుబ్బారావు, ప్రసాద్‌గార్లు నిర్మించే ఈ చిత్రానికి అక్కినేని కథానాయకుడు.

* * *

'మనసే మందిరం' చిత్రాన్ని నిర్మించిన కన్నయ్య ఎస్. బి. ఆర్. పిక్చర్స్ తరఫున ఒక చక్కటి సాంఘిక చిత్రాన్ని సమర్పిస్తున్నారు. కె. ఎస్. ప్రకాశరావు డైరెక్టుచేసే ఈ చిత్రంలో శోభన్‌బాబు కథానాయకుడు.



'అమ్మకోసం'లో కృష్ణ, అంజలీదేవి, కృష్ణంరాజు

తమిళంలో విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న 'సివందమన్' ఈస్టుమన్ కలర్ చిత్రాన్ని కన్నయ్య తెలుగులో డబ్ చేస్తున్నారు. విదేశాల్లోని బ్యూటీ స్పాట్‌లను రమణీయంగా చిత్రించిన 'సివందమన్'లో కాంచన, శివాజీ నాయికా నాయకులు. ఈ చిత్రానికి శ్రీధర్ దర్శకుడు.


కోడలు దిద్దిన కాపురం రికార్డింగ్ ప్రారంభం

శ్రీ రామకృష్ణా అండ్ ఎన్. ఏ. టి. కంబైన్స్ నిర్మించనున్న 'కోడలు దిద్దిన కాపురం' చిత్రం యొక్క పాటల రికార్డింగు ఫిబ్రవరి 26 న విజయ గార్డెన్స్‌లో ప్రారంభమయింది.



'భలే పాప'లో పద్మనాభం, జ్యోతిలక్ష్మి


ప్రపంచంలోని అద్భుతమైన హోం
సినిమా చూచి ఆనందము పొందండి



సినిమాలలోని మీ అభిమాన సినీతారలు అద్భుతంగా శృంగార, హాస్య, యుద్ధ, కార్టూన్ చిత్రాలలో నటించటం చూపించి ఆనందించండి. 4'×3' తెరపై ఎలెక్ట్రిసిటీతో లేక టార్చితో అన్ని ఇండ్లందు, ప్రదర్శనములందు చూపించి డబ్బు బాగా సంపాదించండి లేక మిత్రులతో, కుటుంబంతో ఇంట్లోనే ఆనందించండి సూపర్ స్పెషల్ ప్రొజెక్టర్ రు 45/- 100 అ॥ ఫిలిం, స్క్రీన్, ఫిలిం లిస్టు ఉచితం. (పోస్టేజీ ప్యాకింగు రు. 6 50) అదనపు ఫిలిం 100 అ॥ రు 10. త్వరపడండి. నేడే మీ ఆర్డరు పంపండి.

AMERICAN CINEMA SUPPLIES.
Kalyanpura, Delhi-6.

ఏజెంటు కావలెను
(రు. 1000/- సంపాదించండి)



జీతం మరియు కమీషన్‌పై స్టాండర్డ్ ఆఫ్ పవర్ ట్రాన్సిస్టర్లు మరియు ఇండియన్ ఆర్మీ చీరలకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజెంట్లు కావలెను. ఉచిత వివరములకు మరియు శాంపిలుకై నేడే వ్రాయండి.

BHARAT AGENCIES, (59)
Kolhapur, Delhi—7



దీర్ఘ రోగులకు
ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శుక్ల నష్టము, హస్తప్రయోగము, అసంతృప్తి, ఉబ్బసము, దమ్ము) బోదకాళ్లు, చెవుడు, కడుపునొప్పి, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టుల ద్వారా కూడా వైద్యము చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల,
డా॥ పి. కుమారస్వామి దేవర,
(ట్రావెలర్స్) బంగళా రోడ్, తెనాలి.

సినిమా

డి. యోగానంద్ దర్శకత్వం నెరపుతున్న ఉమా చిత్రానికి డి. వి. నరసరాజు సంభాషణలను, టి. వి. రాజు సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ముఖ్య పాత్రలను ఎన్. టి. రామారావు, జగ్గయ్య, వాణిశ్రీ ధరించగలరని తెలుస్తోంది.

తెలుగులో పావమన్నిప్పు


నటుడు నాగభూషణం రవి ఆర్ట్స్ పిక్చర్స్‌ను స్థాపించారు. తమిళంలో బహుళ ప్రజాదరణ పొంది, రజతోత్సవాన్ని జరుపుకున్న 'పావమన్నిప్పు' చిత్రాన్ని కొన్నారు. పాలగుమ్మి పద్మరాజుగారిచేత తెలుగు రచన చేయిస్తున్నారు యావద్భారత దర్శకుడిగా ప్రఖ్యాతి బడసిన శ్రీ భీమ్‌సింగ్ తెలుగు చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నారు. చిత్రంలోని ప్రధాన పాత్రలను ఎన్. టి. రామారావు, కాంతారావు, నాగభూషణం పోషిస్తారు. మార్చి 24న పాటల రికార్డింగు ప్రారంభమవుతుంది. సంగీత సారథ్యాన్ని కోదండపాణి నిర్వహిస్తారు. కథానాయికల పాత్రలను శారద, లక్ష్మిగార్లు పోషించగలరని తెలుస్తోంది. షూటింగు హోలీలో ప్రారంభం అవుతుందని తెలుస్తోంది.



'నా మంచి అక్కయ్య'లో ప్రభాకరరెడ్డి, కె. ఆర్. విజయ, బేబీ రాణి.

కృతి కర్త కృతి భర్త

నటుడు మిక్కిలినేనిగారికి పుత్తడి బొమ్మలాంటి అమ్మాయి పుట్టింది. ఆమె సుందరాంగియే గాక సర్వలక్షణ శోభితగా కూడా విరాజిల్లింది. ఆమెకు



'మరో ప్రపంచం'లో పద్మనాభం, సూర్యకాంతం

యుక్త వయస్సు వచ్చింది. ఆమెకు అన్ని విధాలా తగిన వరుడు దొరికాడు. అతడు అన్నీ తెలిసిన మొనగాడు. సభ్యత, సంస్కారం అతని సొత్తు. ఇంతకూ మిక్కిలినేని అమ్మాయి పేరు, ఆమెను వరించిన నాథుడి పేరు చెప్పలేదుగా. అమ్మాయి పేరు : ఆంధ్ర నాటక రంగ సమగ్ర చరిత్ర, వరుడు నాగేశ్వరరావు. ఆంధ్ర నాటక రంగ చరిత్రకు అక్కినేనిని కృతి భర్తగా చేసిన మిక్కిలినేనిని అదృష్టవంతుడు అనడం సమంజసం.

* * *

'దేశమంటే మనుషులోయ్' అనెడి సాంఘిక ప్రయోజనంగల చిత్రాన్ని ఫిలిం క్రాఫ్ట్స్ నిర్మిస్తున్నారు. వి.ఎస్. రంగస్వామి వ్రాసిన కథకు మహారథి స్క్రీన్‌ప్లే, మాటలను వ్రాసారు. సి. ఎస్. రావ్ దర్శకత్వంలో తయారు కానున్న ఈ ప్రబోధాత్మక చిత్రానికి జి. కె. రాము ఛాయను, రాజేశ్వరరావు సంగీతాన్ని నిర్వహిస్తారు. షూటింగు ఏప్రిల్ 10న ప్రారంభమవుతుంది. చిత్రంలోని ప్రధాన పాత్రలను శోభన్ బాబు, ఎస్వీరంగారావు, అంజలీదేవి, చంద్రకళ, నాగయ్య, హేమలత, రాజబాబుగార్లు పోషిస్తారు.



'లక్ష్మీకటాక్షం'లో ధనశ్రీ, బాలకృష్ణ

శంకర్ జైకిషన్‌ల సంగీత సారధ్యంలో తొలి తెలుగు చిత్రం

'బిందుసంసారం' చిత్రాన్ని నిర్మించిన నవశక్తి పిక్చర్స్ తమ రెండవ చిత్రాన్ని ఏప్రిల్‌లో ప్రారంభిస్తారు. నవశక్తి యూనిట్ వ్రాసిన కథకు, ఆరుద్ర మాటలను సమకూర్చారు. శంకర్ జైకిషన్ల సంగీత సారధ్యం వహిస్తున్న మొదటి తెలుగుచిత్రం యిదే. గంగాధరరావు నిర్మించే ఈ చిత్రానికి సి. ఎస్. రావు నిర్దేశకుడు, రామారావు కథానాయకుడు. ముఖ్యపాత్రలను రేలంగి, పద్మనాభం, రమణారెడ్డి, హేమలతలు ధరిస్తారు. చిత్రంలో కనిపించే రెండు నాయికా భూమికలను యిటీవల మే అభి

ఆల్బో-సాంగ్




అన్ని వయసుల వారికి ఆదర్శక బలవర్ధకం

మీరు అన్నివిధాల ఆరోగ్యంగా వుండాలంటే మీరు ఆల్బో సాంగ్ ఆవసరం. వృద్ధులకు, యువకులకు కూడా పటిష్టమైన శరీరాన్ని ఆరోగ్యాన్ని సంపాదించుటకు ప్రత్యేకమైన పదార్థాలు ఆల్బో-సాంగ్‌లో చేర్చబడ్డాయి. ఈ రోజు ప్రతిరోజూ కూడా ఆల్బో-సాంగ్ తీసుకోండి. సర్వదా మీరు ఆరోగ్యంగా వుంటారు



జె. అండ్ జె. డీషేన్
హైదరాబాదు (దక్కన్).




నేషా అరప నాటక కళాపరిషత్, బహుమతి ప్రదానోత్సవ సందర్భంగా తీసిన చిత్రం. అధ్యక్షోపన్యాసం యిస్తున్న ఆంధ్రప్రదేశ్ లోక్సభ శ్వాజా శాఖా మాత్యులు శ్రీ ఎం. ఎల్. లక్ష్మీనరసయ్య. సినీ నటీనటులు రాజశ్రీ, రామకృష్ణలని కూడా చిత్రంలో చూడవచ్చు.

METHE... VIE...

సినిమా

మూనాన్ని విపరీతంగా చూరగొన్న ఇద్దరు (హీరోయిన్స్) ధరించగలరని తెలుస్తోంది.



వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



"బాబా"
హామీతో
3 బ్యాండ్, ఆల్‌వరల్డ్
పోర్టబుల్ ట్రాన్సిస్టరు
నెలకు రు. 5/- వంతున చెల్లించే పద్ధతిన పొందండి. ప్రతి గ్రామమునకు, నగరమునకు పంపగలము. నేడే వ్రాయండి:

HIND AGENCIES (67)
Kolhapur Road, Delhi-7.

* * *

ఆత్మా ఆర్ట్సు యింటర్నేషల్ బ్యానరుపై నిర్మిస్తున్న హిందీ చిత్రం యొక్క షూటింగు (అవుట్‌డోర్) 35 రోజులు కొచ్చిన్‌లో ఒక్కుమ్మడిగా జరిగింది. ఈ చిత్రానికి శ్రీ ప్రత్యగాత్మ దర్శకుడు + నిర్మాత. శ్రీ హేమాంబధరరావు సహ నిర్మాత. తనూజ, సంజీవకుమార్లు నాయకీ నాయకులు.

* * *

నవభారత్ ప్రొడక్షన్స్ అనేడి నూతన చిత్ర నిర్మాణ సంస్థను శ్రీ పి. వి. సుబ్బారావు, జి. నాగేశ్వరరావులు కలసి స్థాపించారు. వీరి మొదటి చిత్రంలో నాగేశ్వరరావు నాయక పాత్రను పోషించడానికి అంగీకరించారు. ఈ చిత్రానికి టి. రామారావు దర్శకుడు, హీరోయిన్‌గా కొత్త అమ్మాయిని పెట్టాలనుకుంటున్నారు.

* * *

శ్రీ డి. వి. ఎస్. రాజు నిర్మించనున్న సాంఘిక చిత్రానికి నాగరకోయిల్ పద్మనాభం కథను తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది. పాత్రలో ఎన్. టి. రామారావు ధరిస్తారు.

* * *

ఉత్తమచిత్ర నిర్మిస్తున్న సాంఘిక చిత్రం యొక్క రెండవ షెడ్యూలు మార్చి 19 న ప్రారంభమవుతుంది. శ్రీ ప్రత్యగాత్మ కుమారుడు, ఎడిటింగులో సిద్ధహస్తుడయిన శ్రీ శ్రీనివాసరావు వ్రాసిన కథకు ఆచార్య ఆత్రేయ మాటలు వ్రాశారు. శ్రీ నాగేశ్వరరావు, జగ్గయ్య, రామకృష్ణ, చంద్రమోహన్, పద్మనాభం, జమున, అంజలీదేవి, స్నేహప్రభ సూర్యకాంతం ప్రధాన పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రానికి ప్రత్యగాత్మ నిర్దేశకుడు, రామకృష్ణ ఛాయాగ్రాహకుడు, పెండ్యాల సంగీత దర్శకుడు. శ్రీ ఫిలింస్ విడుదలచేసే ఈ చిత్రాన్ని కుటుంబరావుగారు నిర్మిస్తున్నారు.

— శ్రీనివాస్ ●

అవీ-ఇవీ...

(14-వ పేజీ తరువాయి)

పాటు కొండచిలువల్లాంటి పూలదండలు ధరించారు, నల్లబజారు ప్రోత్సహించకూడదన్నారు. 71 వేల రూపాయలకి పైగా పార్టీ నిధి స్వీకరించారు విజయవాడలో. నిధి సేకరణలో సహాయంచేసిన వర్తకులకీ కూడా, కార్యకర్త కృతజ్ఞతలు తెలిపారు.

ఆస్ట్రేలియా, పశ్చిమజర్మనీలాంటి ప్రజాస్వామిక దేశాలలో మిశ్రమ ప్రభుత్వాలు పని చేస్తున్నప్పుడు మన దేశంలో ఎందుకు పనిచేయకూడదూ అని ప్రశ్నించారు. అఖిలపక్ష స్థితికి మన దేశం వచ్చేసిందన్నారు. అని, సమాస్వతంత్ర పార్టీతో మాట్లాడితేనే పాతకాంగ్రెసుతో పొత్తు కుదురుతుందని, జనసంఘం తమతో ఏకీభవిస్తున్నదని పాత కాంగ్రెస్ తలపోస్తే చాల పొరపాటన్నారు. అయితే మిశ్రమ ప్రభుత్వం ఎలా సంభవం? వారి హిందూ పక్షపాతం ఎవరికి తెలియనిదీ?

ఇంక, గాంధిగారు మూసివేయలేని కాంగ్రెసు ఇందిరాగాంధిగారు మూసివేసిందని మేలమాడారు.

మన భూములు పాలవడకు వర్షాధారాలు. ఇంద్రుడే ఇందిరాకీ ఎప్పుడూ యుద్ధమే అని ఛలోక్తి వేసారు.

కాంగ్రెసు గుర్తుకి రెండు ఎద్దులు బాగానే పెట్టారు. ఎప్పుడైనా విడిపోతాయి కదా అని అన్నారు.

— "వ్యాసుడు". ●

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

మీకు ఏ కారణము వల్ల తల నొప్పి వచ్చినా అది ఒకే ఒక సారిడన్ తో మటుమాయమై పోతుంది

ఒకే ఒక సారిడన్ నొప్పిని త్వరగా పోగొట్టుతుంది. ఇంతేగాక, అందులో వున్న ప్రత్యేక పదార్థముల వలన సారిడన్ తల నొప్పి, ఒంటి నొప్పి లేక పళ్ల నొప్పితో బాటు కలిగే భారమును పోగొట్టును మరియు మీకు హాయి నవోత్సాహములను కలిగించును. అదే సారిడన్ ప్రత్యేకత!

సారిడన్

'రోష్'



HTA-VT 8421 'రోష్' తయారీ ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వోల్టాస్ లిమిటెడ్



మీ రూపాయి ఒక మంచి కార్యానికి సహాయపడనీయండి —
అదే మీకు అదృష్టం తెచ్చేందుకు కూడా సహాయపడవచ్చు!

ఆంధ్రప్రదేశ్ వెల్ ఫేర్ ఫండ్

నిర్విరామంగా ప్రకటించే గొప్ప ఆఫర్!

రు. 5 లక్షలు గెలుపొందండి!

XI రాఫిల్ రు. 5 లక్షలు 356 బహుమతులు

ఏజెంట్లకు శుభవార్త:

బహుమతులు పొందిన టిక్కెట్లు అమ్మినవారికి 10% బోనస్ యివ్వబడును

టిక్కెట్లు విక్రయించేవారికి ఆకర్షణీయమైన అదన లాభములు

100 టిక్కెట్లు లేక అసంఖ్యలో పెంచబడిన టిక్కెట్లకు	25%	3 లక్షలనుండి 4 లక్షల టిక్కెట్లకు	31%
1 లక్ష టిక్కెట్లకు	28%	4 లక్షలనుండి 5 లక్షల టిక్కెట్లకు	32%
1 లక్షనుండి 2 లక్షల టిక్కెట్లకు	29%	5 లక్షలనుండి 6 లక్షల టిక్కెట్లకు	33%
2 లక్షలనుండి 3 లక్షల టిక్కెట్లకు	30%	6 లక్షలనుండి 7 లక్షల టిక్కెట్లకు	34%
		7 లక్షలకు పైబడినయెడల	35%

బహుమతుల పట్టీ

1	వ బహుమతి రు 2 లక్షలు		...	రు. 2,00,000/–
2	రెండవ బహుమతులు ఒక్కొక్కటి	రు. 40,000	...	రు. 80,000
3	మూడవ బహుమతులు ఒక్కొక్కటి	రు. 20,000	...	రు. 60,000
10	నాలుగవ బహుమతులు ఒక్కొక్కటి	రు. 5,000	...	రు. 50,000
40	అయిదవ బహుమతులు ఒక్కొక్కటి	రు. 1,000	...	రు. 40,000
100	ఆరవ బహుమతులు ఒక్కొక్కటి	రు. 500	...	రు. 50,000
200	ఏడవ బహుమతులు ఒక్కొక్కటి	రు. 100	...	రు. 20,000
356	**మొత్తం బహుమతులు**		...	**రు. 5,00,000**

హెచ్చు సంఖ్యలో టిక్కెట్లు అమ్మిన వారికి బహుమతులు

1వ బహుమతి రు. 2,500-00 2వ బహుమతి రు. 1,500-00 3వ బహుమతి రు. 1,000-00

ఒక టిక్కెట్టు ఒక రూపాయి మాత్రమే. :: డ్రా తేదీ: **30-4-1970**

ఒక టిక్కెట్‌తో రూ. 5 లక్షల విలువ గల 356 బహుమతులన్నిటిని గెలువవచ్చును.
ముందుగా డబ్బు చెల్లించి ఏజంట్లు తమకు కావలసిన టిక్కెట్లు పొందవచ్చును.

ఆనరరీ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ వెల్ ఫేర్ ఫండ్,
హెచ్. నెం. 5-8-51, లక్ష్మి భవన్, ఫతేసుల్తాన్ లేన్, నాంపల్లి, హైద్రాబాద్-1.

Grams: "WELFARE" Phone: 56004

ఠాకూర్ వి. హరిప్రసాద్, ఆనరరీ సెక్రటరీ.

ఐశ్వర్యము మరియు అభ్యుదయము — ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి లక్ష్యము